


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 సంచిక : 221 పేజీలు : 12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 17 ఏప్రిల్ 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 221 PAGES : 12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 17 APRIL 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam, Kakinada, Circulated by Srikakulam,Vizianagaram, Eluru,Vijayawada,Guntur, Prakasam,Nelloru,Chittur,YSR Kadapa, Kurnool, Anantapur

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి...

## 16వ ఆర్థిక సంఘాన్ని కోరిన సీఎం చంద్రబాబు

- మీరు సాయం చేసి నిలబెడితే... రేపు దేశం సాధించే విజయాల్లో కీలకంగా ఉంటామన్న సీఎం
- రాష్ట్రాన్ని ప్రత్యేకంగా చూసి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి
- స్వర్ణాంధ్ర 2047 ప్రణాళికకు ఊతం ఇవ్వాలని కోరిన చంద్రబాబు
- 16వ ఆర్థిక సంఘానికి స్వయంగా స్వాగతం పలికిన సీఎం చంద్రబాబు




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 15 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రభుత్వం 10 నెలలుగా తీసుకున్న చర్యలు, అమలు చేసిన విధానాల ద్వారా మెరుగైన ఫలితాలు సాధించామని అన్నారు. రాష్ట్రంలో అనేక సమస్యలు ఉన్నాయని... దృఢమైన నిర్ణయాలతో, ఉత్తమ పాలసీలతో పాలన సాగిస్తూ సమస్యలను అధిగమిస్తున్నామని పేర్కొన్నారు. రాజధాని లేకపోవడం వల్ల రెవెన్యూ జనరేషన్‌కు అనేక సమస్యలు ఉన్నాయని సీఎం వివరించారు. ఈ కారణంగానే ప్రజల భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి రాజధాని నిర్మాణం చేపట్టామని రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఆర్థిక సంఘం ప్రతినిధులకు సీఎం చంద్రబాబు వివరించారు.

**ఆర్థిక సంఘానికి సాదర స్వాగతం..**

రాష్ట్ర పర్యటనకు వచ్చిన 16వ ఫైనాన్స్ కమిషన్‌కు సచివాలయం మొదటి బ్లాక్ వద్ద సీఎం చంద్రబాబు నాయుడు స్వయంగా స్వాగతం పలికారు. అనంతరం సచివాలయం మొదటి బ్లాక్‌లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు ముఖ్యమంత్రి వివరించారు. రాజధాని అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు, పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు వంటి అంశాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను ఆర్థిక సంఘం ప్రతినిధులకు వివరించారు. రాజధాని విషయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలు వీడియో రూపంలో ప్రదర్శించి వివరించారు. రాష్ట్ర విభజన ప్రభావం, ఆర్థిక సవాళ్లు, 2014 తరువాత వృద్ధిరేటులో రాష్ట్రం సాధించిన ప్రగతి, ప్రవేశ పెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ఆర్థిక సంఘానికి సీఎం వివరణ ఇచ్చారు.

**గత ప్రభుత్వంలో ఐదేళ్లూ తీవ్ర నష్టం..**

2019 తరువాత నాటి ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా రాష్ట్ర ప్రజలకు, ఆర్థిక వ్యవస్థకు జరిగిన నష్టాన్ని సీఎం వివరించారు. గత 10 నెలల కాలంలో చేపట్టిన కార్యక్రమాలు, స్వర్ణాంధ్ర విజన్ 2047, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులు, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలు, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలు ప్రజెంటేషన్ ద్వారా సీఎం వివరించారు. గత 5 ఏళ్ల కాలంలో ఆర్థికంగా జరిగిన విధ్వంసం కారణంగా

వివరాలు 2లో..

## గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

- విశాఖ నుంచి విజయవాడకు హైదరాబాద్ మీదుగా రావాల్సి వచ్చిందన్న గంటా
- అమరావతికి హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరమని వ్యాఖ్య
- ఇదీ విశాఖ విమాన ప్రయాణికుల దుస్థితి అని ఆవేదన



పెన్ పవర్ డెస్క్:విశాఖపట్నం విమాన ప్రయాణికుల దుస్థితిపై మాజీ మంత్రి, టీడీపీ నేత గంటా శ్రీనివాసరావు చేసిన ట్వీట్ చర్చనీయాంశంగా మారింది. విమాన సర్వీలసులపై గంటా చేసిన వ్యాఖ్యలు వైసీపీ చేతికి ఆయుధాన్ని అందిం చినట్టయింది. 'ఆంధ్ర to ఆంధ్ర via తెలంగాణ' అంటూ గంటా ట్వీట్ చేశారు. ఈ వ్యాఖ్యలపై టీడీపీ హైకమాండ్ సీరియస్ అయింది. ఏదైనా ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని... లేనిపక్షంలో విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కూడా మనవారే కదా... ఆయనకు ఫోన్ చేయవచ్చు కదా అని ప్రశ్నించింది. ఇలాంటి ఘటనలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవాలని హితవు పలికింది.

వివరాలు 2లో..

## మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డికి సిట్ నాలుగోసారి నోటీసులు

- ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరు కావాలని నోటీసుల్లో పేర్కొన్న సిట్
- మద్యం కుంభకోణానికి సంబంధించి కసిరెడ్డి, బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు
- రాజ్ కసిరెడ్డి పెట్టుబడులపై ఆరా తీసిన సిట్

వివరాలు 2లో..



## ఈ యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికానే

**245 శాతం టారిఫ్‌పై స్పందించిన చైనా**

- అమెరికా సుంకాలపై చైనా ప్రతిస్పందించిన చైనా విదేశాంగ శాఖ ప్రతినిధి
- సుంకాలు, వాణిజ్య యుద్ధాల్లో విజేత అంటూ ఎవరూ ఉండరని వ్యాఖ్య
- టారిఫ్ యుద్ధాన్ని చైనా కోరుకోవడం లేదు.. కానీ బెదిరేది లేదన్న చైనా ప్రతినిధి



పెన్ పవర్ డెస్క్:అమెరికా దిగుమతి వస్తువులపై సుంకాన్ని 245 శాతానికి పెంచడంపై చైనా స్పందించింది. టారిఫ్ పెంపు గురించి అమెరికానే అడగాలని చైనా విదేశాంగ

వివరాలు 2లో..

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై విచారణ... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

- వక్ఫ్ సవరణ చట్టం-2025ను ఆర్టికల్ 26 నిరోధించదన్న సుప్రీంకోర్టు
- ఆర్టికల్ 26 అందరికి వర్తించే లౌకికమైన స్వభావాన్ని కలిగి ఉందని వ్యాఖ్య
- తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసిన సుప్రీంకోర్టు

వివరాలు 2లో..






## బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారు

- జీవీఎంసీ మేయర్ పై కూటమి అవిశ్వాస తీర్మానం
- మహిళను మేయర్ పీఠం నుంచి దింపేందుకు కుట్రలు చేస్తున్నారన్న గుడివాడ
- వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నామని వెల్లడి



పెన్ పవర్ డెస్క్: గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ లో తగినంత బలం లేకపోయినప్పటికీ వైసీపీ మేయర్ పై కూటమి నేతలు అవిశ్వాస తీర్మానం పెట్టారని మాజీ మంత్రి, వైసీపీ నేత గుడివాడ అమర్ నాథ్ మండిపడ్డారు. బీసీ మహిళను మేయర్ పీఠం నుంచి దింపేందుకు కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. వైసీపీ కార్పొరేటర్లపై గత నెల రోజుల నుంచి

వివరాలు 2లో..

## త్వరలో రాజకీయాల్లోకి వస్తా

- వరుసగా రెండో రోజు ఈడీ విచారణకు హాజరైన రాబర్ట్ వాద్రా
- గాంధీ కుటుంబంలో భాగం కావటం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని వ్యాఖ్య
- బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదన్న రాబర్ట్ వాద్రా



పెన్ పవర్ డెస్క్:త్వరలో తాను రాజకీయాల్లోకి వస్తానని రాబర్ట్ వాద్రా స్పష్టం చేశారు. హర్యానా భూ ఒప్పందానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఆయన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) విచారణను ఎదుర్కొంటున్నారు. వరుసగా రెండో రోజు ఈడీ అధికారుల ఎదుట

వివరాలు 2లో..

## ఒక రోజు ముందే విచారణకు వస్తా ..

### సిట్ కు సమాచారం పంపిన విజయసాయిరెడ్డి

- లిక్కర్ స్కామ్ లో ఆరోపణలు ఎదుర్కొంటున్న విజయసాయిరెడ్డి
- 18న విచారణకు రావాలని సిట్ అధికారుల నోటీసులు
- విచారణకు వస్తానని సమాచారం పంపిన విజయసాయి

పెన్ పవర్ డెస్క్:వైసీపీ హయాంలో భారీ లిక్కర్ స్కామ్ జరిగిందంటూ కూటమి నేతలు ఆరోపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంపై కేసు కూడా నమోదయింది. మాజీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి కూడా ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి ఏపీ సిట్ నోటీసులు పంపింది. ఈ నెల 18న విచారణకు హాజరు కావాలంటూ విజయసాయికి సిట్ అధికారులు నోటీసులు పంపారు. అయితే, ఒక రోజు ముందుగానే అంటే రేపు విచారణకు విజయసాయి హాజరుకాబోతున్నారు.

వివరాలు 2లో..



## కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం.. స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

- ఏఐ చిత్రాన్ని ఆమె షేర్ చేశారంటూ నోటీసులు
- బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద నోటీసులు
- మార్చి 31న చిత్రాన్ని రీట్వీట్ చేసిన స్మితా సబర్వాల్



పెన్ పవర్ డెస్క్:కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంలో ఐఏఎస్ అధికారిణి, తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్‌కు పోలీసులు నోటీసులు జారీ చేశారు. కంచ గచ్చిబౌలి ప్రాంతంలోని 400 ఎకరాల అడవి విధ్వంసానికి సంబంధించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) చిత్రాన్ని ఆమె పంచుకున్నారని చెబుతూ పోలీసులు ఈ నోటీసులు అందించారు.మార్చి 31వ తేదీన "హాయ్ హైదరాబాద్" అనే ఎక్స్ ఖాతాలో పోస్టు

వివరాలు 2లో..

## బెంగాల్ హింస వెనుక అమిత్ షా హస్తం

### మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు



పెన్ పవర్ డెస్క్:వక్ఫ్ చట్టం-2025కి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్‌లో ప్రారం భమైన నిరసనలు హింసాత్మకంగా మారడానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కారణమని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ సంచలన ఆరోపణలు చేశారు. ఇది ఒక పద్ధతి ప్రకారం జరిగిన హింస అని వ్యా ఖ్యానించారు. అమిత్ షా, బీఎస్ఎఫ్ కలిసి కుట్రపూరితంగా బంగ్లాదే శీయులను బెంగాల్‌లోకి వదిలారని ఆరోపించారు. ప్రతి పక్ష నేతలపై దర్యాప్తు

వివరాలు 2లో..

- ఇది ఒక పద్ధతి ప్రకారం జరిగిన హింస అన్న మమతా బెనర్జీ
- అమిత్ షా, బీఎస్ఎఫ్ కలిసి బంగ్లాదేశీయులను బెంగాల్‌లోకి వదిలారని ఆరోపణ
- అమిత్ షాను ప్రధాని నరేంద్ర మోదీ నియంత్రించాలని సూచన

## ఎడిటర్ వ్యూ

# ముఖ్యమంత్రి రేవంత్ మాటలను ఎమ్మెల్యేలు ఖాతరు చేయడం లేదా?

కాంగ్రెస్ లో ఎక్కడైనా స్వేచ్ఛ ఎక్కువ. మంత్రి పదవులు రాకున్నా, వచ్చినా వారు అసంతృప్తిని బహిరంగంగానే వెళ్లగక్కుతారు. పార్టీ అధికారంలోకి రానంత వరకూ అంతా బాగానే ఉంటారు. వచ్చిన తర్వాత తమకు మంత్రి పదవి కావాలని మఠం వేసి కూర్చుంటారు. తాము ఏదో విజయం సాధించి వచ్చినందునే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న బిల్డప్ లు ఇస్తారు. ఎవరు గెలిచినా అది పార్టీలో వ్యక్తిగత ప్రతిభ కాదు. గత ప్రభుత్వంపైన విసిగి వేసారిపోయిన ప్రజలు తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ కు ఒక్కసారి అవకాశమివ్వాలని, పాపం కాంగ్రెస్ అని దానికి అధికారాన్ని కట్టబెట్టారు. అది కూడా పూర్తి స్థాయిలో సీట్లు కూడా రాలేదు. అయినా సరే కాంగ్రెస్ నేతలు మాత్రం బిల్డప్పులకు తక్కువేమీ కాదు.

**మంత్రి పదవులు ఇవ్వకుంటే...?**

మంత్రి పదవులు ఇవ్వకపోతే ఎమ్మెల్యేపదవికి రాజీనామా చేస్తామని బెదిరిస్తుంటారు. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, మల్ రెడ్డి రంగారెడ్డి వంటి వారు అయితే ఒకడగు ముందుకేసి తమకంటే మరో ముఖ్యమైన నేతలు ఎవరున్నారని ప్రశ్నిస్తారు. మల్ రెడ్డి లాంటి వారయితే మంత్రి పదవి ఇవ్వకుంటే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని బ్లాక్ మెయిలింగ్ కు కూడా దిగుతున్నారు. ఇబ్రహీంపట్నంలో మల్ రెడ్డి రంగారెడ్డి గెలిచి ఎన్నేళ్లయిందో ఆయనకు గుర్తుందా? అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం లేదు. 2009 నుంచి ఆయన పోటీ చేస్తుంటే 2023లో మాత్రమే ఆయన గెలిచారు. ఆయన తనకు మంత్రి పదవి కావాలని కూర్చుంటున్నారు. హైదరాబాద్, రంగారెడ్డి కోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతున్నారు.

**ఎవరైనాఎలా పాలన చేయగలరు?**

ఇక కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి గురించి అందరికీ తెలిసిందే. కోమటిరెడ్డి పార్టీలు మారినా ఆయన మునుగోడు నుంచి గెలవలేకపోయారు. కానీ తాము అన్నదమ్ములం మంత్రి వర్గంలో ఉంటే తప్పేంటి? అని ప్రశ్నిస్తున్నారు. తాము క్రికెట్ లో పఠాన్ సోదరుల వంటి వారమని ఉదాహరణ చెప్పి మరీ వారి అనుచరులతో చిటికెలు వేయించుకుని సంబరాలు చేసుకుంటున్నారు. ఇలాంటి కాంగ్రెస్ నేతలతో ఏ ముఖ్యమంత్రి అయినా పాలనను ఎలా సజావుగా నడపగలరన్న ప్రశ్న మాత్రం అందరిలోనూ తలెత్తుతుంది. ఆశకు హద్దుండాలి. అధినాయకత్వమే మంత్రి పదవులను నిర్ణయిస్తుంది. ముఖ్యమంత్రి కేవలం కొన్ని పేర్లను మాత్రమే సిఫార్సు చేస్తారు. వాటిని పరిగణనలోకి తీసుకోవచ్చు. తీసుకోకపోవచ్చు.

**రేవంత్ మాటలను...**

తాజాగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన వార్నింగ్ లు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేల మీద ఏ మాత్రం పనిచేయవన్నది అందరికీ తెలిసిందే. ఈరోజు నుంచి ఎమ్మెల్యేలను గ్రామాల్లో పర్యటించాలని చెప్పారు. జూన్ రెండో తేదీ వరకూ గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలని ఆదేశించారు. తాను కూడా మే1 తేదీ నుంచి గ్రామాల బాట పడతానని చెప్పారు. అయితే కనీసం పది శాతం మంది ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి ఆదేశాలను ఖాతరు చేయలేదని తెలిసింది. కొందరు గ్రామాలకు వెళ్లి మమ అనిపించి వచ్చేశారు. గ్రామాలకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, తద్వారా రెండోసారి అధికారంలోకి రావడానికి వీలవుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినా వినేవారు లేరు. లెక్క చేసేవారు లేరు. ఇక ఈ పార్టీ ఎలా బాగుపడుతుందన్నది ఆ పార్టీ నేతలకే తెలియాలి. అందుకే కాంగ్రెస్ కు శత్రువులు ప్రజలు కాదు ఆ పార్టీ నేతలేనన్నది మరోసారి రుజువయ్యేటట్లుంది.

# రాష్ట్ర పునర్నిర్మాణానికి అండగా నిలవండి...

- **మొదటి పేజీ తరువాయి**

నేడు ఎదుర్కొంటున్న సవాళ్ల నేపథ్యంలో కేంద్రం అదనపు సాయం అందించాలని సీఎం కోరారు. రాష్ట్రంలో నెలకొన్న ప్రత్యేక పరిస్థితులు దృష్ట్యా కేంద్రం కేటాయింపులు జరిపేలా సిఫార్సులు చేయాలని సీఎం విన్నవించారు.

**పనగారియా సేవలు ఎంతో విలువైనవి..**

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "16వ ఆర్థిక సంఘం ఛైర్మన్ అరవింద్ పనగారియా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. ఆయన దేశానికి చేస్తున్న సేవలు ఎంతో విలువైనవి. పనగారియా నీతి ఆయోగ్‌లో పని చేసిన సమయంలోనే పోలవరం ప్రాజెక్టును రాష్ట్రానికి అప్పగించారు. దేశంలో ఉన్న ఇతర జాతీయ ప్రాజెక్టుల పురోగతి మందగించడంతో పోలవరం ప్రాజెక్టు పూర్తి కావాలంటే రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టాలని సిఫార్సు చేశారు. వచ్చే పుష్కరాలకు ముందే పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి మీరు కూడా రావాలని కోరుతున్నాను" అని సిఎం అన్నారు.

**మోదీ నాయకత్వంలో దేశ ముఖచిత్రం మారుతోంది..**

"ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం వికసిత్ భారత్ వైపు ప్రయాణిస్తోంది. ఒకప్పుడు దేశ వృద్ధి రేటు చూసి ప్రపంచం హేళన చేసేది. కానీ నేడు ప్రపంచం గర్వించే స్థాయిలో భారత్ వృద్ధి సాధిస్తోంది. నేడు మనం ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్నాం. 2028 నాటికి మూడవ స్థానానికి చేరుకుంటాం. 2047 నాటికి ప్రపంచంలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మనం అభివృద్ధి చెందుతాం. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా భారతీయులు సాధిస్తున్న విజయాలు స్ఫూర్తివంతంగా ఉంటున్నాయి. సంస్కరణలు దేశ ముఖచిత్రాన్ని మార్చే ఫలితాలను ఇస్తున్నాయి. ఉమ్మడి ఏపీలో తెచ్చిన అనేక సంస్కరణలు అనేక మార్పులు తెచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్నప్పుడు ఐటీని ప్రోత్సహించాం. మంచి ఫలితాలు వచ్చాయి. నేడు ఏఐ గురించి మాట్లాడుతున్నాం. జనాభా విషయంలో కూడా మేం ఒక పాలసీ తీసుకున్నాం. జనాభా నియంత్రణ నుంచి జనాభా నిర్వహణ వైపు ఆలోచిస్తున్నాం. ఇది భారత దేశానికి కీలకమైన దశ. అమృత్ కాల్ అని చెప్పాలి. దేశం అతి గొప్ప విజయాలు సాధించేలా ఫైనాన్స్ కమిషన్ కీలక భూమిక పోషించాలి అని కోరుకుంటున్నా" అని ముఖ్యమంత్రి అన్నారు.

**నాలుగు సార్లు సీఎంగా చేసినా ఇన్ని సవాళ్లు చూడలేదు..**

"నేను ప్రస్తుతం నాలుగో సారి సీఎంగా ఉన్నాను. కానీ ఇన్ని సవాళు ,, ఇన్ని ఆర్థిక కష్టాలు ఎప్పుడూ చూడలేదు. గత ప్రభుత్వం చేసిన ఆర్థిక అరాచకత్వానికి రాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. అప్పుల కోసం గత ప్రభుత్వం తహసీల్దార్ ఆఫీస్ లు కూడా తాకట్టు పెట్టింది. 25 ఏళ్లకు మద్యంపై వచ్చే ఆదాయాన్ని తాకట్టు పెట్టింది. ఇలాంటి సమస్యల నుంచి బయటకు వచ్చి రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు గట్టి సంకల్పంతో పనిచేస్తున్నాం. సంక్షేమ, అభివృద్ధి బ్యాలెన్స్ చేసుకుంటూ సుపరిపాలన అందిస్తున్నాం. ఇలాంటి సమయంలో ఈ రోజు మేం నిలబడేందుకు, ముందుకు వెళ్లేందుకు మీరు సాయం చేస్తే...రేపు పుంజుకుని మాకున్న బలం ద్వారా అనూహ్య విజయాలు సాధిస్తాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకోవడంలో మా వంతు పాత్ర పోషిస్తాం. తద్వారా దేశ నిర్మాణంలో ముఖ్యమైన రాష్ట్రంగా నిలుస్తాం. సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసేందుకు, ఉద్యోగ కల్పనకు అవసరమైన పెట్టుబడులు సాధించేందుకు మేం అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నాం. జాబ్ ఫస్ట్ అనే నినాదంతో స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ అనే విధానంతో మేం పని చేస్తున్నాం" అని ముఖ్యమంత్రి వివరించారు.

## వక్ఫ్ చట్టం పిటిషన్లపై విచారణ... సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

**పెన్ పవర్ డెస్క్:** వక్ఫ్ సవరణ చట్టం–2025ను ఆర్టికల్ 26 నిరోధించదని, ఆ రాజ్యాంగ నిబంధన సార్వత్రికమైందని సుప్రీంకోర్టు పేర్కొంది. అందరికీ వర్తించే ఈ నిబంధన లౌకిక స్వభావాన్ని కలిగి ఉందని తెలిపింది. వక్ఫ్ సవరణ చట్టం–2025 రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో దాఖలైన పిటిషన్లపై బుధవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని ముగ్గురు సభ్యుల ధర్మాసనం ఈ పిటిషన్లను విచారించింది. వందల ఏళ్ల నాటి ఆస్తులకు పత్రాలు ఎక్కడి నుంచి వస్తాయని కేంద్రాన్ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. వక్ఫ్ చట్టంపై నిరసనల సందర్భంగా హింస చోటు
చేసుకోవడం బాధాకరమని వ్యాఖ్యానించింది. పిటిషనర్ల తరఫున కపిల్ సిబాల్ వాదనలు వినిపించారు. సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ, న్యాయవాది హుజేఫా అహ్మదీ సుప్రీంకోర్టులో వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా వాదనలు వినిపించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ వక్ఫ్ బిల్లుపై విస్తృత చర్చ జరిపిందని కేంద్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అనంతరం కోర్టు విచారణను రేపటికి వాయిదా వేసింది.

## త్వరలో రాజకీయాల్లోకి వస్తా

- **మొదటి పేజీ తరువాయి**

విచారణకు హాజరైన అనంత రం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారని ఆరోపించారు. ప్రజల కోసం నిత్యం పోరాడే గాంధీ కుటుంబంలో తాను భాగమని అన్నారు. దాని కారణంగానే తనను, తన కుటుంబాన్ని బీజేపీ లక్ష్యంగా చేసుకుంటుందని ఆయన పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీలపై కూడా ఛార్జ్‌షీట్ దాఖలు చేశారని గుర్తు చేశారు. బీజేపీ తమను ఎంతగా ఇబ్బంది పెడితే అంతలా తాము బలపడతామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

ఎదురయ్యే ప్రతి సవాలును ఎదుర్కొని ముందుకు సాగుతామని వాద్రా అన్నారు. ప్రభుత్వం దర్యాప్తు సంస్థలను దుర్వినియోగం చేయడం సరికాదని హితవు పలికారు. ప్రభుత్వం తప్పులను ఎత్తి చూపే వారిపై ఒత్తిడి తెచ్చేందుకు ప్రభుత్వ రంగ సంస్థలను దుర్వినియోగం చేస్తే, ఆ సంస్థలను ప్రజలు విశ్వసించరని ఆయన అభిప్రాయపడ్డారు. తాను బీజేపీలో ఉండి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని వ్యాఖ్యానించారు. ప్రజలు తనతో ఉన్నారని, త్వరలో రాజకీయాల్లోకి రావాలనుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కేసులో హర్యానా ప్రభుత్వం తనకు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తు చేశారు. విచారణలో భాగంగా ఈడీ ఇప్పుడు అడుగుతున్న ప్రశ్నలకు తాను 2019లోనే సమాధానం ఇచ్చానని తెలిపారు. మళ్లీ ఇప్పుడు అవే ప్రశ్నలు ఎందుకు అడుగుతున్నారో అర్థం కావడం లేదని ఆయన అన్నారు.

## ఒక రోజు ముందే విచారణకు వస్తా ..

- **మొదటి పేజీ తరువాయి**

ఈ మేరకు సిట్ అధికారులకు విజయసాయి సమాచారం అందించారు. 17న విచారణకు హాజరవుతానని సమాచారం పంపారు. 18న తనకు ఇప్పటికే నిర్ణయించిన కార్యక్రమం ఉందని... అందువల్ల రేపు విచారణకు వస్తానని తెలిపారు. విజయసాయి విన్నపానికి సిట్ అధికారులు ఓకే చెప్పారు. రేపు విచారణకు రావాలని ఆయనకు సిట్ అధికారులు సమాచారం పంపారు.

## బెంగాల్ హింస వెనుక అమిత్ షా హస్తం

- **మొదటి పేజీ తరువాయి**

సంస్థలను అస్త్రంగా ఉపయోగించి భయపెట్టాలని చూస్తున్నారని ఆరోపిం చారు. ఇప్పటికైనా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనను నియంత్రించాలని డిమాండ్ చేశారు. ఇతర ప్రాంతాల్లో జరుగుతున్న ఘర్షణలకు సంబంధించిన దృశ్యాలను బెంగాల్‌లో జరుగుతున్నట్లుగా చిత్రీకరిస్తున్నారని మండిపడ్డారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారని అన్నారు. వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా చేస్తున్న పోరాటంలో తమ పార్టీ ముందుందని, కాబట్టి ప్రజలు శాంతియుతంగా నిరసన తెలపాలని ఆమె సూచించారు.

## గంటా శ్రీనివాసరావుకు టీడీపీ హైకమాండ్ హెచ్చరిక

**గంటా చేసిన ట్వీట్ ఇదే:**

"ఆంధ్ర to ఆంధ్ర via తెలంగాణ.

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక రాజధాని విశాఖ నుంచి ఆంధ్రప్రదేశ్ పరిపాలన రాజధాని అమరావతికి చేరాలంటే తెలంగాణ రాజధాని హైదరాబాద్ మీదుగా వెళ్లాల్సి రావడం బాధాకరం.

ఉదయం 8 గంటలకు విశాఖ ఎయిర్ పోర్టుకు వచ్చిన నేను... విమానంలో హైదరాబాద్ ఎయిర్ పోర్టుకు చేరి అక్కడి నుంచి విజయవాడ విమానం క్యాచ్ చేసి గన్నవరం ఎయిర్ పోర్టులో దిగేసరికి మధ్యాహ్నం 1 గంట అయ్యింది. గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారితో సాయంత్రం సమావేశం కావడానికి విశాఖ నుంచి బయలుదేరిన సీఐఐ, ఫిక్కీ వంటి ట్రేడ్ ప్రతినిధులు కూడా
నాలానే హైదరాబాద్ మీదుగా విజయవాడ చేరారు.

విశాఖ – విజయవాడ మధ్య ఉదయం వేళల్లో నడిచే రెండు విమానాలు రద్దు చేయడంతో ఈ పరిస్థితి వచ్చింది. దురదృష్టవశాత్తు ఈరోజు మంగళవారం కావడంతో వందేభారత్ రైలు కూడా లేకపోవడంతో రెండు విమానాలు మారి విజయవాడ చేరాల్సి వచ్చింది. ఇదీ విశాఖ విమాన ప్రయాణీకుల దుస్థితి" అని గంటా ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ పై హైకమాండ్ సీరియస్ అయింది.

### కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారం..

## స్మితా సబర్వాల్‌కు పోలీసుల నోటీసులు

- **మొదటి పేజీ తరువాయి**

చేసిన చిత్రాన్ని స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. అందులో హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం (హెచ్‌సీయూ) మష్రూమ్ రాక్ వద్ద చాలా బుల్డోజర్లు ఉన్నట్లుగా ఉంది. వాటి ముందు నెమలి, జింక ఉన్నాయి. ఈ చిత్రంపై విచారణ జరిపిన పోలీసులు అది నకిలీ చిత్రమని నిర్ధారించారు. ఈ నేపథ్యంలో బీఎన్ఎస్ఎస్ 179 సెక్షన్ కింద స్మితా సబర్వాల్‌కు నోటీసులు ఇచ్చినట్లు గచ్చిబౌలి పీఎస్ ఎస్‌హెచ్‌ఓ మహ్మద్ హబీబుల్లా ఖాన్ తెలిపారు. బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద ఒక కేసును దర్యాప్తు చేస్తున్న అధికారి సాక్షులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారి వాంగ్మూలాన్ని నమోదు చేసే అవకాశం ఉంది.

## మద్యం కుంభకోణం కేసులో రాజ్ కసిరెడ్డికి సిట్ నాలుగోసారి నోటీసులు

**పెన్ పవర్ డెస్క్:** మద్యం కుంభకోణం కేసులో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి (రాజ్ కసిరెడ్డి)కి ప్రత్యేక దర్యాప్తు సంస్థ (సిట్) నోటీసులు జారీ చేసింది. ఈ నెల 19వ తేదీన విచారణకు హాజరు కావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఇదివరకే సిట్ ఆయనకు మూడుసార్లు నోటీసులు జారీ చేసినప్పటికీ హాజరు కాకపోవడంతో మరోసారి నోటీసులు పంపింది. ఈ కుంభకోణానికి సంబంధించి హైదరాబాద్ నగరంతో పాటు పలు ప్రాంతాల్లో కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఆయన బంధువుల ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన పెట్టుబడులకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఆయన పెట్టుబడులు పెట్టిన సినీ పరిశ్రమకు చెందిన వారిని కూడా సిట్ అధికారులు విచారించనున్నట్లు సమాచారం. కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి నల్లధనాన్ని వైట్‌గా మార్చుకునేందుకు సినిమాల నిర్మాణం చేపట్టినట్లు దర్యాప్తులో సిట్ అధికారులు గుర్తించారు. చిత్ర నిర్మాణ సంస్థను నెలకొల్పి ఒక పాన్ ఇండియా చిత్రాన్ని నిర్మించారని వెల్లడైంది. 2023 జూన్ 29న విడుదలైన ఈ సినిమాకు కథను కూడా తానే సమకూర్చినట్లు టైటిల్స్‌లో పేర్కొన్నారు. ఈ సినిమా నిర్మాణానికి అయిన వ్యయం ఎంత, నిధులు ఎక్కడి నుంచి సేకరించారు, ఏయే రూపాల్లో చెల్లింపులు జరిపారనే అంశాలపై సిట్ ఇదివరకే వివరాలు సేకరించింది.

## బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానం పెట్టారు

- **మొదటి పేజీ తరువాయి**

బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని చెప్పారు. వైసీపీ కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నామని... ఈ నెల 19న జరిగే అవిశ్వాస తీర్మానంలో వైసీపీ కార్పొరేటర్లు పాల్గొనకూడదని అమర్ నాథ్ తెలిపారు. అవిశ్వాస తీర్మానం వీగిపోయేందుకు అవసరమైనంత బలం తమకు ఉందని చెప్పారు. వైస్రాయ్ హోటల్ తరహా రాజకీయాలకు సీఎం చంద్రబాబు ఇప్పటికైనా ముగింపు పలకాలని సూచించారు.

విశాఖ మేయర్ హరి వెంకట కుమారి మాట్లాడుతూ... మహిళల మీద ఉన్న గౌరవంతో మేయర్ గా జగన్ తనకు అవకాశం కల్పించారని చెప్పారు. యాదవులకు జగన్ పెద్ద పీట వేశారని... యాదవుల కోరిక మేరకు భవన నిర్మాణం కోసం 50 సెంట్ల స్థలాన్ని కేటాయించారని తెలిపారు. యాదవ వర్గానికి చెందిన మహిళను పదవి నుంచి దించేయాలని చూడటం సమంజసం కాదని చెప్పారు.

## ఈ యుద్ధాన్ని ప్రారంభించింది అమెరికానే

- **మొదటి పేజీ తరువాయి**

మంత్రిత్వ శాఖ ప్రతినిధి లిన్ జియాన్ అన్నారని గ్లోబల్ టైమ్స్ పేర్కొంది. టారిఫ్ యుద్ధాన్ని మొదట ప్రారంభించింది అమెరికానే అని లిన్ జియాన్ వెల్లడించారు. చైనా తన చట్టబద్ధమైన హక్కులను, ప్రయోజనా లను కాపాడుకోవడానికి అవసరమైన విధంగా ప్రతిస్పందించిందని అన్నారు. చైనా ప్రతిస్పందన సహేతుకమైనది, చట్టబద్ధమైనదని లిన్ జియాన్ పేర్కొన్నారు. సుంకాలు మరియు వాణిజ్య యుద్ధాల్లో విజేత అంటూ ఎవరూ ఉండరని వ్యాఖ్యానించారు. ఇలాంటి టారిఫ్ యుద్ధాలను చైనా కోరుకోవడం లేదని, కానీ తమను బెదిరించాలని చూస్తే మాత్రం బెదిరే ప్రసక్తే లేదని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చితి ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో వాణిజ్యానికి సంబంధించి చైనా చేతులు కలపడానికి సిద్ధంగా ఉందని అన్నారు. ఈ టారిఫ్ యుద్ధం అమెరికా నుంచి ప్రారంభమైందని పేర్కొన్నారు.

# జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశంలో ఎమ్మెల్యే



చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 16:చోడవరం ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ రాజుగారు బుధవారం జిల్లా ప్రజా పరిషత్ లో జరిగిన సమావేశం కు హాజరై అనేక విషయాల పై చర్చించటం జరిగింది, అందులో ముఖ్యంగా ఎన్ ఆర్ జి ఎస్, ఇరిగేషన్ సమస్యలు ఎక్కువ గా మా నియోజకవర్గం లో ఉన్నాయ్ అని వర్షలు వస్తున్నాయి కనుక ఇరిగేషన్ సమస్యలు తక్షణమ్ పూర్తి చేయాలనీ కలెక్టర్ కీ అర్జీ ఇవ్వటం జరిగింది.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# అప్పనం"గా అప్పన్న భూమిలో అక్రమ నిర్మాణాలు







**ఇది ఒక విలేకరిసామ్రాజ్యం**

**"పై అధికారులను"శాసించే స్తాయి అతనిది**

**అక్రమ అనధికార నిర్మాణాలు "పాగా మీది నిర్మాణం మాది"**

**స్టాఫ్ రిపోర్టర్ పెన్ పవర్, విశాఖపట్నం ఏప్రిల్ 16:**అక్రమ అధికార నిర్మాణదారులకు అప్పన్న భూములు అడ్డా. దేవా(ఆ)దాయ శాఖ అధికారులకు,సింహాచలం దేవస్థానం గార్డులకు కాసులు కురిపిస్తున్న నిర్మాణదారులు. రిజిస్ట్రేషను ఒక దగ్గర నిర్మించేది మరో దగ్గర, నిర్మాణదారులకు కొమ్ముకాస్తున్న అధికారులు. "దొర"గారి ప్రసన్నం చేసుకుంటే చాలు ఉచిత సలహాలతో న్యాయపరమైన అడ్డంకులను ఎదుర్కొనేందుకు సలహాలిస్తూ ఆపై కాసుల వర్షం కురిపించుకుంటారు. కొండవాలు ప్రాంతా నివాసులు ఇంటిని కాదు కదా మరుగుదొడ్డి మరమ్మతులు చేపట్టినా కాకులులా వాలిపోయే దేవస్థానం గార్డులకు ఈ నిర్మాణాలు, పక్కాభవనాలు కనిపించకపోవడం కళ్ళకు గంధం పూసుకున్నారా? నిర్మాణదారుడు ఒక్క అడుగు ముందుకు వేసి నేనూవిలేకరినే అడ్డుకుంటారా! అంటూ సచివాలయ సిబ్బందిపై

ఎదురు ప్రశ్నలు వేస్తున్నాడు. అంతేకాకుండా ఒకరిద్దరి విలేకర్ల సహకారంతో సమస్యాత్మక దేవస్థాన భూములను గుర్తించి వీరికి సమాచారం అందజేస్తున్నారు. ఊరికినే కాదనుకోండి ఎంతో కొంత ముట్టచెబుతారు.ఇంత జరుగుతున్న నిర్మాణదారునికి కొమ్ముకాస్తున్న అధికారులు. సహకరిస్తున్న దేవస్థానం గార్డులు దీనితో ఈయన అధికారులను సిబ్బందిని ప్రశ్నించిన వారిని శాసించే స్థాయికి ఎదిగానని తాను అనుకుంటున్నాడు.

వృత్తిపరంగా పత్రికా విలేకరి ప్రవృత్తి పరంగా కాంట్రాక్టర్ కావడంతో అధికారులు కూడా ప్రశ్నించడానికి వెనకడుగు వేస్తున్నారు.పత్రికలోపనిచేస్తూ తోటి పత్రికల వారిపై చులకన భావంతో మాట్లాడడం ఈయనకు పరిపాటి.పత్రికా రంగాన్ని నమ్ముకుని దశాబ్దాలుగా విలేకరులుగా కొనసాగుతున్నవారు ఉన్నారు కానీ పత్రికా విలేకరులమంటూ స్వప్రయోజనాలకు విలేకరులుగా చలామణి అవుతున్న వారిపై అధికారులు దృష్టి సారించాలి. కొందరి విలేకరుల ప్రవర్తన వలన పత్రికా విలువలు దిగజారి పోతున్నాయి.

వివరాల్లోకి జీవీఎంసీ జోన్ 2 పరిధిలో 12,13, వార్డులలో దేవస్థాన భూములలో అక్రమ అనధికార నిర్మాణాలు చేపడుతున్న అధికారులు వీటిపై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం విమర్శలకు తావిస్తున్నాయి. సింహాచల దేవస్థానం ఈవో పర్యవేక్షణ లోపం,దేవస్థానం గార్డులతో నిర్మాణం దారులు కుమ్మక్కై అధికారులు కూడా శాసించే స్థాయికి ఎదిగారంటే అధికార అక్రమ నిర్మాణాలు ఏ స్థాయికి జరుగుతున్నాయో గ్రహించవచ్చు.వీటన్నిటికీ మూల కారణం సచివాలయ, రెవెన్యూ విఆర్ఓ, ఏళ్ల తరబడి పాతుకుపోవడంతో ఈ దుస్థితికి మూల కారణం. ముఖ్యంగా థారపాలెం ప్రాంతాలలో నిర్మాణలకు అధికారులేకొమ్ముకాస్తున్నారు. రిజిస్ట్రేషన్ స్థలాలకు సంబంధించిన రిజిస్ట్రేషన్ ఒక దగ్గర స్థలం మరో దగ్గర, నిర్మాణం ఒక దగ్గర చేపడుతున్నారు.రెవెన్యూ అధికారులు,దేవస్థానం అధికారులు వీటిపై దృష్టి సారించకవడం ప్రధాన కారణం. ఒకరిపై ఒకరు ఆరోపణ చేసుకుంటూ నిర్మాణదారునికి కొమ్ము కాస్తున్న అధికారుల తీరు అక్రమ అనధికార నిర్మాణదారుల భుజాలు తడుతున్నాయి. కూటమి ప్రభుత్వం వచ్చిన తరువాత పంచ గ్రామాలు సమస్యను పరిష్కరిస్తామన్నారు హామీని పక్కకునెట్టి అక్రమ నిర్మాణదారులకు వత్తాసు పలుకుతున్నతీరును ప్రజలు వ్యతిరేకిస్తున్నారు.సర్వే నంబర్లు మార్చి భారీ నిర్మాణాలు చేపడుతునా! కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మిస్తున్న వాటి వైపు అధికారులు చూడకపోవడం నిర్మాణదారులు మరింత రెచ్చిపోతున్నారు.ఇప్పటికైనా అధికారులు తీరు మార్చుకొని నిర్మిస్తున్న వాటిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని,దేవస్థానం రెవెన్యూ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని,నిర్మాణాలు చేపడుతున్న వారిపై చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.



# ఈడి డౌన్ డౌన్ రాహుల్ గాంధీ జిందాబాద్

- జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ పార్లమెంటులో
- ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ,సోనియా గాంధీల పైన ఈ.డీ కేసులను ఖండిస్తున్నాం.
- కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్.




**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 16** :పార్లమెంటులో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, సోనియా గాంధీలపైన ఈడీ అక్రమ కేసులు నమోదు చేయడానికి నిరసిస్తూ కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకు లు చింతామోహన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణు లు స్థానిక డాబా గార్డెన్ సర్కిల్లో నిరసన కార్య క్రమం చేపట్టారు.ఈడి డౌన్ డౌన్ రాహుల్ గాంధీ జిందాబాద్.జై కాంగ్రెస్, జై జై కాంగ్రెస్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.కేంద్ర మాజీ మంత్రి చింతామోహన్ మాట్లాడారు. బిజెపి కక్షపూరిత రాజకీయాలు చేస్తూ, ముందుకెళ్తా వుందన్నారు. బిజెపి ప్రభుత్వ విధానాలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ.డీ.బిజెపి జేబు సంస్థగా మారిందని విమర్శించారు. పార్ల మెంటులో ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీ పైన కేసు పెట్టడం దౌర్భాగ్యం, అమానుషమన్నా రు. ప్రతిపక్ష నాయకుడైన రాహుల్ గాంధీని గౌర వించాలని కోరారు. ఇందిరా గాంధీ మనవడు, జవహర్ లాల్ నెహ్రూ ముని మనవడైన రాహు ల్ గాంధీ గారి పైనే కేసులు పెట్టడం అన్యాయం అన్నారు. దేశంలో కాంగ్రెస్ ఎదుగుదలను జీర్ణించుకోలేకపోతున్నారని, అందుకే దర్యాప్తు సంస్థలను వాడుకుంటున్నారని పేర్కొన్నారు. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ వంటి అగ్ర నాయకులను అణగదొక్కాలని చూస్తున్నారని, ప్రశ్నించే గొంతులను నొక్కాలని కుట్రలు చేస్తోం దదని విమర్శించారు.ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ, ప్రతీకార చర్యలకు పాల్పడితే తీవ్ర పరి ణామాలు తప్పవని హెచ్చరించారు. బిజెపి వేధింపులను, దుశ్చర్యలను చూస్తూ ఊరుకోబో మని, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రానున్న రోజు ల్లో పెద్ద ఎత్తున ప్రతిఘటిస్తామని పేర్కొన్నారు.

ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గారా సూర్యారావు, కెవి సూర్యనారాయణ, అ బిదా, నర్సరీన్, మహమ్మద్ హర్షద్ భాష, దేవా, డాక్టర్ రాఘవులు, డాక్టర్ రంగనాథ రాయ్ తది తరులు పాల్గొన్నారు.

# యాదవ మహిళ కంట్లో కన్నీరు చూడాలని టీడీపీ ఎమ్మెల్యేతో కలిసి ఇన్నికుట్రలు చేస్తున్నా రు

**అడ్డదోవలో విశాఖ మేయర్ పీఠం దక్కించు కునేందుకు టీడీపీ కుట్ర**

**బలం లేకపోయినా అవిశ్వాస తీర్మానానికి నోటీస్**

**అవిశ్వాస తీర్మానాన్ని వైయస్సార్సీపీ బహిష్కరి స్తోంది**

**వైయస్ఆర్సీపీ నేతల వెల్లడి**

**పార్టీకి చెందిన 58 మంది కార్పొరేటర్లకు విప్ జారీ చేస్తున్నాం**

**ఎవరు ఉల్లంఘించినా చట్టపరంగా చర్యలు**

**విశాఖ మేయర్గా యాదవ కులానికి చెందిన మహిళను టీడీపీ జీర్ణించుకోలేకపోతోంది**

**బీసీల పట్ల టీడీపీకి ఉన్న గౌరవం ఇదేనా**

**టీడీపీని నిలదీసిన వైయస్ఆర్సీపీ నేతలు**

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 16.** :విశాఖపట్నం నగర మేయర్ పీఠంను అడ్డదోవ లో దక్కించుకునేందుకు తెలుగుదేశం పార్టీ కుట్ర లు చేస్తోందని వైయస్ఆర్సీపీ నేతలు, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ, మేయర్ గొలగాని హరివెంకట కుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైయస్ఆర్సీపీ విశాఖ నగర కార్యాలయంలో వారు మీడియా తో మాట్లాడుతూ బలం లేకపోయినప్పటికీ తెలుగుదేశం విశాఖ మేయర్ పదవిపై అవిశ్వా సం తీర్మానానికి నోటీస్ ఇవ్వడం వెనుక వారి కుతంత్రం దాగి ఉందని మండిపడ్డారు. విశాఖ మేయర్ పీఠంపై ఒక యాదవ సామాజికవర్గంకు చెందిన బీసీ మహిళ కూర్చోవడాన్ని తెలుగుదే శం జీర్ణించుకోలేక పోతోందని ధ్వజమెత్తారు. టీడీపీ కుట్రలను ఛేదిస్తామని, ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు వైయస్ఆర్సీపీ ధైర్యంగా పోరా డుతుందని స్పష్టం చేశారు. ఇంకా వారు ఏమ న్నారంటే.కార్పొరేషన్లో బలం లేకపోయినా బరితెగిస్తున్నారు మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్,విశాఖ కార్పొరేషన్లో కూటమి పార్టీలకు బలం లేకపోయినా నగర మేయర్ మీద అవిశ్వాస తీర్మానం పెట్టడానికి నెలరోజు లుగా టీడీపీ, జనసేన నాయకులు అడ్డదారులు తొక్కుతు న్నారు. కేవలం మరో 11 నెలలు మాత్రమే ఉన్న పదవీ కాలాన్ని చేజిక్కించుకో వడానికి కుట్రలు చేస్తున్నారు. మా పార్టీ నుంచి ఫ్యాన్ గుర్తుపై గెలిచిన కార్పొరేటర్లను ప్రలోభ పెట్టి, లొంగని వారిని బెదిరించి కుటుంబ సభ్యులను భయభ్రాంతులకు గురిచేసి తమ పార్టీల్లో చేర్చుకుంటున్నారు. 1995 నాటి వైస్రాయ్ హోటల్ రాజకీయంను, చంద్రబాబు చేసిన చారిత్రాత్మక వెన్నుపోటు కుతంత్రాన్ని విశాఖలో మొదలుపెట్టారు. అవిశ్వాస తీర్మానం ఎట్టిపరిస్థితుల్లో జరగడానికి వీల్లేదని, మిగిలిన పదవీ కాలంలో కూడా మేయర్ గా హరివెంకట కుమారి కొనసాగాలని పార్టీ నాయకులంతా నిర్ణయించారు. వైయస్సార్సీపీ నుంచి ఫ్యాన్ గుర్తుపై గెలిచిన 58 మంది సభ్యులకు రేపు విప్ కూడా జారీ చేస్తున్నాం. ఏప్రిల్ 19న నిర్వహించ నున్న అవిశ్వాస తీర్మాన కార్యక్రమానికి కూడా వెళ్లకూడదని పార్టీ నిర్ణయించింది. పార్టీ విప్ ధిక్కరించి హాజరైన వారిపై చట్టపరమైన చర్య లు తీసుకుంటాం. పార్టీ అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా ప్రతిపక్ష పార్టీ మీద దాడులు చేసి బెదిరించి పదవులు చేజిక్కించుకోవాలని చూస్తున్న అధికార పార్టీ ఆగడాలను కూడా విశాఖ ప్రజలంతా గమనిస్తున్నారు. తమ అ మూల్యమైన ఓటు ద్వారా ఐదేళ్లపాటు ప్రజలి చ్చిన అధికారాన్ని అడ్డదారిలో పొందాలని టీడీ పీ అనుకోవడం చాలా తప్పు. ఇలాంటి చర్యల ను వైయస్సార్సీపీ వ్యతిరేకిస్తుంది. యాదవ మహిళ మీద ఇన్ని కుట్రలామేయర్ హరి వెంకట కుమారి చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా యాద వ కులానికి చెందిన బీసీ మహిళనైన నాకు ఆనాడు వైయస్ జగన్ విశాఖ మేయర్గా అవ కాశం కల్పించారు. జనరల్ స్థానం అయిన ప్పటికీ బీసీ మహిళలను రాజకీయంగా ప్రోత్స హించాలనే ఉద్దేశంతో వైయస్ జగన్ ప్రాధాన్యత ఇచ్చారు. విశాఖ కార్పొరేషన్లో యాదవ సామాజికవర్గానికి చెందిన 22 మందికి వైయ స్సార్సీపీ కార్పొరేటర్లుగా బీఫారం ఇస్తే 13 మంది విజయం సాధించారు. అదేవిధంగా 22 మంది కాపు సామాజిక వర్గానికి చెందిన వారు విజయం సాధించారు. బీసీలను రాజకీయంగా ప్రోత్సహించాలనే ఉద్దేశంతో యాదవ కులానికి చెందిన మహిళలైన నాకు మేయర్గా అవకాశం కల్పించి ప్రోత్సహించారు. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచి మేయర్ పద విని చేజిక్కించుకోవడంలో భాగంగా అడ్డదారు లు తొక్కుతోంది. టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీ నాయకులు మా కార్పొరేటర్లను బెదిరించి కేవలం 11 నెలల కాలమే ఉన్న మేయర్ పీఠం కోసం అరాచకం సృష్టిస్తున్నారు. కొద్ది కాలం పదవి కోసం బీసీ మహిళకు అన్యాయం చేయ డం న్యాయమేనా,నామీద అవిశ్వాస తీర్మానం పెట్టడం ఎంత వరకు సమంజసమో యాదవ సామాజకి వర్గానికి చెందిన టీడీపీ రాష్ట్ర అధ్య క్షుడు పల్లా శ్రీనివాస్, జనసేన ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మరోసారి పునరాలోచించా లి. నాడు వైయస్సార్సీపీలో ఉన్న వంశీకృష్ణ శ్రీనివా స్ మేయర్ పీఠం దక్కలేదనే కోపంతో జరగబో యేది చూస్తారు, అనుభవిస్తారు అని మాట్లాడా రు. దీనికి సంబంధించిన ఆనాడు ఆయన మా ట్లాడిన దృశ్యాలను కూడా ఈ మీడియా సమా వేశం ద్వారా ప్రజలంతా చూసేందుకు ప్రదర్శిస్తు న్నాను. ఇప్పుడు సొంత యాదవ కులానికి చెందిన మహిళ కంట్లో కన్నీరు చూడాలని మరో టీడీపీ ఎమ్మెల్యేతో కలిసి ఇన్నికుట్రలు చేస్తున్నా రు.యాదవ సామాజిక వర్గంకు దక్కిన ఒక గౌరవాన్ని తమ చేతులతోనే చెరిపేయాలని వారు భావిస్తున్నారు. గడిచిన నాలుగేళ్లలో మేయర్గా కులాలు, మతాలకు అతీతంగా మా పార్టీ సిద్ధాంతం ప్రకారం నగరం లో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగింది. యాదవ కులానికి ఒక కమ్యూనిటీ భవనం కావాలని నాటి ముఖ్యమంత్రి వైయస్ జగన్ని అడిగిన వెంటనే ఆయన అంగీకరించడం, ఎండా డ హైవే పక్కనే అర ఎకరం స్థలం కేటాయించ డం, భవన నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేయడం జరిగింది. గోకుల్ పార్కును కూడా అభివృద్ధి చేయడం జరిగింది. విప్ను ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలి మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ గత కొన్ని రోజులుగా మేయర్ పదవి కోసం కూటమి ప్రభుత్వం కుట్ర రాజకీ యాలు చేస్తోంది. బీసీలను, మహిళలను రాజకీ యంగా ఉన్నత స్థానాలకు తీసుకురావడం కో సం యాదవ కులానికి చెందిన గొలగాని హరివెం కట కుమారిని ఆనాడు వైయస్ జగన్ మేయర్ గా ఎంపిక చేశారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం



వచ్చాక ఆమెను గద్దె దించడానికి అడ్డదారులు తొక్కుతోంది. కార్పొరేషన్ నిధులను తెలుగు త మ్ముళ్లకు దోచిపెట్టడానికి కుట్రలు చేస్తున్నారు. అధికార బలంతో ఎన్ని కుట్ర రాజకీయాలు చేసినా వైయస్సార్సీపీ సభ్యులు ధైర్యంగా ఎదుర్కొం టారు. హరి వెంకట కుమారి మిగిలిన 11 నెలల పదవీకాలాన్ని కూడా విజయవంతం గా పూర్తి చేసుకుంటారని ధీమాగా చెబుతున్నా ను. వైయస్సార్సీపీ సభ్యులు 58 మందికి విప్ జారీ చేస్తున్నాం. దాన్ని ఉల్లంఘించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని ఎన్నికల అధి కారికి విన్నవిస్తున్నాం. ఏ అధికారైనా అధికార పార్టీకి తొత్తులుగా పనిచేస్తే వాళ్లందర్నీ న్యాయ స్థానం ముందు నిలబెడతాం. అవిశ్వాస తీర్మాన కార్యక్రమాన్ని ప్రజాస్వామ్య బద్ధంగా నిర్వహిచా లని డిమాండ్ చేస్తున్నాం.

## లోన్ యాప్ ల నుండి యువత అప్రమత్తంగా ఉండాలి

అరికట్ల ఆంజనేయులు(అంజి )



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 16:**గిరిజనులు సైబర్ నేరాల నుండి రక్షణ పొందటానికి అప్రమత్తంగా ఉండాలని, లోన్ యాపులను ఎట్టి పరిస్థితుల్లో నమ్మవద్దు అని గూడెం కొత్తవీధి మండలం ఆర్వి నగర్ కు చెందిన నాయకులు అరికట్ల ఆంజనేయులు(అంజి) ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మొబైల్ ఫోన్లలో లోన్ యాప్ లను ఆశ్రయించి చాలామంది యువత ఆర్థికంగా నష్టపోయారని, కావున గిరిజన యువత ఆన్లైన్ బెట్టింగ్, లోన్ యాప్లకు దూరంగా ఉండాలని సూచించారు.లోన్ యాప్ ల వల్ల ఆర్థికంగా నష్టపోవటంతో పాటు, మానసికంగా కూడా చాలామంది నలిగిపోతున్నారని ఎట్టి పరిస్థితుల్లో వీటి జోలికి వెళ్ళవద్దు అని ఆయన సూచించారు.

## రిటైర్డ్ టీచర్ సిరిపురపు జగన్నాథ నాయుడు మృతి పట్ల దళిత,బహుజన జేఏసీ నేతలు తీవ్ర సంతాపం.



**వంగర పెన్ పవర్ఏప్రిల్ 16:**ఏ పి టి ఎఫ్ వంగర మండల శాఖ పూర్వ అధ్యక్షులు , విశ్రాంత ఉపాధ్యాయులు , కొప్పర గ్రామ మాజీ సర్పంచ్ సిరిపురపు జగన్నాధం నాయుడు మృతి పట్ల దళిత బహుజన జేఏసీ నేతలు తీవ్ర సంతాపం తెలిపారు.గ్రామ సర్పంచ్ గా, ఉపాధ్యాయ సంఘ నేతగా జగన్నాథ నాయుడు ఎన్నో సేవలు అందించారని, ఆయన అకాల మరణం పట్ల తీవ్రంగా చింతిస్తున్నామని దళిత, బహుజన జేఏసీ నేతలు, డివిఎంసి సభ్యుడు మజ్జి. గణపతి, ఎం.గణపతి రావు, చిత్ర .గంగులు, కె.బుజ్జి, చిన్న, రాజు, పలువురు నాయకులు తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియచేస్తూ,వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని జెఏసి నాయకులు ప్రార్థించారు .

## కెజీహెచ్ లో ఆధార్ కేంద్రం ఏర్పాటుకు సిఫార సులు:

- రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**కెజిహెచ్ జన్మదిన ధ్రువీకరణ పత్రాలు జారీ చేస్తున్న కేంద్రం ఆవరణలో ఆధార్ కేంద్రం ఏర్పాటు చేసేలా విశాఖ జిల్లా ఉన్నతాధికారులకు వివిధ సిఫారసులు చేయనున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఏపీ ఎస్సీపిసి ఆర్ సభ్యులు గొండు సీతారాం చెప్పారు.ఈ ఏడాది ఫిబ్రవరిలో తమ కమిషన్ జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా ఇటీవల ఆసుపత్రి ఉన్నతాధికారులు ప్రసూతి వార్డు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నూతన జనన ధ్రువీకరణ పత్రాల జారీ కేంద్రాన్ని బుధ వారం ఆసుపత్రి ఇంచార్జ్ సూపరింటెండెంట్ వి.రవి, ఆంధ్రా మెడికల్ కళాశాల ఇంచార్జ్ ప్రిన్సి పాల్ కె.వి.ఎస్.ఎం.సంధ్యా దేవి,ఆసుపత్రి అడ్మి నిస్ట్రేటివ్ ఆఫీసర్ బి.వి.రమణ,ఆసుపత్రి సి.ఎస్.ఆర్.ఎం.ఓ.జి.మెహర్ కుమార్,చిన్న పిల్లల వార్డు విభాగాధిపతి డాక్టర్ బి.ఎస్.చక్రవర్తి, ప్రసూతి విభాగం వైద్యులు డాక్టర్ కె.శ్యామ ల,డాక్టర్ సువిధ తదితరులతో కలసి సందర్శిం చారు,అనంతరం సూపరింటెండెంట్ ఛాంబర్ ప్రక్కన గల సమావేశ మందిరంలో వీరితో సీతా రాం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఆదేశాలతో నూతనంగా ఏర్పాటు చేసిన కేంద్రం లో జన్మదిన ధృవీకరణ పత్రాలను స్వీకరించ డంలో తల్లిదండ్రులకు,పిల్లలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా దరఖాస్తుల స్వీకర ణ, తప్పొప్పులు సరిచేయు కేంద్రం,ధ్రువీకరణ పత్రాలను 24 గంటల్లోగా అందజేయాలన్న లక్ష్యాన్ని చేరువ కావడం ఉత్తరాంధ్ర బాలల విజయమని సీతారాం అన్నారు,అలాగే ఈ కేంద్రం తాత్కాలిక ఊరటగా భావించకుండా, శాశ్వత పరిష్కారంగా నిలవాలని సూచించారు, ఉత్తరాంధ్రతో పాటు ఒడిస్సా,ఛత్తీస్ గడ్ రాష్ట్రా ల ప్రజలు ఇక్కడ వైద్యం,చికిత్సలు పొందుతుం డడంతో ఏ కోశానా ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికపుడు ప్రణాళికయుత చర్యలు అవసర మని అన్నారు,ప్రధానంగా గతంలో ఆధార్ లో నమోదై ఉన్న పుట్టిన బిడ్డ తల్లిదండ్రుల పేర్లలో తప్పులు, వివాహం జరిగిన తల్లి ఇంటిపేరు నుండి తండ్రి ఇంటి పేరున త్వరితగతిన మార్పు లు,చేర్పులు జరిపి నూటికి నూరు శాతం తప్పు లు లేని జన్మదిన ధృవీకరణ పత్రాలను అందిం చడంలో ఆధార్ కార్డులో సమూల మార్పులు ద్వారానే సాధ్యమన్న శత శాతం వాస్తవాన్ని ఆసుపత్రి వైద్యులు,సిబ్బంది తన దృష్టికి తెచ్చా రని అన్నారు.వీటన్నిటినీ దృష్టిలో ఉంచుకొని ఈ కేంద్రంలో ఆధార్ ప్రత్యేక కేంద్రం ఏర్పాటు జరిగేలా జిల్లా అధికారులను వివిధ సిఫారసు లు చేయనున్నట్లు సీతారాం తెలిపారు.

ఈ సమీక్ష సమావేశంలో స్టాటిస్టికల్ అధికారి దయానిధి రావు,అసిస్టెంట్ స్టాటస్టికల్ ఆఫీసర్ శంకర్రావు,నోడల్ ఆఫీసర్ శ్రీకళ, చైల్డ్ డెవలప్మెం ట్ ప్రోజెక్ట్ ఆఫీసర్లు ఎం.వి.రమణ కుమారి,శ్రీల త,ప్రొటెక్షన్ ఆఫీసర్ బి.మమత,ఒన్ స్టాప్ సెం టర్

### మృతి చెందిన కార్మికుల ఆత్మకు శాంతి చేకూ రాలని

## జిల్లా ప్రజా పరిషత్ సర్వసభ్యులు మౌనం పాటిం చరు






- వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతు న్న చర్యల
- ప్రజా సమస్యల పరిష్కారానికై అంకిత భావంతో అధికారులు పనిచేయాలి
- జెడ్పీ చైర్పర్సన్ జె.సుభద్ర

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్, విశాఖపట్నం, ఏప్రిల్ 16 :** ప్రజా సమస్యల పరిష్కారానికి అంకిత భావం తో పనిచేయాలని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ జల్లేపల్లి సుభద్ర ఉమ్మడి విశాఖ జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ అధ్యక్షతన జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో బుధవారం ఉదయం జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జరిగింది.ఈ సందర్భంగా వై ద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, పంచాయతీరాజ్ పనులు, రూరల్ వాటర్ సప్లై, ఇరిగేషన్, రోడ్లు మరియు భవనాల శాఖ, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సంధర్భముగా జెడ్పీ చైర్ప ర్సన్ జల్లేపల్లి సుభద్ర మాట్లాడుతూ జిల్లా పరిష త్ కు సంబంధించి చేపడుతున్న అభివృద్ధి పను ల విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో డ్రగ్ కంట్రోల్ అధికారులు తనిఖీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో ప్రమాదాలు జరిగిన అనంత రం చేపడుతున్న తక్షణ సహాయ కార్యక్రమాల కంటే ప్రమాదాల నివారణకై ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించా రు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు చేపడుతు న్న చర్యల గురించి అధికారులను అడిగి తెలు సుకున్నారు. ముఖ్యంగా ఏజెన్సీ ప్రాంతాలలో నీటి ఎద్దడి రాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.ముందుగా అనకాపల్లి జిల్లా, కోట వురట్ల మండలం కైలాసపట్నం బాణాసంచా తయారీ కేంద్రంలో జరిగిన ప్రమాద ఘటనలో మృతి చెందిన ఎనిమిది మంది కార్మికుల ఆత్మ కు శాంతి చేకూరాలని కోరుతూ జిల్లా ప్రజా పరి షత్ సర్వసభ్య సమావేశంలో మౌనం పాటించా రు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు.ఈ సందర్భంగా ఫార్మా కంపెనీలలో మరియు ఇతర ప్రమాదాలలో ప్రమాదవశాత్తు మరణించిన బాధిత కుటుంబా లకు ప్రభుత్వ పరంగా ఒకే రకమైన ఎక్స్ గ్రేషి యాను అందించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూ ర్తి అన్నారు. అందుకు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం తీర్మానించేందుకు చర్యలు తీ సుకుంటామని చైర్ పర్సన్ తెలిపారు.

ఈ సమావేశంలో అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మా తనుజారాణి, అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్, విశాఖ జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏ ఎస్ ఆర్ జిల్లా జాయిం ట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ, శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి, పంచకర్ల ర మేష్ బాబు, రేగం మత్స్యలింగం, కొప్పల వెల మ కార్పొరేషన్ చైర్మన్ పి. వి. జి. కుమార్,జిల్లా పరిషత్ సీఈఓ నారాయణమూర్తి,జడ్పిటిసి లు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు పాల్గొ న్నారు.

## భూ రీ సర్వే ప్రారంభం



**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 16:**రాయపురాజు పేట గ్రామం లో ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే కార్యక్రమం ప్రారంభం అయింది అని మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర గవర కార్పొరేషన్ డైరెక్టర్ బొడ్డేడా. నాగ గంగాధర్ అన్నారు, రైతులకు దీని ద్వారా మేలు జరుగుతుందని అందరు సద్వినియోగం పరుచుకోవాలని కచ్చితమైన కొలతలుతో పాసు పుస్తకాలు జారికి వీలు కలుగుతుంది అని, భూమి ఉండి

ఆన్లైన్లో సర్వే నెంబర్ చూపకపోయినా ఈ సర్వే ద్వారా సరిదిద్దుకోవొచ్చని పేర్కొన్నారు, ఈ కార్యక్రమంలో జిల్లా మండల డివిజన్ ఆఫీసర్ బి వెంకన్న,గ్రామ సర్పంచ్ రామునాయుడు, ఆర్ ఐ,విఆర్ ఓ,సర్వేయర్లు గ్రామ రైతులు పాల్గొన్నారు.

## రేగిడి హెడ్ మాస్టర్ ను సస్పెండ్ చేయాలి..

ఇంత నిర్లక్ష్యం తగదు

**కురుపాం /గుమ్మలక్ష్మీపురం, పెన్ పవర్, 16,** మండలం రేగిడి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల హెడ్ మాస్టర్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని

గిరిజన సంక్షేమ సంఘం, గిరిజన విద్యార్థి సంఘం(జి ఎస్ యు) అఖిల భారత విద్యార్థి సమాఖ్య,(ఏ ఐ ఎస్ ఎఫ్ )గిరిజన అభ్యుదయ సంఘం, అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్ )

ట్రైబల్ రైట్స్ ఫోరమ్(టీ ఆర్ ఎఫ్ )

ట్రైబల్ స్టూడెంట్స్ ఫెడరేషన్ (టీ ఎస్ ఎఫ్)

ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ (ఏ టీ ఏ ) ప్రోగ్రాసీవ్ డెమోక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజషన్ (పి డి ఎస్ ఓ)

సంఘాల నాయకులు

పి. రంజిత్ కుమార్, టీ. సాయి బాబు, పి. సురేష్, బీ. రవికుమార్, ఏ. చంద్ర శేఖర్,పి. భగవాన్, బీ. టీ. నాయుడు, ఎం, అమర్నాథ్, ఐ. రామకృష్ణ, సోమేశ్ తదితరులు డిమాండ్ చేసారు.

ఈ మేరకు బుధవారం ఒక సంయుక్త ప్రకటన విడుదల చేసారు.

నిబంధనలకు విరుద్ధంగా

ప్రైవేట్ ఆసుపత్రి లో ఆర్ ఎం పి తో గిరిజన బాలికను మహిళా ఉపాధ్యాయులు లేకుండా రహస్యం గా వైద్యం చేయించిన హెడ్ మాస్టర్ పై ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.

పాఠశాల ఉన్న రేగిడి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సీ)ఉన్నా ప్రైవేట్ క్లినిక్

కురుపాం లోఆర్ ఎం పీ తో వైద్యం చేయించిన కురుపాం లో కూడా సామజిక ఆరోగ్య కేంద్రం (సీ హెచ్ సీ)



ఉన్నా ఆర్ ఎం పీ తో వైద్యం చేయించాల్సిన అవసరం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేసారు.

11 వ తేదీన కలెక్టర్ కు, పిర్యాదు చేసిన చర్యలు లేవని అన్నారు.

మహిళా అధికారులతో విచారణ కమిటీ వేశామని చెప్పిన కమిటీ విచారణ జరగ లేదని అన్నారు.

ఈ నేపథ్యంలో ఏప్రిల్ 21 సోమవారం పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తామని ప్రకటించారు.

హై కోర్ట్ సూచన ప్రకారం బాలికల విద్యా సంస్థ లో పురుష ఉపాధ్యాయులను నియమించకూడదని కానీ పదోన్నతి ఇచ్చి నియమించిన అధికారుల తీరును హై కోర్ట్ దృష్టికి తీసుకుని వెళ్తామని తెలిపారు.

అసలు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో (పి హెచ్ సీ, సీ హెచ్ సీ )

గిరిజనులకు వైద్య సేవలు లేవా? అని జిల్లా అధికారులను ప్రశ్నించారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

- అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి: ఉప సర్పంచ్ జగతా భవాని శ్రీను





**పాయకరావుపేట పెన్ పవర్ ఏప్రిల్ 16:** ప్రపంచ మేధావి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా దుర్గా కాలనీ బాబు జగ్జీవన్ యూత్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ ఉపసర్పంచ్ జగతా భవాని శ్రీను,దళిత నాయకులు పెదపాటి మేఘ రంజన్,వార్డ్ మెంబర్ జగతా శీను, నాయకులు కోసూరు మధు వార్డ్ మెంబర్ తుమ్మలపల్లి సతీష్, గ్రామ పెద్దలు తుమ్మలపల్లి లక్ష్మణరావు. రామారావు తాతబ్బాయి ఎంఆర్పిఎస్ నాయకులు తుమ్మలపల్లి పండు, టిఎల్ఆర్ సేవా సమితి అధ్యక్షులు తుమ్మలపల్లి కుమార్, తుని ఎమ్మార్పీఎస్ నాయకులు మార్త అబ్బులు, చిండడ రాజు, తుమ్మలపల్లి సురేష్ గంపల శివ చలికే రాజేషు, బత్తిన వినయ్, తదితరులు చేతుల మీదుగా విగ్రహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ముఖ్య అతిథులు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పని చేయాలని అంబేద్కర్ అందరివాడని చదువుతూనే దేనినైనా సాధించగలరని నిరూపించిన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఈ సందర్భంగా తెలియజేశారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా నిర్వహించిన రన్నింగ్,కబాడీ, క్రికెట్ విజేతలకు బహుమతులు వారి చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రావ్ యూత్ సభ్యులు మహిళలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పై గ్రామాలలో గ్రామ సభలు నిర్వహిం చాం

- ప్రభుత్వ భూముల పరిరక్షణకు ప్రత్యేక కార్యా చరణ
- రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారం
- రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్టణం, ఏప్రిల్ 16:** రెవెన్యూ సమస్యల శాశ్వత పరిష్కారానికై ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించింద ని, భవిష్యత్తులో ఇటువంటి భూ వివాదాలు లేకుండా చర్యలు చేపడుతున్నట్లు రాష్ట్ర రెవె న్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అన గాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. విశాఖపట్టణం కలెక్టరేట్ సమావేశ మందిరంలో బుధవారం సాయంత్రం జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రీ సర్వే పై గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని, ఆ గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని రెవెన్యూ అధికా రులకు సూచించారు. గ్రామ సభలలో వచ్చిన వినతులు, రీ ఓపెన్ కాకుండా పరిష్కరించాలని ఈ సందర్భంగా మంత్రి అధికారులను ఆదేశిం చారు.ప్రతి సోమవారం నిర్వహించే పి జి ఆర్ ఎస్ లో వచ్చే దరఖాస్తులలో అధికంగా ఆర్ఓ ఆర్, రీ సర్వే, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలు, 22 ఏ నుండి తొలగింపులు,ఇండ్ల స్థలాల మంజూర కై దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వాటి ని క్షుణ్ణంగా పరిశీలించి రీఓపెన్ కాకుండా పరి ష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎ న్.హరేంధిర ప్రసాద్. మంత్రికి వివరించారు. అదే విధంగా రెవెన్యూ శాఖ మంత్రి వచ్చే దరఖాస్తుల ను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించడం జరుగు తుందని మంత్రికి వివరించారు.విశాఖ లో 22ఏ లో ఇల్లు ఎక్కువగా ఉన్నాయని వినతులు వస్తు న్నాయని, ప్రత్యేకంగా వీటిపై దృష్టి పెట్టి పరిష్క రనికి కృషి చేస్తామని మంత్రికి వివరించారు.

ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ కె మ యూర్ అశోక్, జిల్లా రెవెన్యూ అధికారి భవాని శంకర్, రెవిన్యూ డివిజనల్ అధికారులు శ్రీలేఖ, సంగీత్ మహదూర్, మండల రెవెన్యూ అధికా రులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొ న్నారు.





# ప్రతి ఒక్క మనిషికి విద్య చాలా అవసరం

- విద్య ఉంటే దేన్నైనా సాధించవచ్చు
- సమన్యాయం జరగాలని ఉద్దేశంతో ఎస్సీ వర్గీక రణ
- దళితులకు ఇచ్చిన హామీని చంద్రబాబు నిలబె ట్టుకున్నారు టిడిపి నేతలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** దళితుల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం అని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పుచ్చా విజయకుమార్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బుడుమూరు గోవింద్ అన్నారు. బుధవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు దళితులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.త్వరలో విడుదల చేయనున్న డీఎస్సీ నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణలో గ్రూప్ 1 లో 12 ఉప కులాలు, గ్రూప్ 2 లో 18 ఉపకులాలు, గ్రూప్ 3 లో 29 ఉపకులాలు ఉన్నాయి అని తెలిపారు.అందరికి సమన్యాయం జరగాలని ఉద్దేశంతో ఎస్సీ వర్గీక రణ చేశారు.ప్రతి ఒక్క మనిషికి విద్య చాలా అవసరం విద్య ఉంటే దేన్నైనా సాధించవచ్చు ను అని పేర్కొన్నారు.గత వైసీపీ ప్రభుత్వం దళితులకు తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో విశాఖ పార్లమెంట్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పి జయరాజ్ జాన్, విశాఖ పార్లమెంట్ కార్యదర్శి బంగారు రవి శంకర్, అశోక్ పాల్గొన్నారు,

## సర్పంచ్ సమక్షంలో వ్యవసాయ యంత్రాల పంపిణీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం దేవరపల్లి పంచాయతీలో స్థానిక సర్పంచ్ సిరి బాల బుజ్జిబాబు సారాధ్యంలో మండల వ్యవసాయ అధికారి టి. మధుసూదన్ రావు రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ యంత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, రైతుల కొరకు వ్యవసాయ యంత్రాలు, ఇతర ఉపకరణాలను అందిస్తుందని రైతులు వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ మహేశ్వరి, సచివాలయం సిబ్బంది జాను, తదితరులు పాల్గొన్నారు.

## నిధుల కేటాయింపుకు సహకరించాలని గిడ్డి ఈశ్వరికి వినతిపత్రం

ఎంపీటీసీ పసుపులేటి నాగమణి



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలానికి అభివృద్ధి కొరకు నిధుల కేటాయింపుకు సహకరించాలని గూడెం కొత్త వీధి ఎంపీటీసీ పసుపులేటి నాగమణి పాడేరు మాజీ శాసన సభ్యురాలు, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గిడ్డి ఈశ్వరిని మర్యాదపూర్వకంగా కలిసి కోరారు. మండలంలో అనేక ప్రాంతాలు ఇంకా వెనుకబడి ఉన్నాయని, సీసీ రోడ్లు డ్రైనేజీల కొరకు, ఇతర మౌలిక సదుపాయాల కొరకు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. సానుకూలంగా స్పందించిన ఇంచార్జ్ గిడ్డి ఈశ్వరి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి, అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఎంపీటీసీ తెలిపారు. ఆమెతో పాటు కొయ్యూరు మండలం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్. జానకి 87 వ జన్మదినోత్సవం



23 న ఎస్. జానకి ప్రత్యేక సినీ సంగీత విభావరి పోస్టర్ ఆవిష్కరించిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు.

**భీమిలి, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ప్రముఖ సినీ నేపథ్య గాయని ఎస్. జానకి 87 వ జన్మదినోత్సవాల్ని పురస్కరించుకొని ఏప్రిల్ 23 న ఎస్ జానకి చితాలతో సినీ సంగీత విభావరి జరగనుందని యాక్మి అధ్యక్షులు ప్రతాప్ కుమా ర్ తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన గోడ పత్రికను మాజీ మంత్రి, భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఎంవీపీ కోలనీలో గల ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా యాక్మి ప్రతాప్ మాట్లా డుతూ జయంతి చౌదరి క్రియేషన్స్, ఎమ్ వి ఆర్ ఈవెంట్స్, యాక్మి సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 23 న మద్దిలపాలెం కళాభారతి ఆడిటోరి యంలో ఎస్. జానకి పాడిన చిత్ర గీతాలతో సినీ సంగీత విభావరి నిర్వహిస్తున్నట్టుచెప్పారు. మిలీనియం శేఖర్ ఆర్కెస్ట్రా సంగీత సహకారం తో జరగనున్న సంగీత విభావరిలో ఈటీవీ స్వరాభిషేకం సింగర్స్ మాళవిక, హితేష్ సాయి లతో పాటు పలువురు జానకి గీతాలు ఆలపిస్తా రని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ ఫ్లూ ట్ మాస్ట్రో తాళ్లూరి నాగరాజు, మణి నాగరాజు దంపతులను ఘనంగాసన్మానిస్తున్నామన్నారు. ముఖ్య అతిధిగా మాజీ మంత్రి గంటా శ్రీనివాస రావు, విశిష్ట అతిధిగా ఆదాయ పన్నుల శాఖ డిప్యూటీ కమిషనర్ పి. శేషగిరిరావు లు హాజ రవు తారని వివరించారు. కార్యక్రమంలో జిల్లా విశ్రాంత న్యాయమూర్తి, డి. ధర్మారావు, ప్రముఖ పారిశ్రామికవేత్త, వి. పూర్ణ చంద్రరావు పాల్గొ న్నారు.

## మద్యం మత్తులో గుర్తు తెలియని వ్యక్తి మృతి.





అధిక త్రాగుడు ఇందుకు కారణమా?

**చోడవరం పెన్ పవర్ ఏప్రిల్ 16 :** మద్యం మత్తులో ఒక వ్యక్తి కాలులో పడి మృతి చెందిన సంఘటన బుధవారం చోడవరంలో వెలుగు చూసింది. అనకాపల్లి కి చెంది చోడవరం కూతురు ఇంట్లో ఉంటున్నాడని చెబుతున్న కుడుమి ఏసు (40) చోడవరంలో రోడ్డుపై పారవేసిన ప్లాస్టిక్ సామాగ్రిని ఏరుకొని జీవిస్తుంటాడు.అయితే ఈ నెల 15వ తేదీ సాయంత్రం భారీ వర్షం కురిసింది. కాలువలు పొంగి రోడ్లన్నీ జలమయమయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం ఉదయం ఆంధ్ర బ్యాంకు సమీపంలో పారిశుద్ధ్య కార్మికులు కాలువలు పూడిక తీస్తుండగా ఈ మృతదేహం బయటపడింది. వెంటనే వారు గ్రామపంచాయతీకి, పోలీసు వారికి సమాచారం అందించారు .

ఇతడు రాత్రి మద్యం సేవించి కాలువ గట్టుపై పడుకుని కాలువలో పడిపోయి ఉండవచ్చని స్థానికులు భావిస్తున్నారు.

సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలం చేరుకొని పరిస్థితి పరిశీలించి మృతదేహానికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టంకు తరలించారు.దీనిపై పూర్తి వివరాలు తెలియ రావలసి ఉంది.

## ఎంజిఎన్ఆర్ఇజిఎస్ పనులపై సమీక్ష-ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి



ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, ఏప్రిల్ 16:** మహాత్మా గాంధీ జాతియ ఉపాధి హామీ పథకం పనులపై ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఏపీవో రాంప్రసాద్ తో కలిసి ఎంజిఎన్ఆర్ఇజిఎస్ సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న జాబు కార్డు ఉన్న అందరికీ ఈ శ్రమ్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలని, అందుకు సిబ్బంది జాబ్ కార్డుదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఇంకుడు గుంతలు, పశువుల తొట్టెలు పనులు త్వరగా పూర్తి చేయాలని ఎంపీడీవో సూచించారు. జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పనులు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రాంప్రసాద్,ఈసీ శ్రీను, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## షటిల్ బ్యాడ్మింటన్ జిల్లాస్థాయి మెగా టోర్నీ శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర సందర్భంగా19 తేదీ నుండి

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 16:-** మండల కేంద్రంలో షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు చింతపల్లి ముత్యాలమ్మ తల్లి బ్యాడ్మింటన్ క్లబ్ నిర్వాహకులు తెలిపారు. శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల సందర్భంగా చింతపల్లి లో ఈ నెల 19 వ తేదీ నుంచి జిల్లాస్థాయిలో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించనున్నారు.ఈ టోర్నమెంట్లో పాల్గొన్నదలచిన వారు ఈ నెల 19 వ తేదీ లోపల ఎంట్రీ ఫీజు 500 రూపాయలు కట్టి వారి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. ఈ క్రమంలో ఎంట్రీలు నమోదు చేయించుకున్న జట్టుకు మాత్రమే డ్రా తీయడం జరుగు తుందన్నారు. అలాగే నాకౌట్ పద్ధతిలో 21 పాయింట్స్ తో ఈ టోర్నమెంట్ జరుగుతుందని కమిటీ వారిదే తుది నిర్ణయం అని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ షటిల్ టోర్నమెంట్ కార్యక్రమం ముత్యాలమ్మ తల్లి అమ్మవారి గుడి ప్రాంగణంలో ఈ నెల 19 వ తేదీ సాయంత్రం ఐదు గంటలకు మ్యాచులు ప్రారంభించ బడును. ఈ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో గెలిచిన వారికి మొదటి బహుమతిగా 25 వేల రూపాయలు,రెండో బహుమతిగా15 వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని చింతపల్లి బ్యాడ్మింటన్ క్లబ్ తెలియజేశారు.ఈ టోర్నమెంట్ కు సంబంధించి పూర్తి వివరాలు కొరకు బ్యాడ్మింటన్ క్లబ్ చింతపల్లి వారిని నేరుగా ఈ క్రింది ఫోన్ నంబర్లు రాము 9491258204 ,తారక్ 85005 67056, నగేష్ 9491333543 గల ఫోన్ నెంబర్లులకు ఫోన్ చేసి పూర్తి వివరాలు తెలుసుకోవచ్చునని తెలిపారు.




## వైద్య పరికరాలు అందించుటకు 172 మంది దివ్యాంగుల పేర్లు నమోదు

- ముంచంగిపుట్టు మండల అభివృద్ధి అధికారి వి సూర్యనారాయణ మూర్తి.
- పెదబయలు మండల అభివృద్ధి అధికారి పి పూర్ణయ్య.






**ముంచంగిపుట్టు, పెన్ పవర్, ఏప్రిల్ 16.** మండల కేంద్రంలో గల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణములో జరిగిన సదరం శిబిరంలో ముంచంగిపుట్టు, పెదబయలు ఇరు మండలాల నుంచి 172 మంది దివ్యాంగులకు పరికరాలు అందించుటకు పేర్లు నమోదు చేశామని ముంచంగిపుట్టు, పెదబయలు మండలాల ఎంపీడీవోలు వి సూర్యనారాయణమూర్తి, పి పూర్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. ముంచంగిపుట్టు మండలము నుండి 120 మంది, పెదబయలు మండలం నుండి 52 మంది దివ్యాంగులకు పరికరాలు అందించుటకు పేర్లు నమోదు చేశామన్నారు. రెండు మండలాల నుండి దివ్యాంగులకు వారి సంరక్షణకు వచ్చిన 450 మందికి భోజనము, త్రాగునీరు సదుపాయాలు కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిసిఓ డిజేబుల్ డిపార్ట్మెంట్ వి మధుసూదన్ రావు, అప్పలనాయుడు పాల్గొన్నారు.

## వారపు సంతను సందర్శించిన ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి.



**గుమ్మలక్ష్మీపురం. ఏప్రిల్ 16. పెన్ పవర్:** మండల కేంద్రంలో బుధవారం జరుగుతున్న వారపు సంతను ప్రభుత్వ విప్ %డ% కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి సందర్శించారు. ఈ మేరకు సంతకు వచ్చిన గిరిజనులతో, అలాగే వ్యాపారస్థులతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ అంతా ఆన్లైన్ వ్యాపారాలు జరుగుతున్న తరుణంలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఈ వారపు సంతలు జరగడం చాలా గొప్ప విషయం అన్నారు. మరియు వారానికి ఒకసారి జరిగే ఈ వారపు సంతలో చుట్టు ప్రక్కల ఉన్న ఏజెన్సీ గ్రామల గిరిజన ప్రజలు వారానికి సరిపడా సరుకులను కొనుక్కోవడానికి అలాగే తమ ప్రాంతంలో పండే అటవీ ఉత్పత్తులను అమ్ముకునేందుకు కూడా ఈ సంతకు వస్తారని ఆమె అన్నారు.ఇలాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో మాత్రమే స్వచ్ఛమైన గిరిజన అటవీ ఉత్పత్తులు దొరుకుతాయని ఆమె అన్నారు. ఎమ్మెల్యే వెంట ఏ.ఎం.సీ. చైర్మన్:- కంద్రక.కళావతి మరియు కూటమి నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

## మెగా మెడికల్ క్యాంప్ లో పాల్గొన్న ప్రభుత్వ విప్.




**ఏప్రిల్ 16. పెన్ పవర్:** గుమ్మలక్ష్మీపురం వారపు సంత ఆవరణంలో బుధవారం నాడు యూనిక్ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా మెడికల్ క్యాంప్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ మరియు కురుపాం నియోజకవర్గ శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం పరిసర ప్రాంతాల ప్రజలు ఈ మెగా మెడికల్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే బిపి, షుగర్ టెస్టులను చేయించుకున్నారు. మెడికల్ క్యాంపు కి వచ్చిన ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి వారికి అవసరమైన మందులను వైద్య సిబ్బంది ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు:- పాడి సుదర్శన్ రావు, కలిసేటి కొండయ్య, నాయకులు కోలా రంజిత్ కుమార్, వెంపటాపు భారతి, వైద్యులు :భవాని, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ వసతి గృహాన్ని తనిఖీ చేసిన జిల్లా ఆరోగ్యశాఖ ప్రోగ్రాం అధికారులు: డా.జగన్,డా.రఘు



**కురుపాం / సాలూరు, పెన్ పవర్, ఏప్రిల్16:** గిరిశిఖర గ్రామ గర్భిణీల వసతి గృహాన్ని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారులు డాక్టర్ టి. జగన్మోహనరావు,డాక్టర్ పిఎల్.రఘుకుమార్ లు బుధవారం ఆకస్మికంగా సందర్శించారు.విధుల్లో ఉన్న సిబ్బంది,హాజరు నమోదు పరిశీలించారు.ప్రస్తుతం వసతి గృహ కేంద్రంలో ఉన్న గర్భిణీలు, ఏ ఏ ప్రాంతాలనుండి అడ్మిట్ అయ్యారు వివరాలపై ఆరా తీసి వారి ఆరోగ్య స్థితి వివరాలు ఎంసిపి కార్డుల్లో పరిశీలించారు.గర్భిణీలతో మాట్లాడి అక్కడ అందుతున్న సేవలు,పౌష్టికాహారం,మౌలిక సదుపాయాలపై అడిగి తెలుసుకున్నారు.గర్భిణీలకు ప్రతీ రోజూ ఐరన్,కాల్షియం మాత్రలు వేయించాలన్నారు.త్రాగు నీరు స్వచ్ఛత పరీక్షలు నిర్వహించాలని అక్కడ సిబ్బందికి,యాజమాన్యానికి సూచించారు.టాయిలెట్ల నిర్వహణ,పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు.గర్భిణీల ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేస్తూ ఏ సమస్య తలెత్తినా వెంటనే పట్టణంలో ఉన్న ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్లాలని ఆదేశించారు.వాహనం పనితీరుపై ఆరా తీసి పరిశీలించారు.వసతి గృహ వైద్య సిబ్బంది అటు పిహెచ్సీ,క్షేత్ర స్థాయి సిబ్బంది,ఇటు ప్రాంతీయ,పట్టణ ఆసుపత్రి సిబ్బందితో సమన్వయంతో ఉంటూ ప్రసవానంతరం వరకు ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా అప్రమత్తంగా ఉండి పర్యవేక్షించాలన్నారు.

## సర్పంచ్ సమక్షంలో పవర్ విడర్ల పంపిణీ




**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, ఏప్రిల్ 16:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పెదవలస రైతు సేవా కేంద్రంలో రైతులకు 50 శాతం సబ్సిడీ ద్వారా అందించే వ్యవసాయ యంత్రాలైన పవర్ విడర్లను స్థానిక సర్పంచ్ కృష్ణవంశీ సారాధ్యంలో రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ప్రభుత్వం రైతులకు అందిస్తున్నటువంటి సబ్సిడీ యంత్రాలను, సంక్షేమ పథకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కృష్ణవంశీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి టి. మధుసూదన్ రావు, గ్రామ వ్యవసాయ సహాయకులు రవీంద్ర, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్మడ్ రిజర్వు కానిస్టేబులు స్మారకార్ధం వాలీ బాల్ టోర్నమెంటు

- విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యల త





**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఏప్రిల్ 16 :**మరణించిన ఆర్మడ్ రిజర్వు కానిస్టేబులు స్మార కార్ధం వాలీబాల్ టోర్నమెంటు నిర్వహించిన ఆర్మడ్ రిజర్వు పోలీసులు విజయనగరం జిల్లా పోలీసుశాఖలో ఆర్మడ్ రిజర్వు విభాగంలో పని చేసి, ఇటీవల అనారోగ్య కారణాలతో మరణిం చిన ఎ.ఆర్ కానిస్టేబులు సి.హెచ్ గోపాలరావు స్మారకార్ధం సహెరిద్యోగులు మరియు ఆర్మ్డ్ రిజర్వు పోలీసులు జిల్లా పోలీసు పరేడ్ గ్రౌండ్ లో ఏప్రిల్ 16 న వాలీబాల్ టోర్నమెంట్ నిర్వ హించారు. ఈ వాలీబాల్ టోర్నమెంటును విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) పి.సౌమ్యలత మాట్లాడుతూ విజయనగరం ఆర్మడ్ రిజర్వు పోలీసు విభాగంలో కానిస్టేబుల్గా పని చేసిన సిహెచ్.గోపాల రావు అనారోగ్య కార ణాలతో ఇటీవల మరణించారని,అతన్ని స్మరిం చుకొంటూ, ఆయన జ్ఞాపకార్ధంగా వాలీ బాల్ టోర్నమెంటును సహెరిద్యోగులు మరియు ఆర్మ డ్ రిజర్వు పోలీసు నిర్వహించడం అభినందనీ యమన్నారు.వైద్యపరంగా పోలీసులకు ఏ సమ స్య వచ్చినా గోపాలరావు వారికి సహాయపడే వారని గోపాలరావు సేవలను కొనియాడారు. ఈ వాలీబాల్ టోర్నమెంట్ లో ఉమ్మడి విజయ నగరం జిల్లా నుండి విజయనగరం, కొత్తవలస, గంట్యాడ మరియు బలిజిపేట మండలాలకు చెందిన నాలుగు టీం పాల్గొన్నాయి. ప్రథమ స్థానంలో నిలిచే జట్టుకు రూ.12వేలు,ద్వితీయ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.8వేలు, తృతియ స్థానంలో నిలిచిన జట్టుకు రూ.6వేలు, కన్సోలేష న ప్రైజుగా రూ.4వేలు నగదు బహుమతుల ను ఇవ్వనున్నట్లుగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వ రరావు, ఎస్బీ సిఐలు ఎ.వి.లీలారావు, ఆర్.వి. ఆర్.కె. చౌదరి, ఆర్.ఐలు (అడ్మిన్) ఎన్.గోపాల రావు, శ్రీనివాసరావు, ఆర్ఎస్ఐలు సూర్యనా రాయణ, రామారావు, మహేష్, ముబారఖ్ ఆలీ, రామకృష్ణ, దివంగత కానిస్టేబుల్ సతీమ ణి సిహెచ్.శారద మరియు వారి కుటుంబ స భ్యులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నా రు.

## మృతుల కుటుంబలకు రూ.15 లక్షల చొప్పున చెక్కులు అందజేత





- మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి,
- కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి ధైర్యానిచ్చారు.

హెూం మంత్రి అనిత

**స్టాఫ్ రిపోర్టర్, పెన్ పవర్,విశాఖపట్నం, ఏప్రిల్ 16 :**కోటఉరట్ల మండలంలోని కైలాసపట్నం గ్రామం లో జరిగిన దురదృష్టకర ప్రమాదంలోమృతులై న వారి కుటుంబాలను హెూం మంత్రి వంగల పూ డి అనిత పరామర్శించారు.మృతుల కుటుంబ సభ్యులను ఓదార్చి,ప్రభుత్వం అండగా ఉంటుం దని మంత్రి ధైర్యానిచ్చారు. ఈసందర్భంగాఆమె బాధిత కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అం దజేశారు.కైలాసపట్నం గ్రామానికి చెందినపురం పాప, జీ. గోవిందు,జీ. వేణుబాబు,చౌడివాడ గ్రామానికి చెందిన యస్. బాబురావు,రాజుపేట గ్రామానికి దాడి రామలక్ష్మి కుటుంబ సభ్యులకు రూ.15 లక్షల చొప్పున చెక్కులను మంత్రి అని త అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి అనిత మాట్లాడుతూ, ఈ ఘటన అత్యంత దురదృ ష్టకరమన్నారు. ప్రమాదం జరిగిన వెంటనే సీఎం, డిప్యూటీ సీఎం స్పందించి, అధికారులను, ప్రజా ప్రతినిధులను తక్షణమే సహాయక చర్యల్లో పాల్గొనాలని ఆదేశించారని ఆమె తెలిపారు. క్షతగాత్రులను వెంటనే ఆసుపత్రికి తరలించి, మెరుగైన వైద్యం అందించామని అన్నారు.

ప్రభుత్వం బాధిత కుటుంబాలకు అన్ని విధా లుగా అండగా ఉంటుందని, మృతుల కుటుం బాల సంరక్షణ బాధ్యతను ప్రభుత్వం భుజాన వేసుకుందన్నారు. మహేష్, బాలసాయి అనే పిల్లల విద్యాభవిష్యత్తును కూడా ప్రభుత్వం చూసుకుంటుందన్నారు. క్షతగాత్రులకు కూడా చెక్కులు అందజేస్తామని మంత్రి అనిత పేర్కొ న్నారు.

# అడ్మిషన్ డ్రైవ్ ప్రారంభించాలి




**కురుపాం / పార్వతీపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** పాఠశాలల్లో అడ్మిషన్ డ్రైవ్ ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ విద్యా శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారులను ఆదేశించారు. పాఠశాలల్లో అడ్మిషన్ లు, అంగన్వాడీ కేంద్రాలలో విద్యార్థుల విద్యా ఆరోగ్య స్థాయిలను గూర్చి కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఇందులో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో ఉంటున్న చిన్నారులు అందరూ ఒకటవ తరగతిలో విధిగా చేర్చాలని ఆయన ఆదేశించారు. ఏ ఒక్క విద్యార్థి పాఠశాలలో చేరకుండా ఉండరాదని ఆయన స్పష్టం చేశారు. అంగన్వాడీ కేంద్రాల్లో కాకుండా బయట ఉన్న చిన్నారులను సైతం గుర్తించి చేర్చాలని ఆయన ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఈ నెల 19వ తేదీన వీడ్కోలు కార్యక్రమం జరుగుతుందని, 21వ తేదీ నాటికి పిల్లలు అందరూ పాఠశాలల్లో ఉండాలని ఆయన చెప్పారు. గత ఏడాది ఒకటవ తరగతిలో 10,932 మంది చేరడం జరిగిందని, దాదాపు అదే స్థాయిలో విద్యార్థులు ఈ ఏడాది చేరాలని ఆయన ఆదేశించారు. ఏడవ తరగతి నుండి 8వ తరగతి, 10వ తరగతి నుండి ఇంటర్మీడియట్ లేదా ఇతర కోర్సుల్లో చేరే విద్యార్థులపైన దృష్టి సారించాలని ఆయన తెలిపారు. 12,270 మంది 7వ తరగతి చదువుతున్నారని ఆయన తెలిపారు. జిల్లాలో మొదటి సంవత్సరం ఇంటర్మీడియట్ లో 9,200 సీట్లు ఉన్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి పాఠశాల ఆహ్లాదకరంగా ఉండాలని ఆయన చెప్పారు. విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని ఆయన అన్నారు. బడి బయట వివిధ కారణాల వలన ఉన్నవారి వివరాలు సంపూర్ణంగా సేకరించాలని, వారి విద్యా పరిస్థితులు తెలుసుకోవాలని ఆయన ఆదేశించారు. పదవ తరగతి పరీక్షలలో తప్పిన వారిని వెంటనే సప్లిమెంటరీ పరీక్షలకు పంపించాలని, ఇందుకు మండల విద్యా శాఖ అధికారులు బాధ్యత వహిస్తారని ఆయన అన్నారు. పాఠశాల పరిస్థితులు మెరుగు కావాలని, విద్యా ప్రమాణాలు పెరగాలని, విద్యార్థులకు చక్కని ప్రేరణ కల్పించాలని ఆయన సూచించారు. విద్యలో ఉన్నత అర్హతలు గల ఉపాధ్యాయులు ఉన్నారని, పోటీ పరీక్షలలో విజయం సాధించి ఉద్యోగాలు పొందారని అదే స్ఫూర్తితో మంచి ప్రమాణాలు ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

**వయస్సుకు తగిన బరువు, పెరుగుదల ఉండాలి**

అంగన్వాడి కేంద్రాల్లో చదువుతున్న చిన్నారుల బరువు పెరుగుదల వయస్సు తగిన విధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఏ అంగన్వాడీ కేంద్రంలో అయితే నిర్దేశిత ప్రమాణాలకు అనుగుణంగా చిన్నారుల బరువు, పెరుగుదల ఉండదో అందుకు సూపర్వైజర్ లు బాధ్యత వహిస్తారని ఆయన స్పష్టం చేశారు. బాగా పనిచేయని సూపర్వైజర్లు ఉండాలా ?సస్పెండ్ చేయాలా ? అనేది తేల్చుకోవాలని ఆయన అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారం తీసుకుంటున్నప్పటికీ సరైన వృద్ధి లేనప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆయన ఆదేశించారు. సంబంధిత వైద్య అధికారులను సంప్రదించాలని అన్నారు. గుమ్మ, సీతంపేట ప్రాంతంలో నిర్దేశిత ప్రమాణాలకు తగిన విధంగా చిన్నారుల పెరుగుదల, బరువు కనిపించడం లేదని దీనిపై చర్యలు తప్పవని కలెక్టర్ పేర్కొన్నారు. అంగన్వాడి చిన్నారులను పాఠశాలలో చేర్పించుటకు అవసరమైన ఆధార్ కార్డు నమోదుకు 15 రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత సిబ్బంద ఆదేశించారు. బాల్య వివాహాలు జరగరాదని ఆయన అన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు మంజూరు చేసిన మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి కావాలని ఆయన ఆదేశించారు. పోషణ పక్వాడ కిట్లను పక్కాగా అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. రక్తహీనత రహిత జిల్లా లక్ష్యంగా పనిచేస్తున్నామని జిల్లా కలెక్టర్ పేర్కొంటూ రక్తహీనత కార్యాచరణ కమిటీల్లో అంగన్వాడీ సిబ్బంది పాల్గొనాలని ఆదేశించారు.

**2 నెలలో జనన ధృవీకరణ పత్రాలు జారీ**

శిశువు జన్మించిన రెండు నెలల్లో జనన ధ్రువీకరణ పత్రాలను సంబంధిత పంచాయతీ కార్యదర్శి జారీ చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఎక్కడైతే జనన ధ్రువీకరణ పత్రాలు జారీ కాదో, తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. సంబంధిత పంచాయతీ కార్యదర్శులు పై చర్యలు చేపడతామని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా అంగన్వాడీ నిర్వహణ కరపత్రాలను జిల్లా కలెక్టర్ విడుదల చేశారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ, సాధికారిత అధికారి డా. టి కనకదుర్గ, జిల్లా ఇంటర్మీడియట్ విద్యా అధికారి డి మంజుల వీణ, జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి ఎన్ కృష్ణ వేణి, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారి ఎం.డి.గయాజుద్దీన్, జిల్లా బిసి సంక్షేమ సాధికారిత అధికారి ఇ అప్పన్న, సమగ్ర శిక్ష ఏపీసి ఆర్ రాజేశ్వర రావు, సిడిపీఓలు, డిప్యూటీ విద్యా శాఖ అధికారులు, ఎం ఇ ఓ లు తదితరులు పాల్గొన్నారు.

## కూరగాయల దుకాణం ఊరు శివారులో - మాంసం చేపలు దుకాణం గ్రామం నడిబొడ్డున







**అధికారుల తీరుతో వారపు సంత వ్యాపారాలు లేవని గగ్గోలు పెడుతున్న స్థానిక వ్యాపారస్తులు.**

**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 15:-** చింతపల్లి మండల కేంద్రంలో ప్రతి బుధవారం జరుగుతున్న సంత కాయగూరలు అమ్ముకునే వ్యాపారస్తుల్ని గ్రామ శివారులో పెట్టడం కోస మెరుపు ఆరోగ్యాన్ని పంచే కూరగాయలు, ఆకుకూరల దుకాణాలు ఊరు శివారులో ఆరోగ్యాన్ని పాడుచేసి అనారోగ్యాన్ని వ్యాపింపజేసే మాంసం, చేపలు, మద్యం దుకాణాలు ఊరి మధ్యలో ఏర్పాటు చేసి అధికారులు ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న చింతపల్లి మండల కేంద్రంలో తరతరాలుగా బుధవారం వారపు సంత నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు, అదే క్రమంలో ప్లాస్టిక్ నియంత్రణకు అధికారులు చర్యలు చేపడుతుండడాన్ని ఈ ప్రాంతీయులు స్వాగతిస్తున్నప్పటికీ, వారపు సంతను గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడం శుభపరిణామమే అయినప్పటికీ, వారపు సంతను గ్రామానికి దూరంగా ఏర్పాటు చేయడం వలన ప్రజలంతా వారపు సంత ఏర్పాటుచేసిన చోటుకు చేరిపోతుండడం వలన గ్రామంలో ఉన్న వ్యాపారస్తులకు వ్యాపారాలు జరగని పరిస్థితి నెలకొంది. అయినప్పటికీ అనారోగ్యాన్ని కలిగించే చేపలు, మాంసం, మద్యం తదితర దుకాణాలు మాత్రం గ్రామం నడిబొడ్డున ఏర్పాటుచేసి ప్రజలకు వింత వింత రోగాలు సోకేందుకు కారకులు అవుతున్నారనే అపకీర్తిని మూటగట్టు కుంటున్నారు. ఇటువంటి వాటిపై ఉన్నత స్థాయి అధికారులు దృష్టి సారించి వారపు సంత మార్చిన చోటుకే చేపలు, మాంసం దుకాణాలు తరలించడంతో పాటు గ్రామం నడిబొడ్డున ఉన్న మద్యం దుకాణాలను గ్రామ శివార్లల ఇరువైపులా ఏర్పాటు చేయాలని గ్రామస్తులతో పాటు ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

# విద్యుత్ శాఖలో సమస్య పరిష్కారానికి చొరవ చూపని అధికారులు

- ప్రజా ప్రతినిదులు, పాత్రికేయులు లేవనెత్తిన సమస్యలనే పరిష్కరించని విద్యుత్ శాఖ అధికారులు.
- ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ ల సూచనలు బేఖాతరు
- అధికారి తీరుపై అసహనం వ్యక్తం చేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగులు



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 16:-** స్థానిక విద్యుత్ శాఖలో వింత పోకడలు చోటు చేసుకుంటున్నాయి. ప్రజా ప్రతినిధులు, పాత్రికేయులు లేవనెత్తిన సంవత్సరకు కూడా పరిష్కారం లభించడం లేదు. మండల ప్రజా ప్రతినిధులు (ఎంపీపీ, జడ్పిటిసి, సర్పంచ్ లు, ఎంపీటీసీలు), అన్ని శాఖల అధికారులు ఉన్న మండల సర్వసభ్య సమావేశాల సాక్షిగా అటు ప్రజాప్రతినిధులు, ఇటు పాత్రికేయులు గడచిన కొన్ని సర్వసభ్య సమావేశాలలో గ్రామంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యలను సంబంధిత శాఖ అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ సభ్యుల సాక్షిగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని ఆ రోజు ప్రకటించి మరుసటి రోజు నుంచి ఆ ఊసే మరుస్తున్న అధికారులపై సంబంధిత శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మండల స్థాయి ప్రజాప్రతినిధులతో పాటు, పాత్రికేయులు లేవనెత్తిన సమస్య పరిష్కరించాలని ఆ శాఖ కు చెందిన క్రింది స్థాయి ఉద్యోగులు చెబుతున్నప్పటికీ సంబంధిత శాఖ అధికారి మండల కేంద్రంలో ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి కృషి చేయకపోవడం విడ్డూరంగా ఉంది. ప్రమాద భరితంగా ఉన్న విద్యుత్ సమస్యలను పరిష్కరించని అధికారి తీరుపై ఆ శాఖకు చెందిన క్రింది స్థాయి ఉద్యోగుల సైతం అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించి మండలంలో నెలకొని ఉన్న విద్యుత్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపాలని ఈ ప్రాంతీయులు కోరుతున్నారు.

## బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే కఠిన చర్యలు

- సర్పంచ్ దురియా పుష్పలత



**చింతపల్లి పెన్ పవర్ ఏప్రిల్ 16 :-** చింతపల్లి మేజర్ పంచాయతీ పరిధిలో పరిశుభ్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇస్తున్నామని సర్పంచ్ దురియా పుష్పలత అన్నారు. ఎక్కడపడితే అక్కడ చెత్తను వేస్తే ఉపేక్షించేది లేదని,

ముత్యాలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని గ్రామ పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టిసారించామని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎక్కడపడితే అక్కడ చెత్తను పారవేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు బాధ్యతతో వ్యవహరించి, పంచాయతీ ఏర్పాటు చేసిన చెత్తకుండీలను తప్పనిసరిగా వినియోగించాలని సూచించారు. రహదారులకు ఇరువైపులా ఉన్న డ్రైనేజీలలో చెత్తను వేయరాదని, డ్రైనేజీలకు ఆనుకొని వ్యాపారం చేస్తున్న దుకాణదారులు ఈ విషయాన్ని ఖచ్చితంగా గమనించాలన్నారు. జాతర సందర్భంగా ఇతర ప్రాంతాల నుంచి వచ్చే తాత్కాలిక వ్యాపారులు కూడా తమ వ్యర్థాలను చెత్తకుండీల్లోనే వేయాలని, నిబంధనలు పాటించనివారిపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రతి వ్యాపారి తన దుకాణం వద్ద చెత్తబుట్టను ఏర్పాటు చేయడం తప్పనిసరని స్పష్టంచేశారు. నిర్లక్ష్యంగా చెత్తను పారేస్తే జరిమానాలు విధిస్తామని, అలాగే ఇష్టానుసారంగా చెత్త వేయడం గమనించినవారు వారి ఫోటోలు తీసి పంచాయతీకి సమాచారం అందిస్తే వారికి నగదు బహుమతి అందిస్తామని చెప్పారు. పండుగ సమయంలో గ్రామ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరు ప్రత్యేక శ్రద్ధ వహించి, స్వచ్ఛమైన చింతపల్లిగా మార్చేందుకు సహకరించాలని ఆమె పిలుపునిచ్చారు. వ్యాపారులు, ప్రజలు అందరూ తమ వంతు బాధ్యతగా చెత్తకుండీలను వినియోగించి, గ్రామ పరిశుభ్రతకు తోడ్పడాలని కోరారు.

## ఘనంగా చింతలూరు ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవం



**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**ఆలమూరు మండలంలోని చింతలూరు ఎంపీపీ పాఠశాల వార్షికోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖాధికారి 1 బి.అప్పాజీ హాజరై పాఠశాలలో వార్షిక పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్స్ బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్య వలన ఉత్తమ ఫలితాలు సాధ్యమని తెలిపారు. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు. విద్యార్థుల్లో స్ఫూర్తిని కలిగించేలా స్నాతకోత్సవం నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వుడత వెంకటేశ్వరరావు, ఉపాధ్యాయులు వాసా నాగ వీర దుర్గాప్రసాద్, సిఆర్ఎంటి అపర్ణ పాల్గొన్నారు.

# విజయనగరం 1వ పట్టణ కేసుకు ఎబిసిడి అవార్డు

- రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా ఎ.బి.సి.డి. అవార్డు గ్రహీతలు జిల్లా పోలీసులు
- విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్,
- డిజిటల్ అరెస్టు కేసును చేధించి, నిందితులను అరెస్టు చేసి
- కేసు చేధనలో క్రియాశీలకంగా పని చేసిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్
- పోలీసు అధికారులు,సిబ్బందిని అభినందించి న రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా,

**క్రైమ్ బ్యూరో, పెన్ పవర్, విజయనగరం, ఏప్రిల్ 16 :రాష్ట్రంలో వివిధ జిల్లా పోలీసులు మూడు మా సాల్లో చేధించిన కేసుల దర్యాప్తును పరిశీలించి, వాటిలో ఉత్తమంగాదర్యాప్తు చేసిన కేసులకు ఇచ్చే ఎ.బి.సి.డి. అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్ అవార్డులలో విజయనగరం జిల్లా పోలీసులకు మూడవ స్థానం లభించినట్లుగా జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఏప్రిల్ 16న తెలిపారు.**
ఈ సందర్భంగా రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మాట్లాడుతూ - డిజిటల్ అరెస్టు కేసును చేధించుటలోవిజయనగరం జిల్లా పోలీసులు చక్కని ప్రతిభ కనబర్చారన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజలకు డిజిటల్ అరెస్టు
మరియు ఇతర సైబరు నేరాలు గురించి అవగాహన కల్పించాలన్నారు. టెలిగ్రాం యాప్ ద్వారా ప్రజలను మభ్య పెడుతూ,ఎక్కువగా మోసాలకు పాల్పడుతున్నారని, అటువంటి టెలిగ్రాం గ్రూపులపై ప్రత్యేకంగా నిఘా పెట్టాలని, ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను రాష్ట్ర డిజిపి ఆదేశించారు. కేసుల దర్యాప్తులో డిజిటల్ అరెస్టు అన్నది లేదని, ఎవరైనా ఈ తరహా నేరాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని రాష్ట్ర డిజిపి హెచ్చరించారు. కొంతమంది వ్యక్తులు కమీషన్లకు ఆశ పడి టెలిగ్రామ్ గ్రూపుల ద్వారా సైబర్ మోసాలకు పాల్పతున్నారని, వారిపై సాంకేతిక ఆధారంగా నిఘా పెట్టాలని, వారిపై కఠిన చర్యలు చేపట్టాల ని అధికారులను ఆదేశించారు.ప్రతీ మూడు మాసాలకు ఒకసారి వివిధ జిల్లా పోలీసులు చేపట్టిన దర్యాప్తు, చేధించిన కేసుల్లో ఉత్తమం గా ఎంపిక చేసిన కేసులకు "అవార్డు ఫర్ బెస్ట్ ఇన్ క్రైం డిటెక్షన్" అవార్డుకు ఎంపిక చేసి, రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేస్తారు. 2024సం. నాలుగవ క్వార్టరుకు వివిధ జిల్లాల కేసుల దర్యాప్తును పరిశీలించి, విజయ నగరం జిల్లా వన్ టౌన్ పోలీసులు చేధించిన డిజిటల్ అరెస్టు కేసుకు ఎబిసిడి అవార్డుల్లో మూడవ స్థానం లభించిందన్నారు. ఈ కేసులో
క్రియాశీలకంగా పని చేసిన వన్ టౌన్ ఇన్స్పెక్ట రు, ఎస్ఐ వి.ఎల్.ప్రసన్న కుమార్, కానిస్టేబులు వై.రామరాజు లతోపాటు కేసు దర్యాప్తులో ఎప్ప టికప్పుడు దిశా నిర్ధేశం చేసి, ఆయా రాష్ట్రాల పోలీసుల సహాయ, సహకారాలు లభించే విధంగా చర్యలు చేపట్టిన జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ కు రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా చేతుల మీదుగా ఎబిసిడి అవార్డు, ప్రశంసా పత్రం అందుకున్నారు. ఎబిసిడి అవార్డు అందు కున్న జిల్లా ఎస్పీ వకుల్ జిందల్, వన్ టౌన్ ఇన్స్పెక్టరు ఎస్.శ్రీనివాస్, ఎస్ఐ వి.ఎల్.ప్రసన్న కుమార్, కానిస్టేబులు వై.రామరాజు లను రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మరియు ఇతర పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.
ఈ కేసులో ఫిర్యాది సకాలంలో పోలీసులను ఆశ్రయించడం, నేషల్ సైబరు క్రైం పోర్టల్ ఫిర్యాదు చేయడం వలన నిందితుల ఖాతాల్లోని రూ. 22 లక్షలను ఫ్రీజ్ చేయడం జరిగిందన్నారు. ఈ కేసులో ప్రధాన నిందితులు జమ్ము కాశ్మీర్కు చెందిన ఎ-1 ముమిన్ తారిక్ భట్ ను అరెస్టు చేసామన్నారు. ఎ-1 ముమిన్ తారిక్ భట్ ఇచ్చిన సమాచారంతో వన్ టౌన్ ఇన్స్పెక్టరు ఎస్.శ్రీనివాస్ మరియు ఇతర పోలీసు బృందం మహారాష్ట్ర వెళ్ళి, డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించిం దనట్లుగా జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ ముఠా టెలిగ్రాం యాప్ ద్వారా గ్రూపుగా ఏర్పడి, దేశ వ్యాప్తంగా ఇదే తరహాలో డిజిటల్ అరెస్టు పేరుతో మోసాలకు పాల్పడుతూ, పెద్ద మొత్తం లో డబ్బులను దోచుకుంటున్నారన్నారు. ఎ-2 ఖసిడ్జి చంద్రకాంత్ సుతార్ (24 సం.లు), ఎ-3 క్లెవిన్ గ్లెన్ బ్రిట్టో (21 సం.లు) ఎ-4 నితిన్ నంద లాల్ సరోజ్ (23 సం.లు), ఎ-5 సైఫ్ తలమీ దమంద్ (31 సం.లు) అనే మహారాష్ట్రలోని ముంబయి, పూణేకు చెందిన నలుగురు నింది తులను అరెస్టు చేసారన్నారు. నిందితుల వద్ద నుండి రూ.10 లక్షల నగదు, రూ.9.20 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఆరు మొబైల్ ఫోన్లును సీజ్ చేసామని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ అధికారులకు పవర్ పాయింట్ ప్రెజెంటేషను ద్వారా వివరించారు.ఎబిసిడి అవార్డు ల్లో వెస్ట్ గోదావరి పోలీసులకు ప్రథమ బహుమ తి, సత్యసాయి జిల్లా పోలీసులకు ద్వితియ
బహుమతి, విజయనగరం జిల్లా పోలీసులకు తృతీయ బహుమతి, గుంటూరు జిల్లా పోలీసు లకు కన్సోలేషను బహుమతి లభించాయి. మంగళగిరిలోని రాష్ట్ర డిజిపి కార్యాలయంలో నిర్వహించిన అవార్డు ప్రదానోత్సవ కార్యక్రమం లో సిఐడి డిజి రవిశంకర్ అయ్యన్నార్, ఇంటి లిజెన్సు అడిషనల్ డిజి మహేష్ చంద్ర లడ్డా, మధుసూధన రెడ్డి, ఐజి కే.శ్రీకాంత్, ఆకే రవికృ ష్ణ, హరికృష్ణ, రవి శంకర్, పలువురు ఉన్నతాధి కారులు పాల్గొన్నారు.




## నూకాలమ్మ హుండీ ఆదాయం రూ.11.81 లక్షలు



**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** మండల పరిధిలోని కాండ్రకోట గ్రామంలో కొలువై ఉన్న నూకాలమ్మ అమ్మ వారి హుండీల ఆదాయాన్ని దేవాదాయ ధర్మాదాయ అధికారుల సమక్షంలో సోమవారం లెక్కించినట్లు నూకాలమ్మ దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఆర్. సౌజన్య తెలిపారు. 34 రోజులకుగాను రూ.11,81,458 ఆదాయం సమకూరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ అధికారులు కె. సోమరాజు, కె.వి.వి. వేణుగోపాల్, డి. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలపై 'ఉపాధి' ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళన

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ఉద్యోగ భద్రత కల్పించాలని, కనీస వేతనం, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు బుధవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టం అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పనులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, విద్యార్హతలు, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ అవకాశాలు, అలాగే మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఎఫ్టిఇ అమలు చేస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు. అనంతరం ఉపాధి హామీ కార్యాలయ ఏపీవో డి. సుధీర్ కు



వినతి పత్రం అందజేశారు.

## రైతులకు వరి కోతల్లో ఇబ్బంది రాకుండా చూడాలి ఎంపిడిఓ



**అల్లవరం, పెన్ పవర్, ఏప్రిల్ 16:** స్థానిక ఎంపిడిఓ కార్యాలయం లో బుధవారం ఉపాధి హామీ పథకం సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఎంపిడిఓ బి కృష్ణ మోహన్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ బి.కృష్ణ మోహన్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో వరి కోతలు ప్రారంభం అయినందున గ్రామాల్లో రైతులకు కూలీల కొరత లేకుండా ఫీల్డ్ అసిస్టెంట్ లు పనులు ప్రణాళిక చేయాలని ఎక్కడా రైతులకు ఇబ్బంది కలగకుండా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.
ఈ సమావేశంలో ఎంపిడిఓ బి కృష్ణ మోహన్, ఏ పి ఓ రాజా మణి, సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులు ధర్నా




**తాడేపల్లిగూడెం , పెన్ పవర్, ఏప్రిల్ 16:** సమస్యలు పరిష్కరించాలని కోరుతూ బుధవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ ధర్నా నుద్దేశించి మునిసిపల్ వర్కర్స్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధనాల వెంకట్రావు మాట్లాడుతూ మున్సిపాలిటీ లో ఏళ్ళ తరబడి సేవలు అందించి మరణించిన, అనారోగ్యం పాలైన వారి స్థానం లో వారి బిడ్డలకు ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలన్నారు. కాంటాక్ట్ కార్మికుల రిటైర్ మెంట్ వయస్సు 62 సంవత్సరాలు ఉండాలని డిమాండ్ చేశారు. క్లాప్ ఆటో కార్మికులకు జీతాల బకాయిలు చెల్లించాలన్నారు. ఇంజినీరింగ్ కార్మికులకు జిఓ నెంబర్ 36 ప్రకారం జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేసారు. కార్మికులకు సరిపడ గా పనిముట్లు ఇవ్వాలన్నారు. పి ఎఫ్, ఈ ఎస్ ఐ బకాయిలు చెల్లించాల న్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు కొడమంచిలి బాబు, తాడికొండ జయరాం, తదితరులు పాల్గొన్నారు.

## నవభారత్ మౌలిక సామాగ్రి పంపిణీ



**జీలుగుమిల్లి, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**జీలుగుమిల్లి ప్రభుత్వాసుపత్రికి జంగారెడ్డిగూడెం నవభారత్ పామాయిల్ (ఏఎస్ చౌదరి ఫౌండేషన్ సిఎస్ఆర్ యాక్టివిటీ-ఎన్ బి ఎల్ ) ఫ్యాక్టరీ మౌలిక సామాగ్రి అందించి తన సేవా గుణాన్ని చాటుకుంది. బుధవారం నవభారత పామాయిల్ ఫ్యాక్టరీ పి ఆర్ ఓ ఏవి రాఘవరావు రూ. 5.00 లక్షలు విలువైన (కంప్యూటర్, ఏసి, బీరువాలు, కుర్చీలు, ఫ్యాన్లు) అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ గాయత్రి మాట్లాడుతూ ఆసుపత్రికి రోగుల సౌకర్యార్థం ఉచితంగా సామాగ్రి అందజేయడం పట్ల పామాయిల్ ఫ్యాక్టరీ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఫ్యాక్టరీ పిఆర్వో ఏవి రాఘవరావు మాట్లాడుతూ ఎస్ ఎస్ చౌదరి ఫౌండేషన్ పోలవరం నియోజకవర్గంలో రూ 45.00 లక్షల రూపాయలు విలువైన సామాగ్రిని ప్రభుత్వ ఆసుపత్రులకు అందించిన తెలిపారు. జీలుగుమిల్లి ప్రభుత్వ ఆసుపత్రికి గత సంవత్సరం కూడ రూ. 5.5 విలువైన సామాగ్రిని అందించినట్లు తెలిపారు. నవభారత్ పామాయిల్ యాజమాన్యం రైతుల సంక్షేమమే కాకుండా సేవా కార్యక్రమాల్లో కూడా ముందుంటుందని అన్నారు. అదేవిధంగా ఈ సమావేశంలో పామాయిల్ రైతులు తమ దృష్టికి తీసుకొచ్చిన అన్ని సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు పి రామకృష్ణ( ఏబీఎన్) రైతులు చాత్రాతి ప్రసాద్, కొండపల్లి ప్రసాద్, ఆసుపత్రి సిబ్బంది మంగ, ప్రసాదు పాల్గొన్నారు.

# ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

**పెద్దాపురం, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** ఉపాధి హామీ చట్టం అమలులో కీలకంగా వ్యవహరిస్తున్న తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఫీల్డ్ అసిస్టెంట్లు డిమాండ్ చేశారు. ఈ మేరకు పెద్దాపురం ఎంపీడీవో కార్యాలయ ఏవో ఎం. సత్యనారాయణమూర్తికి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కేంద్ర ప్రభుత్వం గుర్తించిన పనులను మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని, విద్యార్హతలు, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు ప్రమోషన్ అవకాశాలు, అలాగే మండల స్థాయిలో బదిలీ సౌకర్యం కల్పించాలని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లు అందరికీ ఎఫ్టిఇ అమలు చేస్తూ ప్రమాదవశాత్తూ మరణించిన వారికి రూ.10 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలన్నారు.

# వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడానికి సమన్వయంతో పనిచేయాలి



జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16** :వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాడానికి అధికారులు సమన్వయంతో పని చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకట్రావు అన్నారు.బుధవారం కలెక్టరేట్ లో అడల్ట్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో అండర్‌స్టాండింగ్ ఆఫ్ లైఫ్ లాంగ్ లర్నింగ్ ఫర్ ఆల్ ఇన్ సొసైటీ (ఉల్లాస్ )పథకంపై జిల్లా రెవెన్యూ అధికారి వెంకటరావు అధ్యక్షతన జిల్లాస్థాయి సమన్వయ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ నిరక్షరాస్యులైన వయోజనులందరిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాంలో భాగంగా ఉల్లాస్ పథకాన్ని రూపొందించిందన్నారు. దేశంలో100 శాతం అక్షరాస్యతను సాధించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో ఉల్లాస్ పథకాన్ని అమలు చేస్తున్నాయని తెలిపారు. 15 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసు ఉండి చదువు ఆపేసిన లేదా చదువుకొని పెద్దలను గుర్తించి అక్షరాస్యతను అందించి వారికి ప్రాథమిక విద్య, డిజిటల్ విద్య, మరియు ఆర్థిక విద్యను వాలంటీర్ టీచర్ ద్వారా అందించడమే ఉల్లాస్ పథక లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో గ్రామీణ ప్రాంతాలలోని నిరక్షరాస్యులను గుర్తించడానికి జిల్లాలోని 7 మున్సిపాలిటీలు, 20 మండలాలలో 26014 మంది నిరక్షరాస్యులను గుర్తించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ముఖ్యంగా స్వయం సహాయక సంఘాల మహిళలు, అంగన్వాడి ఆయాలు, హెల్పర్స్, ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేసే నైట్ వాచ్ మన్ లు,తదితరులపై దృష్టి సాధించాలని అధికారులకు సూచించారు. ఈనెల 24 వరకు డిఆర్డిఏ /మెప్మా క్లస్టర్ కోఆర్డినేటర్, విలేజ్ ఆర్గనైజేషన్/రిసోర్స్ పర్సన్ ఆధ్వర్యంలో నిరక్షరాస్యుల సర్వే చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. డీఆర్డీఏ, జిల్లా విద్యాశాఖ, ఐసిడిఎస్, గ్రామీణ, వార్డు సచివాలయ సిబ్బందిని, సమన్వయ సహకారంతో పనిచేయాలని సూచించారు. ఈ పథకం ద్వారా గుర్తించబడిన నిరక్షరాస్యులను వచ్చేనెల మే 5వ తేదీ నుంచి సెప్టెంబరు 18 వ తేదీ వరకు ప్రాథమిక అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రం, జీవన నైపుణ్యాలు, వృత్తి నైపుణ్యాలు, ప్రాథమిక విద్య, నిరంతర విద్య వంటి అంశాలపై శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకంగా ఆర్థిక, డిజిటల్, క్రియాత్మక అక్షరాస్యతకు సంబంధించిన అంశాలపై శిక్షణ ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణా తరగతులు ఎంపిక చేసిన అంగన్వాడీ కేంద్రాలు కమ్యూనిటీ కేంద్రాలలో ఆరు నెలల పాటు సాయంత్రం వేళల్లో నిర్వహించబడతాయని తెలిపారు.

శిక్షణా తరగతులు పూర్తి చేసుకున్న వారికి ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో అసెస్మెంట్ టెస్ట్ నిర్వహించి అందులో ఉత్తీర్ణత సాధించిన వారికి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూల్ ద్వారా సర్టిఫికెట్స్ లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమం కోసం ఈ నెల 25వ తేదీన జరగనున్న స్టేట్ లెవెల్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ కు సెర్ప్ నుంచి ఇద్దరు రిసోర్స్ పర్సన్స్ , మెప్మా నుండి ఇద్దరు రిసోర్స్ పర్సన్ నుఎంపిక చేస్తామన్నారు. అలాగే విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లకు, క్లస్టర్ కోఆర్డినేటర్లకు, సెర్ప్ సూపర్వైజర్లకు, ఏపిఎంలకు , నప్ప నుండి ఆర్పి లకు ఈ నెల 29వ తేదీన జిల్లా స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను, మే రెండో తేదీన మండల/ మున్సిపల్ స్థాయి ట్రైనింగ్ ప్రోగ్రామ్ ను నిర్వహిస్తామని తెలిపారు.ఈ పథకానికి సంబంధించి జిల్లా స్థాయి కమిటీలో చైర్మన్ గా జిల్లా కలెక్టర్ వ్యవహరించనున్నారని, మెంబర్ కన్వీనర్ గా డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ అడల్ట్ ఎడ్యుకేషన్, సభ్యులుగా డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఉమెన్ వెల్ఫేర్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్,డిపిఓ, డిస్టిక్ ఎడ్యుకేషన్ ఆఫీసర్, డీపీఆర్ఓ, జిఎస్ డబ్ల్యూ ఎస్ నోడల్ అధికారులు సభ్యులుగా ఉంటారని తెలిపారు. అలాగే మండల స్థాయిలో కూడా ఎంపీడీవో చైర్మన్ గా, ఇతర సభ్యులు ఉంటారని పేర్కొన్నారు

సమావేశంలో అడల్ట్ ఎడ్యుకేషన్ జిల్లా నోడల్ అధికారి వెంకటేశ్వరరావు రెడ్డి, డిపిఓ వి. రవికుమార్, సమాచార పౌర సంబంధాల శాఖ డిప్యూటీ డైరెక్టర్ డి.నాగార్జున, ఐసిడిఎస్ పీడి కె. విజయ కుమారి, డిఆర్డీఏ ఏపిడి వి జిలానీ,జిల్లా పరిషత్ కార్యాలయం ఏవో ఎం.బుజ్జిబాబు, డీఈఓ కార్యాలయం నుండి ఏడి శ్రీరాం మెప్మా కార్యాలయం నుండి శైలజ,అనంతలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రత

- జిల్లా కలెక్టర్ షణ్మోహన్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16** :ఈవీఎం, వీవీప్యాట్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల) లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్..రెవెన్యూ, ఎన్నికల శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను తనిఖీ చేసి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆదేశాలమేరకు ప్రతి నెల ఈవీఎం, వీవీప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల లకు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.మల్లి బాబు, కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ.జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ఎం.జగన్నాథం ఇతర ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుగ్గన లోని సేవాగుణమే తనకు అభిమానిగా మార్చింది

- జనసేన పార్టీ సీనియర్ నాయకులు ఆకుల శ్రీనివాస్



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16** :జనసేన పార్టీ సీనియర్ నాయకులు దుగ్గన బాబ్జి జన్మదిన వేడుకలు స్థానిక సూర్య కళామందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో సుమారు 500 మంది పైగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా 39 వ డివిజన్ జనసేన పార్టీ ఇంచార్జ్ ఆకుల శ్రీనివాస్ రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నా అని పిలవగానే నేనున్నానంటూ అభయహస్తమిస్తూ ఆపదలో ఆదుకునే సేవా భావం కలిగిన వ్యక్తి దుగ్గన నాగరాజు (బాబ్జి) అని పేర్కొన్నారు. ఆయనలో ఉన్న సహాయం చేసే ధైర్యం చెప్పి అండగా నిలిచే గుణమే తనను దుగ్గనకు దగ్గర చేసి అభిమానిగా మారేలా చేసిందని ఆకుల శ్రీనివాస్ పేర్కొన్నారు. ఆయన ఇటువంటి జన్మదిన వేడుకలు మరిన్ని జరుపుకోవాలని జనసేన పార్టీలో ఆయనకు త్వరలోనే సముచిత స్థానం పార్టీ కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.దుగ్గన బాబ్జిలా ముందుండి నడిపించే నాయకత్వం జనసేన పార్టీకి ఎంతో అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన అన్నారు. జన్మదిన వేడుకల రోజున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందించదగ్గ విషయమని అన్నారు. జన్మదిన వేడుకలలో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ప్రజలకు నిస్వార్థంగా సేవచేసే జనసేన పార్టీ అధినేత డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపుమేరకు ఇటువంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం పార్టీ పట్ల పవన్ పట్ల ఉన్న అభిమానం విధేయత కారణమని అన్నారు.పవన్ కళ్యాణ్ పిలుపుకు విలువనిచ్చి విధేయత చూపే నాయకులు ఉండడం ఆయన బాటలో ఆయన ఆదేశానుసారంగా జనసేన పార్టీ క్యాడర్ ముందుకు వెళ్లడం సంతోషించదగ్గ అభినందించదగ్గ విషయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చిట్ల కిరణ్ బండి సుజాత, జాహ్నవి, జన సైనికులు, వీర మహిళలు,దుగ్గన బాబ్జి అభిమానులు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు కు మార్జిన్ లేక ఇబ్బంది పడుతున్న ములగలంపాడు గ్రామ ప్రజలు





**లింగపాలెం, పెన్ పవర్, ఏప్రిల్:16**:ఏలూరు జిల్లా లింగపాలెం మండలం లింగపాలెం లో ఏర్పాటుచేసిన ప్రజా సమస్యల వేదిక లో చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ కు ములగలంపాడు గ్రామం మాలపల్లి కి వెళ్లే ప్రధాన సిసి రోడ్డు మార్జిన్ లేక ట్రాక్టర్లు వచ్చినప్పుడు టూ వీలర్ వాహనదారులు ఇబ్బంది కి గురవుతున్నారు,గేదెలు కూడా అదే మార్గంలో వెళ్లడంతో తప్పించడంలో పిల్లలు పెద్దలు ఐదు సంవత్సరాల నుండి తీవ్ర ఇబ్బందులు పడవలసి వస్తుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొంతమందికి పడి దెబ్బలు తగిలిన వారు కూడా ఉన్నారని సరిపల్లి పెద్దిరాజు వివరించడం జరిగినది.

## పిల్లలకు పోషకాహారం అందించాలి




**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, ఏప్రిల్ 16:** ఆరోగ్యవంతమైన భావి పౌరులకోసం పోషకాహారం పై అవగాహన కలిగి ఉండాలని శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు.

స్థానిక వీకర్స్ కాలనీలో బుధవారం జరిగిన పోషకాహార పక్షోత్సవాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోషన్ పక్వాడ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ మాతా శిశు సంరక్షణలో పోషకాలు కలిగిన ఆహారం అందిం చటం అత్యంత ముఖ్యమన్నారు. ఒక మహిళ ఆరోగ్య వంతమైన శిశువుకు జన్మ నిచ్చి రెండు సంవత్సరాలపాటు పోషకా హారంపై శ్రద్ధ వహిస్తే ఆ పిల్లల భవిష్యత్ ఎంతో బాగుంటుం దన్నారు. ఈ కార్యక్రమం లో జనసేన పట్టణ అధ్యక్షులు వర్తనపల్లి కాశీ, పెంటపాడు మండల అధ్యక్షులు పుల్లా బాబీ,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ పాలూరి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి బాట పట్టిన దెందులూరు నియోజకవర్గం



**దెందులూరు, పెన్ పవర్, ఏప్రిల్:16**:ఏలూరు జిల్లా దెందులూరు ఎమ్మెల్యేగా చింతమనేని రాకతో - ఐదు ఏళ్ల తర్వాత తిరిగి అభివృద్ధి బాట పట్టిన దెందులూరు నియోజకవర్గం, దెందులూరు నియోజకవర్గంలోని రోడ్లకు మహర్దశ - శరవేగంగా సాగుతున్న గ్రామాల్లో రోడ్ల నిర్మాణ పనులు దెందులూరు మండలం సోమవరపాడు గ్రామంలో రూ.74 లక్షల రూపాయల యన్ ఆర్ ఈ జి యస్ నిధులతో నిర్మించిన రోడ్డును ఏలూరు ఎంపీ శ్రీ పుట్టా మహేష్ కుమార్ తో కలిసి ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ పెదవేగి మండలం గోపన్నపాలెం నుంచి రామసింగారం గ్రామం వరకు రూ.మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన రోడ్ల అభివృద్ధి పనులకు ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్ తో కలిసి శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించిన దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ సోమవరపాడు వద్ద స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి భారీ గజమాలను వేసి నివాళులర్పించిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్, దెందులూరు ఎమ్మెల్యే శ్రీ చింతమనేని ప్రభాకర్ స్థానిక కూటమి నాయకులు నియోజకవర్గ పర్యటనలో భాగంగా దెందులూరు విచ్చేసిన ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ గారికి, దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కి టీడీపీ దెందులూరు మండల పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) ఆధ్వర్యంలో పూల జల్లులతో, మహిళల మంగళహారతులతో స్థానిక కూటమి నాయకులు, గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు,ఈ సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ఏలూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో అద్వాన స్థితిలో ఉన్న రోడ్లను పటిష్టపరిచేందుకు అవసరమైన కేంద్ర నిధులను సాధించి ఏలూరు పార్లమెంటు పరిధిలో ఉన్న అసెంబ్లీ నియోజకవర్గాలలో రోడ్ల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్నామని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ తెలిపారు, దెందులూరు నియోజకవర్గం చింతమనేని ప్రభాకర్ హయాంలో తిరిగి అభివృద్ధి పథంలో పయనించడం ఎంతో అభినందనీయమని , అభివృద్ధి అంటేనే కేరాఫ్ అడ్రస్ గా చింతమనేని ప్రభాకర్ నిలుస్తున్నారు అని ఎంపీ పుట్ట మహేష్ యాదవ్ తెలిపారు,అదేవిధంగా నియోజకవర్గాల్లోని ఇతర సమస్యలను సైతం ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించుకుంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నామని ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ తెలిపారు

దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ,గత ఐదేళ్ల వైసిపి అస్తవ్యస్త పాలనలో గ్రామాల్లోని రోడ్లన్నీ కూడా ఎంతో అధ్వాన స్థితికి చేరుకొని, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పాలయ్యారని అన్నారు. కూటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అధ్వాన స్థితిలో ఉన్న రోడ్లపై గుంతలను పూడ్చే కార్యక్రమాలను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి ప్రజల ఇక్కట్లను తీర్చడంలో భాగమైంది అన్నారు, అదేవిధంగా దెందులూరు నియోజకవర్గ పరిధిలో గత ఐదేళ్ల వైసిపి అసమర్థ పాలనలో అసంపూర్తిగా నిలిచిపోయిన పలు రోడ్లను పూర్తి చేయడమే కాకుండా, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ యాదవ్ సహకారంతో దెందులూరు నియోజకవర్గంలోనీ గ్రామాల్లో అవసరమైన బీటీ రోడ్లు, సిమెంట్ రోడ్లు నిర్మాణం కూడా చేపట్టడం జరిగిందని, ఈ రోడ్ల నిర్మాణ పనులు, అభివృద్ధి పనులు నియోజకవర్గంలో ముమ్మరంగా సాగుతున్నాయని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. వీటిలో భాగంగానే సోమవరపాడు గ్రామంలో రూ.74 లక్షల రూపాయల వెచ్చించి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మించిన రోడ్డును ఈరోజు ఎంపీ గారితో కలిసి ప్రారంభించడం జరిగిందని, అదేవిధంగా గోపన్నపాలెం నుంచి రామసింగవరం వరకు అద్వానంగా ఉన్న రోడ్లను పటిష్టపరిచేందుకు మూడు కోట్ల రూపాయల నిధులతో రోడ్ల అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సత్వరమే ఈ పనులు కూడా పూర్తి చేసెల చర్యలు చేపట్టినట్టు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీల అధ్యక్షులు, సీనియర్ నాయకులు, క్లస్టర్ ఇంచార్జీలు, కూటమి నాయకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు , ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేసిన ముదునూరి




**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 16 :** డా.బి.ఆర్.అంబేద్కర్ జయంతి సందర్భంగా జై భీమ్ యూత్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొన్న మురళిరాజు. మండలంలోని ధర్మవరం గ్రామంలో

భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. టోర్నీలో 26 జట్లు పోటీపడగా మొదటి విజేతగా నిలిచిన సామర్లకోట జట్టును అభినందించి మొదటి బహుమతిగా గోల్డ్ మెడల్, షీల్డ్, మరియు 15000 రూపాయలు చెక్కు ను ఎం.ఎం.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ %ు% ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులు ముదునూరి మురళీకృష్ణం రాజు చేతుల మీదుగా అందజేశారు. రెండవ బహుమతి ఏలేశ్వరం టీమ్ కి 10,000 రూపాయలు సర్పంచ్ బెంతుకుర్తి సుశీల అబ్బాయి చేతుల మీదుగా, మూడవ బహుమతి ధర్మవరం టీమ్ కి 5000 రూపాయలు వూభా కృపావరం చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా




మురళిరాజు మాట్లాడుతూ యువత క్రీడా రంగాల్లో ఉత్తీర్ణత సాధించాలని, మన క్రీడలు ఉన్నత స్థాయికి తీసుకెళ్తూ యువత కూడా ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షిస్తూ, ఈ కార్యక్రమంలో పాల్గొన్నందుకు ఎంత సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కోలా తాతబాబు, బొల్లు నాగేశ్వరరావు , పోకనాటి వెంకటేశ్వరరావు , జువ్వల దొరబాబు ,యాళ్ల యేసు , జువ్వల ముసలయ్య , దడాల అప్పన్నబాబు , వెంటిపల్లి చంద్రశేఖర్ , తోట భాస్కర్ , రాపా గుర్రాజు , ఇంటి వీర్రాజు , అంబటి గణేష్ , జువ్వల రవి , గుడాల కన్నా, బైరా శ్రీనివాసు , దారా నవీన్ , దడాల సతీష్ , సిద్ధాంతపు రాజశేఖర్, బోరా రాజా ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రుటిలో తప్పిన పెను ప్రమాదం బ్రేక్ ఫెయిల్ ఐనా విశ్వతేజ స్కూల్ బస్సు




**కామవరపుకోట, పెన్ పవర్, ఏప్రిల్:16**:ఏలూరు జిల్లాకామవరపుకోట లో వున్న విశ్వతేజ స్కూల్ బస్సు తెడ్లం శివారు లో బోల్తా డ్రైవర్ తప్పిధం తో స్కూల్ బస్సు బోల్తా ఈ డ్రైవర్ పైన ఇంతకు ముందు కంప్లైంట్ ఇచ్చిన చర్యలు తీసుకోని యాజమాన్యం కామవరపుకోట నుండి చింతలపూడి రోడ్డు లో వెళ్లే స్కూల్ బస్సుల వేగానకి హద్దు అదుపు లేదు ఫిట్ నెస్ సరిగ్గ లేని స్కూల్ బస్సు లు నడుపుతున్న స్కూల్ యాజమాన్యం పైన అధికారులు చర్యలు తీసుకోవాలి అంటున్న విద్యార్థులు తల్లి తండ్రులు

ఈరోజు బోల్తా పడిన బస్సు స్టీరింగ్ ఉదయం స్కూల్ నుండి బయలుదేరినప్పుడే పని చేయలేదు అని సమాచారం ప్రమాదం జరిగినప్పుడు దాదాపుగా ఇరవై మంది విద్యార్థులు ఉన్నట్లు సమాచారం స్వల్ప గాయలతో బయటపడిన బస్సు లో వున్న ఇరవై మంది విద్యార్థులు పిల్లలు ఫీజు లు ప్రతీ సంవత్సరం పెంచినట్లు స్కూల్ బస్సు ల నాణ్యత కూడా పెంచాలి అంటున్న స్థానికులు కామవరపుకోట, చింతలపూడి రోడ్డు లో వెళ్తున్న స్కూల్ బస్సు లను నెలకి ఒకసారి అయినా చెక్ చేయాలనీ అంటున్న ప్రజలు.

## ప్రజాసేవ చేయడం కోసంమే రాజకీయాల్లోకి వచ్చా

- రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల
- కళ్యాణ మండపానికి 2 లక్షలు విరాళం ప్రకటన



**గోకవరం, పెన్ పవర్,ఏప్రిల్ 16:** ప్రజలకు సేవ చేయడం కోసమే రాజకీయాల్లోకి వచ్చానని, సొంత డబ్బులు ఖర్చు పెట్టి ప్రజలకు సేవ చేస్తున్నానని, విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకుడు కంబాల శ్రీనివాసరావు అన్నారు.బుధవారం ఆయన గోకవరం మండలం అచ్చుతాపురం గ్రామంలోని రామాలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలో సీతారాములువారిని దర్శించుకున్నారు. అన్న సమారాధన కార్యక్రమానికి 5 వేల రూపాయలు విరాళం అందజేశారు. అనంతరం కొరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలోని గౌరీ సెంటర్ రామాలయం వద్ద బుధవారం నిర్వహించిన భారీ అన్న సమారాధన కార్యక్రమంలో కంబాల శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని, తీర్థప్రసాదాలు స్వీకరించి, భక్తులకు అన్న ప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ శ్రీరంగపట్నం తన సొంత కుటుంబం లాంటిదన్నారు. ఈ గ్రామంలో ఆలయాల అభివృద్ధికి సుమారు 15 లక్షలు రూపాయలు విరాళాలు ఇవ్వడం జరిగిందన్నారు. గౌరీ సెంటర్లోని కళ్యాణమండపం పై భాగం రేకుల షెడ్ నిర్మించడానికి సుమారు 4 లక్షల రూపాయలు ఖర్చవుతుందని, ఇందుకు సహకరించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావు కోరారు. స్పందించిన ఆయన మొదటి విడతగా రెండు లక్షల రూపాయలను విరాళంగా ప్రకటించారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, గ్రామస్తులు కంబాల శ్రీనివాసరావుకి కృతజ్ఞతలు తెలిపి, ఘనంగా పూలమాలతో సత్కరించారు. ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పసల గణేష్, నాగ రమేష్, వీరాంజలి పచ్చారి నరసింహమూర్తి , కరణం కోటేశ్వరరావు, అచ్యుతాపురం శ్రీరంగపట్నం, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

## ప్రజల చేతిలోనే ప్రభుత్వం



**జీలుగుమిల్లి ,పెన్ పవర్ ,ఏప్రిల్ 16 :** ప్రజల చేతిలో ప్రభుత్వం, ప్రజల చేతిలో పాలన, ఇది ప్రజా ప్రభుత్వం అని నిరూపించిన ఘనత కూటమి ప్రభుత్వాన్ని దేనిని పోలవరం ఎమ్మెల్యే చిరి బాలరాజు అన్నారు. బుధవారం బర్రింకలపాడు క్యాంప్ కార్యాలయంలో మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఆంధ్రప్రదేశ్లో మనమిత్ర వాట్సప్ గవర్నర్స్ ద్వారా మనకు కావలసిన ప్రభుత్వ సేవలను పొందవచ్చని సూచించారు .పొలం అడంగల్, కులం ,డేట్ అఫ్ బర్త్, ఇతర సర్టిఫికెట్లు కావాలంటే 955 23 00 00 9 నంబర్ నీ సేవ్ చేసుకొని హాయ్ అని మెసేజ్ చేయాలని అన్నారు. మన పనులు చేసుకుంటూనే ప్రభుత్వ సేవలను పొందవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఈ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## షైనింగ్ స్టార్స్ - 25 లో రాష్ట్ర స్థాయిలో డి సాయిలక్ష్మి కి ప్రథమ స్థానం

అభినందించిన సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు



**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16** :అమరావతిలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 25 లో రాష్ట్ర స్థాయిలో కళాశాలకు చెందిన డి. సాయిలక్ష్మి ఎలక్ట్రానిక్స్ గ్రూపులో 1000కి 982 మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచిందని కాకినాడ పి.ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మావూరి తిరుపతి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖా మంత్రి నారా లోకేష్ చేతుల మీదుగా బంగారు పతకం అందుకొని కళాశాల ప్రతిష్ఠను మరింత పెంచిందని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ ఆ అమ్మాయిని ఏమవుతావని అడుగగా సాయిలక్ష్మి డిగ్రీ పూర్తి చేసి గ్రూప్స్ ఎగ్జామ్స్ కి ప్రిపేర్ అవుతానని చెప్పగా మంత్రి తను ఏమి చదివితే అంత ప్రభుత్వమే ఉచితంగా చదివిస్తుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ సందర్భంగా సాయిలక్ష్మీని ,వారి తల్లి తండ్రులను ఇంటర్మీడియెట్ బోర్డు కమిషనర్ కృతిక శుక్లా,స్థానిక నగర ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అభినందించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు పిల్లి శివ ప్రసాద్,నిరంజన్ కుమార్ అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు .

## బెల్లం సరఫరా చేసినందుకు 50,000 జరిమానా విధించిన మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ వారు





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:16:**ఏలూరు జిల్లా చింతలపూడి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రోహిబిషన్ %ఌ% ఎక్సైజ్ ఏలూరు, శ్రీలత మేడం, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంట్ , ఏలూరు కె.వి.యన్.ప్రభుకుమార్ వారి ఆదేశాలు మేరకు, డిస్ట్రిక్ట్ ప్రోహిబిషన్ %ఌ% ఎక్సైజ్ ఆఫీసర్ (డి పి ఈ ఓ) , ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య , వారి ఆధ్వర్యంలో నవోదయం 2.0 కార్యక్రమం లో భాగంగా చింతలపూడి ప్రొహిబిషన్ %ఌ% ఎక్సైజ్ స్టేషన్ పరిదిలో చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామము లో నాటు సారాయి స్థావరాలు పై, దాడులు నిర్వహించగా భుక్య వేంకటేశ్వర రావు మరియు నాయిన, అను వ్యక్తి కు సంబంధించిన ప్లాస్టిక్ డ్రమ్స్ లో నిల్వ ఉంచిన (750) లీటర్ల పులిసిన బెల్లపు ఊట ను ధ్వంసం చేసి ,రెండు లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని అతని పై పరారీ కేసు నమోదు చేయడమైనది,

అలాగే పాత నాటు సారాయి కేసులలో (5) గురు నిందితులు భూక్యా బుజ్జి, పలగాని రాటాలు, ఇంజుమూడి రాంబాబు, భాస్కర శ్రీ సాయి రంగ ప్రకాష్,వజ్రపు మహేశ్వర రావు బైండ్ ఓవర్ బాండ్ ఉల్లంఘన చేసినందుకు గాను మండల మెజిస్ట్రేట్ వారు జరిమాన విద్ధించినారు,ఈ రోజు చింతలపూడి మండల ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ వారు నాటు సారా నిందితుడు కి బెల్లం సరఫరా చేసినందుకు రూ:యాభైవేలు జరిమానా విధించినారు, ఈ దాడులలో చింతలపూడి పోలీసు సి.ఐ . రాజశేఖర్ , పోలీసు ఏ యస్ ఐ,పోలీసు హెడ్ కానిస్టేబుల్, భీమడోలు స్టేషన్ సి.ఐ. బి.సత్యనారాయణ, ఏలూరు స్టేషన్ సి.ఐ. ధనరాజ్ , ఏలూరు ఎన్ఫోర్స్మెంట్ సి.ఐ.ఫణి కుమార్ , ఈ యస్ టీ యఫ్ ఏలూరు ఎస్.ఐ.ఎండీ.ఆరిఫ్ , స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు

## కందుకూరి జీవితం ఆదర్శప్రాయం-ఎంపీడీవో రాజు.





**ఆలమూరు, పెన్ పవర్, ఏప్రిల్ 16:**కందుకూరి వీరేశలింగం జయంతి, తెలుగు రంగస్థలం దినోత్సవం సందర్భంగా బాలమందిరం ఆధ్వర్యంలో ఆలమూరు శాఖా గ్రంథాలయంలో బుధవారం నిర్వహించిన వేడుకలు అందరినీ అలరించాయి. బాలమందిరం వ్యవస్థాపక అధ్యక్షులు అంగర గోపాలాచార్యులు (కృష్ణ శ్రీ) అధ్యక్షతన జరిగిన వేడుకల్లో విశిష్ట అతిథిగా ఎంపీడీవో రాజు ముఖ్యఅతిథిగా ఎంఈఓ 1 భమిడిపాటి అప్పాజీ, గ్రంథాలయాధికారి తమ్మా నమశ్శివాయ పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా సంధిపూడి ఎంపీపీఎస్ పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నాటిక అందరినీ అలరించింది. ఈ నాటికలో వీరేశలింగంగా ఎం పూర్ణచంద్రరావు, పున్నమ్మగా టి రామదీపిక, మంత్రాల మర్రిడయ్యగా టి భాగ్యశ్రీ, శిష్యునిగా జి వి మణికంఠ స్వామి నటించారు. ఇక ఆలమూరు ఎంపీపీ మోడల్ ప్రైమరీ పాఠశాల-1కి చెందిన 5వ తరగతి విద్యార్థి మానుపల్లి జయశంకర్ వేణుగోపాల్ ప్రదర్శించిన వీరేశలింగం వేషధారణ అందరిని ఆకట్టుకుంది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వ్యవహరించిన ఎంపీడీవో రాజు మాట్లాడుతూ కందుకూరి వీరేశలింగం జీవితం ఆదర్శప్రాయమని, తన జీవితాన్ని అంతా సామాజిక రుగ్మతలపై పోరాడడానికి వినియోగించారని అన్నారు. తన కుమారునికి సైతం వితంతువుతో వివాహం జరిపించడం ద్వారా ఆదర్శప్రాయంగా నిలిచారన్నారు. విద్యార్థులు కందుకూరిని ఆదర్శంగా తీసుకొని ముందడుగు వేయాలని ఎంఈఓ భమిడిపాటి అప్పాజీ అన్నారు. అనంతరం నాటిక పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్ శ్రీనివాసరావు, నాగరాణి, పాఠకులు రామకృష్ణ,కిరణ్, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా





**చింతలపూడి, పెన్ పవర్, ఏప్రిల్:16:**ఏలూరు జిల్లా చింతలపూడి పట్టణం డిగ్రీ కాలేజీ లో కళాశాల యాజమాన్యం, శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ప్రారంభించారు, ఈ జాబ్ మేళా కు నిరుద్యోగ యువత కు అవకాశం కల్పించడానికి సుమారు పదకొండు కంపెనీల సీఈఓ లు హాజరైనారు, నిరుద్యోగ యువత సుమారు నాలుగు వందల మంది కి పైగా హాజరైనారు, కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడు తూ నిరుద్యోగ యువత అందరికి ఇంటర్వ్యూ లు నిర్వహించి అర్హులైన అందరికి సుమారు రెండు వందల మందికి ఉద్యోగ కల్పనా దిశగా ముందుకెళ్తున్నామని ఈరోజు ఇంతమంది ఇక్కడకు రావడానికి ముఖ్య కారకులు శాసన సభ్యులు రోషన్ కుమార్ సహకారం ఎంతగానో ఉందని మాట్లాడారు,

శాసన సభ్యులు మాట్లాడుతూ ఇంతకుముందు తన ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించి 42 మందికి జాబ్ లెటర్స్ ఇచ్చామని, ముఖ్యమంత్రి గారు చేపట్టిన పి4 కార్యక్రమం లక్ష్యాదిశగా ముందుకెళ్తున్నామని తెలియజేసారు, సెలెక్ట్ అయినా వారికీ జాబ్ లెటర్స్ అందించారు, అనంతరం కాలేజీ యాజమాన్యం శాసన సభ్యుల వారిని ఘనంగా సన్మానించారు, ఈ కార్యక్రమం లో చింతలపూడి మాజీ ఏఎంసీ చైర్మన్ జగ్గవరపు ముత్తారెడ్డి ఉన్నారు.

## సానా ప్రజా దర్బార్ కు విశేష స్పందన -112 వినతులు స్వీకరణ

**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16 :**సానా సతీష్ బాబు క్యాంపు కార్యాలయం లో పార్టీ ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్య లో ప్రజలు, తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు హాజరు అయ్యి వారియొక్క వినతులు ఇవ్వడం జరిగింది. సుమారు 112 వినతులు స్వీకరించగా, తక్షణమే పరిష్కరించగలిగే 14 వినతులని పరిష్కరించటం జరిగింది. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి, త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటాం అని భరోసా ఇవ్వటం జరిగింది. కొన్ని పరిష్కారం కానీ సమస్యలని న్యాయస్థానం పరిధి లో వున్న సమస్యలని ఇక్కడ పరిష్కరించలేమని వారికి వివరించటం జరిగింది. ఎంపీ ఆదేశాల మేరకు, ప్రతి ఒక్కరి సమస్యను వినిపించే లక్ష్యంతో ఈ ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఎంపీ బృందం చేపట్టింది. ఇది క్రమంగా రెండో వారానికి చేరుకుంది, ఇది ప్రజల పట్ల ఎంపీ సానా సతీష్ బాబు నిబద్ధతకు నిదర్శనం.ఎంపీ స్వయంగా హాజరు కాకపోయినా, ప్రతి వినతిని నమోదు చేసి ఆయన దృష్టికి తీసుకెళ్లే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. ఈ ప్రయత్నం ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారుతోంది.ఈ కార్యాలయం ప్రతి ఒక్కరికీ ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంటుంది, ప్రజల సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉన్నామని ఎంపీ సానా సతీష్ బాబు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి కాకినాడ సిటీ ఎమ్మెల్యే తనయుడు ప్రొఫెషనల్ వింగ్ చైర్మన్ మోహన్ వర్మ,కాకినాడ సిటీ ప్రెసిడెంట్ మల్లిపూడి వీరు, టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంకే శ్రీనివాస్ బాబా, జిల్లా ప్రజా పరిషత్ ప్రతిపక్ష నేత తోట నవీన్,పార్టీ నాయకులూ నులుకుర్తి వెంకటేశ్వర రావు,మాజీ జడ్పీటీసీ నేత కాకర్ల చలపతి, మాజీ డిప్యూటీ మేయర్ అరిగేలా శ్రీనివాస్ (బున్నీ), చింతపల్లి అర్జున్, సానా సతీష్ బాబు ఫౌండేషన్ చైర్మన్ తలాటం హరీష్, అంకంరెడ్డి రాంనాయుడు,నాగిరెడ్డి బుజ్జి, న్యూటన్ ఆనంద్, టీడీపీ మండల అధ్యక్షులు రాందేవ్ సీతయ్యదొర, కాలా శ్రీను, చలపతి, శేషు అధికసంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారని క్యాంపు కార్యాలయం ఇంచార్జి మేక లక్ష్మణ మూర్తి తెలియజేశారు.




## వక్ఫ్ సవరణలకు వ్యతిరేకంగా కదం తొక్కిన ముస్లింలు






**కాకినాడ.పెన్ పవర్ ఏప్రిల్ 16 :** ముస్లిం మైనారీటిల హక్కులను హరిస్తున్న వక్ఫ్ సవరణ బిల్లు కు వ్యతిరేకంగా కాకినాడ నగరంలో ముస్లింలు కదంతొక్కారు.

వక్ఫ్ సవరణ చట్టంను రద్దు చేసే వరకు ఉద్యమం కొనసాగిస్తామని ముస్లిం వక్ఫ్ జేఏసి నాయకులు స్పష్టం చేసారు.-కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ బిల్లు 2025న

వ్యతిరేకిస్తూ కాకినాడ నగరంలో ముస్లిం వక్ఫ్ జేఏసి కాకినాడ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం మధ్యాహ్నం ముస్లిం కాకినాడ నగరంలో కదంతొక్కరు.కాకినాడ మెయిన్ రోడ్డులోని జామియా మస్జిద్ నుండి జిల్లా కలెక్టరేట్ వరకు భారీ నిరసన ర్యాలీ చేపట్టారు.ముస్లిం వక్ఫ్ జేఏసి కో కన్వీనర్ ప్రముఖ న్యాయవాది జవహర్ ఆలీ నేతృత్వంలో ఈ ర్యాలీ శాంతియుతంగా సాగింది.వక్ఫ్ ను కాపాడండి రాజ్యాంగాన్ని రక్షించండి అంటూ నినాదాలు చేసారు.కలెక్టరేట్ వరకు ఈ ర్యాలీ సాగింది. కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలిని ముస్లిం వక్ఫ్ జేఏసి కాకినాడ కో కన్వీనర్ జవహర్ అలీ,జెఎసి నాయకులు తాజువుద్దీన్, అబ్దుల్ బషీరువుద్దీన్,రహ్మాన్ ఖాన్, రహీం, కుతుబుద్దీన్, జిలాని దురాని, ఇమామ్లు అబ్దుల్ రజాక్ రిజ్వీ, గౌస్ మొహిద్దీన్, మాజీ కార్పోరేటర్ తహీరాఖాతూన్,జమాతే ఇస్లాం హీంద్ నాయకురాలు నజ్మాలు కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా జవహర్ అలీ, నజ్మా, ఇమామ్ గౌస్ మోహిద్దీన్ లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొని వచ్చిన వక్ఫ్ సవరణ చట్టం 2025ను వ్యతిరేకిస్తున్నామన్నారు.వక్ఫ్ ఆస్తులన్నీ కూడా ఎవరో ముస్లిం దాతలు ఎప్పుడో తమ అభీష్టం ప్రకారం ముస్లిం సమాజం కోసం త్యాగం చేసి దానం చేసిన ఆస్తులే కాని ప్రభుత్వానికి సంబంధించిన ఆస్తులుకావు అని అన్నారు. నిజానికి ఈ చట్టం వక్ఫ్ఆస్తుల నిర్వహణలో పారదర్శకత, జవాబుదారీతనం,సామర్థ్యాన్ని పెంచడానికి ఉద్దేశించబడిందని చెప్పబడినప్పటికి ఏ ఒక్క రాష్ట్ర వక్ఫ్ బోర్డు కాని, ముస్లిం సంస్థలు కానీ ముస్లిం నాయకులుగానీ కోరకుండానే ఈ చట్టాన్ని చేయటం వెనుక ఉన్న విశ్వసనీయత ప్రశ్నార్ధకంగా ఉందని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ నగరంలోని అన్ని మస్జిద్ ల కమిటీ సారధ్యంలో ముస్లిం మహిళలు, యువకులు, పార్టీలకు అతీతంగా ముస్లిం పెద్దలు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి తరలి వచ్చి విజయంతం చేసారు. సిపిఎం నాయకులు ఈ ర్యాలీకి మద్దతుగా వచ్చి ర్యాలీలో పాల్గొన్నారు.

# సేవా మూర్తికి ఉగాది నంది పురస్కారం...




- సేవే మార్గం - సేవే లక్ష్యమంటూ ముందుకు సాగుతున్న గంగాధర్
- సేవకు తగిన గుర్తింపు లభించిందంటూ హర్షం

**ప్రత్తిపాడు, పెన్ పవర్, ఏప్రిల్ 16 :**సమాజ హితం కోరి పనిచేసే పలువురు సేవ మూర్తులకు ప్రతి ఏటా ఉగాది పర్వదినాన అందించే ఉగాది నంది అవార్డుల ప్రదానోత్సవం హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో నిర్వహించారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ అనే గురుస్వామి నిత్యం ఆధ్యాత్మిక సేవ, ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజా మన్ననలు పొందిన వ్యక్తికి ఉగాది నంది పురస్కారం లభించడంతో పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బొల్లు వెంకట కృష్ణ గంగాధర్ ధర్మవరం గ్రామానికి చెందిన వాడైనప్పటికీ మండల కేంద్రం కిర్లంపూడిలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్ గా అక్కడ ప్రజలకు విశేషమైన సేవలు అందిస్తూ ఎందరో మన్ననలను సొంతం చేసుకున్నారు.

**అందరి బంధువులం - అయ్యప్ప సేవకులం సేవా సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలు.....**

అందరి బంధువులం అయ్యప్ప సేవకులం అనే స్వచ్ఛంద సంస్థ ద్వారా శబరిమల అయ్యప్ప స్వామి నామకరణంతో ఏర్పాటు చేసి తద్వారా ఏ.బి.ఏ.ఎస్ బృందం సభ్యులు ప్రత్తిపాడు, పిఠాపురం, పెద్దాపురం, జగ్గంపేట, తుని నియోజకవర్గాల్లో ఎందరో అభాగ్యులను అనాధలను ఆదరిస్తూ వారికి అన్ని విధాల చేయూత అందించి పెద్ద మనుస్సు చాటుకోవడంలో సఫలీకృతమయ్యారు. ఆ సేవలను గుర్తించిన కేంద్ర కమిటీ పెద్దలు 2024-2025 నవంబర్ 4 వ తేదీన దండపాణి గురువు జయంతి వేడుకలతో పాటు అయ్యప్ప గురు స్వాములను సత్కరించి, చేసిన మరెన్నో సేవా కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని అందించిన సేవలకు బదులుగా ఈ పురస్కారాన్ని గంగాధర్ అందుకునేందుకు అర్హుడని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు.
తెలంగాణ ప్రభుత్వం గుర్తింపు పొందిన సాంస్కృతిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లో ప్రముఖ హాస్యనటుడు ఎం. బాబుమోహన్ మరియు కేరళ పరుశురాం వంశీకులు శివ తంత్రిగారు చేతుల మీదుగా ఉగాది నంది పురస్కారం అందుకోవడం చాలా ఆనందంగా ఉందని, పురస్కారాన్ని అందుకోవడం నాపై మరింత బాధ్యతను పెంచిందని, మరిన్ని సేవా కార్యక్రమాలను చేస్తూ ఆపదలో ఉన్న వారికి నా వంతు సహాయ సహకారాలను చేసేందుకు కృషి చేస్తానని గంగాధర్ వివరించారు. సేవా తత్పరుడు బొల్లు వెంకటకృష్ణ గంగాధర్ నంది అవార్డు పురస్కారం అందుకున్నాడన్న సమాచారం తెలుసుకున్న శబరిమల ఆలయ ప్రధాన అర్చకులు మెయిల్ శాంతైన మురళి నంబూద్రి, అలాగే గురుస్వామి దండపాణి కుమారుడు వేలు గురుస్వామి అదేవిధంగా ధర్మవరం గ్రామం పెద్దలు బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్న బాబు మరియు అయ్యప్ప స్వాములతో పాటు కిర్లంపూడి పి.హెచ్.సి వైద్యులు బి. రాంబాబు నాయక్, పి. సాయి హేమాంజలి తదితర వైద్య ఆరోగ్య సిబ్బంది గంగాధర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోరుకొండ కొండ కొండపైకి రోప్ వే నిర్మాణం పట్ల హర్షం.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 16 :**ఎమ్ పి పురందేశ్వరి,ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణ కృషి తో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కొండపైకి రోప్ వే వేయాలనే కేంద్ర ప్రభుత్వ నిర్ణయం పట్ల జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కోన సత్యనారాయణ హర్షం వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు ఆ స్వామిని దర్శించుకోవాలంటే మెట్లు ఎక్కలేక ఇబ్బందులు పడతున్నారని పేర్కొన్నారు
రాష్ట్ర వ్యాప్తంగా ఐదు చోట్ల రోప్ వే ఏర్పాటుకు కేంద్రం అనుమతి ఇచ్చిందన్నారు. తద్వారా ఆయా ప్రాంతాల పర్యాటకంగా అభివృద్ధి చెందుతాయన్నారు విజయవాడ, చిత్తూరు, పల్నాడు, కర్నూలు, కోరుకొండ ఈ జాబితాలో ఉన్నాయన్నారు. త్వరలోనే పుష్కరాలు వస్తున్నాయనీ ఆ లోపు ఈరోపే వే సిద్ధం చేయబోతున్నారని తెలిపారు.

## స్వయం ఉపాధి కోసం రుణాలు వినియోగించాలి



**సీతానగరం, పెన్ పవర్, ఏప్రిల్:16:**స్థానిక మండల మహిళ సమాఖ్య సీతానగరం శ్రీ శక్తి భవనం నందు మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి కందికట్ల అరుణ కుమారి ఆధ్వర్యంలో గ్రామ సంఘం సహాయకురాలకు సమీక్ష సమావేశం నిర్వహించారు, సదరు సమావేశానికి గౌరవ ప్రాజెక్టు డైరెక్టర్ ఎమ్ వి.వి. ఎస్ మూర్తి మరియు ఏపిఎమ్ ఐబి శ్రీనుబాబు హాజరు అయ్యారు. సమీక్ష సమావేశంలో భాగంగా జీవనోపాదుల వార్షిక ప్రణాళిక సర్వే నిమిత్తం రివ్యూ చేయడం జరిగింది. అదే విధంగా స్వయం సహాయక సంఘాల సభ్యులు అందరు రుణాలు అన్నిజీవనోపాదులు కొరకు వినియోగించాలనిసబ్యురాలకు అవసరం అయ్యే సమయానికి రుణం అందించడం సర్వే ప్రధాన ఉద్దేశ్యం అన్నారు. సంఘాలు మరియు గ్రామ సంఘాలు అన్ని ఏ గ్రేడింగ్ లో ఉండాలని అన్నారు. అర్హత కలిగిన వారికి ఈ శ్రమ్ ఇన్స్యూరెన్స్ చేయించాలని మరియు పిఎమ్ సూర్య ఘర్ సోలార్ విద్యుత్ గురించి వివరించారు,పుస్తక నిర్వహణ రికవరీలు ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆడిట్ కొరకు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు
ఈ సమావేశంలో ఏపీఎమ్ జిలానీ సి.సి.డి లక్ష్మీ, ఎమ్ వెంకట లక్ష్మీ, వివో ఏలు తదితరులు పాల్గొన్నారు,

## నీ భార్యకు ఎంపీపీ పదవికి మద్దతు పలికితే కోసం 40 లక్షల రూపాయలు ఇస్తానన్న గుర్తుందా..?



**అనపర్తి,పెన్ పవర్,ఏప్రిల్ 16:**గత 43 సంవత్సరాలుగా ప్రజాసేవకే అంకితమైన మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లిమూలారెడ్డి, ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కుటుంబాన్ని విమర్శించే అర్హత మీకు ఉందా డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అని తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ మహిళా నాయకురాలు కర్రి శేషారత్నం సూటిగా ప్రశ్నించారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ నేను, మీ భార్య ఆదిలక్ష్మి ఎంపీటీసీలుగా గెలుపొందినప్పుడు మీరు నా దగ్గరకు 40 లక్షల రూపాయలు ఇస్తానని ఎంపీపీ పోటీ నుంచి తప్పుకోవాలని ఆశ చూపితే నా భర్త కర్రి లక్ష్మీనారాయణ రెడ్డి ( లచ్చా రెడ్డి ) 40 లక్షలకు ఒక్క రూపాయి కలిపి నీకు తిరిగి నీకు ఇస్తాను నీవు మద్దతు పలుకుతావా అని అడిగిన విషయాన్ని మర్చిపోయారా అని జ్ఞాపకం చేశారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కి టికెట్ రాకుండా మీరు ఎన్ని కుయుక్తులు పన్నారో, ఎన్ని కోట్లు కుమ్మరించారో అనపర్తి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసన్నారు. దేవుని సహకారం ప్రజల ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే మీరు ఎన్ని కుట్రలు చేసినా రామకృష్ణారెడ్డి విజయాన్ని ఆపలేకపోయారని అన్నారు. ఇటీవల జరిగిన తప్పుడు వ్యవహారాలన్నీ మీరు చేసి ఎదుటి వారి మీదకి నెట్టడం సూర్యనారాయణ రెడ్డి కి అలవాటేనని ఇది అతని రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. గతంలో సత్య ప్రమాణాల సమయంలో ఎవరు దొంగ ప్రమాణాలు చేశారో, ఎవరు నిజాయితీగా చేశారో బిక్కవోలు వినాయకుడు, ప్రజలు తీర్పు ఇచ్చారని తెలిపారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కుటుంబం మీద అసత్య ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో జుత్తుక సూర్యకుమారి, జనసేన ఇంచార్జ్ రవాడ నాగు ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు.

## గజ్జరంలో మరిచర్ల శ్రీనివాస్ దాతృత్వంతో నేచురల్ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు




**తాళ్ళపూడి, పెన్ పవర్, ఏప్రియల్ 16:**గజ్జరం గ్రామ సర్పంచ్ గండి రాంబాబు అభ్యర్ధన, సూచన మేరకు మరిచర్ల శ్రీనివాస్ తండ్రి మరిచర్ల వెంకటేశ్వరరావు జ్ఞాపకార్ధం సుమారుగా 5 లక్షల రూపాయల వ్యయంతో గజ్జరం చుట్టు ప్రక్కల పరిసర ప్రాంతాలలో మరెక్కడా లేనివిధంగా ప్రజా ఆరోగ్య ప్రయోజనాల దృష్టిలో పెట్టుకుని పురాతనకాల పద్దతిలో వాటర్ ట్యాంక్ ను నిర్మించడం జరిగింది. ఈ వాటర్ ట్యాంక్ రెండు విభాగలుగా విభజించి పైభాగం లేయర్లో 40 మిల్లీ మీటర్ల బ్లాక్ మేటల్, గ్రావెల్, ఇసుకను సమాపాళ్ళలో ఒక్కొక్క యూనిట్ చొప్పున లేయర్ గా వేయడం జరిగింది. అలా వేసిన వాటిలో గోదావరి నీటితో నింపడం జరుగుతుంది. తర్వాత ఆనీరు శుద్ధి చేయబడి పైభాగంలో ఉన్నా రంద్రాలు ద్వారా క్రింద భాగంలో ట్యాంక్ లోకి ఫిల్టర్ అయ్యి మంచి నీరు రావడం జరుగుతుంది.
ఈ విధంగా స్వచ్ఛమైన, సహజ సిద్ధంగా ఉన్న మంచినీటిని త్రాగడం వలన ప్రజలు మోకాళ్ళ నొప్పులు, మరే ఇతరత్ర ఆరోగ్య సమస్యలా బారిన పడకుండా ఉండవచ్చని నిపుణులు తెలిజేశారు. ఈ మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు గ్రామ పంచాయతీలో తీర్మానం చేసి తదుపరి గోదావరి పైపు లైన్ నుండి మంచినీరు కనెక్షన్ తీసుకోవడానికి నీటిపారుదల శాఖ డిపార్ట్మెంట్ ఏఈ సూర్జాన్, సంబంధిత అధికారులకు, సహకరించిన గ్రామ సర్పంచ్, పంచాయతీ సిబ్బందికి దాతలు ధన్యవాదాలు తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమం ఎటువంటి హంగు, ఆర్భాటం లేకుండా దాత మరిచర్ల శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు, నాయకులు సమక్షంలో గ్రామ పెద్దల అశీస్సులతో తన స్నేహితులు మధ్య నిరాడంబరంగా ప్రారంబోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.
ప్రజల ఆరోగ్య ప్రయోజన దృష్ట్యా మరిచర్ల శ్రీనివాస్ చేసిన ఈ మంచి పనికి గ్రామ ప్రజలు, నాయకులు వారికి, వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.

### దివ్యంగులకు ఎలక్ట్రికల్ సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే సొంగా రోషణ్ కుమార్



**లింగపాలెం,పెన్ పవర్, ఏప్రిల్ 16:**ఏలూరు జిల్లా లింగపాలెం మండలం ధర్మాజీగూడెం గ్రామం లో గ్రామ సచివాలయం వద్ద గల హై స్కూల్ ప్రాంగణం లో గల భవిత దివ్యంగుల పాఠశాల లో చదువుతున్న దివ్యంగా విద్యార్థుల కు ప్రభుత్వం ఉచితంగా అందించిన 14 ట్రై సైకిల్స్( ఎలక్ట్రికల్ సైకిల్స్ ) శాసన సభ్యులు శ్రీ సొంగా రోషన్ కుమార్ పంపిణి చేశారు,కార్యక్రమం లో స్థానిక కూటమి నాయకులు కార్యకర్తలు, విద్యాధికారులు, మండల అధికారులు మరియు తల్లితండ్రులు పాల్గొన్నారు.

## సోనియా రాహుల్ పై చార్జి షీట్లు అన్యాయం-కామన ప్రభాకరరావు.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 16 :**నేషనల్ హెరాల్డ్ పత్రిక కేసు లో కాంగ్రెస్ పార్టీ అధినేత సోనియాగాంధీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ శ్యామ్ పిట్రోడా, పాత్రికేయులు సుబేధన్ ల పై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ అన్యాయం గా ఛార్జ్ షీట్ వేశారని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు పేర్కొన్నారు.
దీనిపై ఏఐసీసీ ఇచ్చిన పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఆదేశం మేరకు బుధవారం రాజమండ్రి లోని కేంద్ర ప్రభుత్వ అదనపు ఇన్కమ్ టాక్స్ కార్యాలయం వద్ద ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ ఛైర్మన్ కామన ప్రభాకరరావు నేతృత్వంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కామన మాట్లాడుతూ కేంద్రం లోనీ బిజెపి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ నేతలు పై ఈ డి, సిబిఐ డిపార్ట్మెంట్ లను ఉపయోగించి తప్పుడు కేసులు వేసి భయపెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు . రాహుల్ గాంధీ ప్రజలలో రోజు, రోజుకి బలపడుతుండడం తో ప్రధాని మోడీ తప్పుడు కేసులు నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల గుజరాత్ రాష్ట్రంలో ఏఐసీసీ సమావేశం నిర్వహించిన తర్వాత అక్కడ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయినట్లు తెలిసి మోడీ సర్కారు కక్ష సాధింపు చర్యలకు పాల్పడు తున్నదనీ పేర్కొన్నారు. ఈ నిరసన కేవలం ఆరంభం మాత్రమే నని, ముందున్నది మహా పోరాటాలు అని పేర్కొన్నారు. తక్షణం సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ల పై పెట్టిన కేసులు ఉపసంహరించాలని కామన డిమాండ్ చేశారు. అనంతరం అదనపు ఆదాయ పన్ను ల శాఖ కమిషనర్ కు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు మార్టిన్ లూథర్, డాక్టర్ వడయార్, అబ్దుల్లా షరీఫ్, పట్నాల శ్రీనివాస్, తాడాల కొండరాజు, మగ్గం జాకబ్ రాజు, కుచ్చు బాబీ, వల్లభదాస్ చిన్న, బెజవాడ రంగ,చంద్రరావు, దేవత సుధాకర్, చౌదరి, సత్యనారాయణ, సురేష్, బిల్డర్ బాబీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

### ద్వారపూడి లో కందుకూరి వీరేశలింగం జయంతి.



**మండపేట. పెన్ పవర్.ఏప్రిల్ 16 :**సంఘం సంస్కర్త కందుకూరి వీరేశలింగం పంతులు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండపేట మండలం లోని ద్వారపూడి జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం ఈ కార్యక్రమం జరిగింది.బాల్య వివాహాల పట్ల సమాజంలో చైతన్యం తీసుకుని వచ్చరని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.వితంతు పునర్వివాహం, మహిళలకు పురుషులతో సమానంగా చదువుకునే హక్కు ఇలాంటి ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు.గోదావరి జిల్లాల్లో ఆయన జన్మించడం మనందరికీ అదృష్టంగా భావించాలని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ కంకటాల మురళీకృష్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయ జ్యోతి, రామలక్ష్మి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## తిరుమల లో ఎమ్మెల్యేవేగుళ్ళ. స్వాగతం పలికిన ఓ.ఎస్.డి.



**మండపేట. పెన్ పవర్. ఏప్రిల్ 16 :** రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ వేగుళ్ళజోగేశ్వరరావు తిరుమల లో పర్యటిస్తున్నారు.
మండపేట ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్ హోదాలో మొదటిసారిగా తిరుమల వెళ్ళారు. ఈ సందర్భంగా టిటిడి ఓ.ఎస్.డి. నాయక్ మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు.

# చర్చగా మారిన ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం

## ముక్కు సూటితనమే మైనస్సా

**విజయవాడ, ఏప్రిల్ 16, పెన్ పవర్:** ఏపీ రెవిన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆర్పీ సిసోడియా బదిలీ వ్యవహారం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అధికారుల మధ్య ఆధిపత్య పోరులో భాగంగా సిసోడియాను అప్రధాన్య పోస్టుకు బదిలీ చేసినట్టు ప్రచారం జరుగుతోంది. గత నెలలో జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో రెవిన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సిసోడియా స్వాగతోపన్యాసం చేయాల్సి ఉన్నా ఆయన మాట్లాడలేదు. ఇటీవలి కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో ఆర్పీ సిసోడియా స్వాగతోపన్యాసం చేయకుండా కొందరు సిఎంఓ అధికారులు అడ్డు పడ్డారనే ప్రచారం జరిగింది. అప్పట్లోనే ఏపీ ఐఏఎస్ అధికారుల్లో ఏదో జరుగుతోందనే ప్రచారం జరిగింది. తాజాగా సిసోడియాకు స్థాన చలనం కలగడంతో అధికారుల మధ్య ఆధిపత్య పోరు చర్చనీయాంశంగా మారింది. పలువురు ఐఏఎస్ అధికారుల్ని బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పోస్టింగ్ లేకుండా ఖాళీగా ఉన్న పలువురు అధికారులకు కూడా పోస్టింగ్ దక్కింది. వీరిలో వైసీపీ హయంలో చక్రం తిప్పిన అధికారులు కూడా ఉన్నారు. జగన్ హయంలో సిఎంఓలో పనిచేసిన అధికారులతో పాటు పలువురు కన్ఫర్డ్ ఐఏఎస్‌లకు పోస్టింగ్ దక్కింది. ఈ క్రమంలో స్పెషల్ సీఎస్‌గా ఉన్న అధికారిని అప్రధాన్య పోస్టుకు బదిలీ చేయడం అధికార వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం ఏపీ సీఎస్‌గా 1992 బ్యాచ్‌కు చెందిన విజయానంద్ ఉన్నారు. ఈ ఏడాది నవంబర్‌లో విజయానంద్ పదవీ విరమణ చేస్తారు. ప్రభుత్వం మరికొంత కాలం ఆయన పదవీ కాలాన్ని పొడిగించే అవకాశాలు లేకపోలేదు. సీఎస్ కంటే సీనియార్టీలో శ్రీలక్ష్మీ ముందు ఉన్నారు. శ్రీలక్ష్మీపై పలు అభియోగాలు ఉన్నాయి. గత ప్రభుత్వం పురపాలక శాఖ బాధ్యతలు నిర్వహించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సీనియార్టీలో ముందున్నా శ్రీలక్ష్మీని పక్కన పెట్టారు. ఆమె తర్వాత సీనియార్టీలో అనంతరాము, సాయిప్రసాద్‌బీ అజయ్ జైన్ ఉన్నారు. సాయిప్రసాద్ 2026 మే నెలలో, అజయ్ జైన్ 2026 జులైలో పదవీ విరమణ చేస్తారు. వారి తర్వాత సీనియర్‌గా 1991 బ్యాచ్‌కు చెందిన ఆర్పీ సిసోడియా ఉన్నారు. ఈ క్రమంలో అధికారుల మధ్య నెలకొన్న విభేదాలతో సిసోడియా బలయ్యారని ప్రచారం జరుగుతోంది. అధికారుల పనితీరుపై ప్రభుత్వం ఎప్పటికప్పుడు నిఘా వర్గాల నుంచి సమాచారాన్ని సేకరిస్తుంది. ఈ క్రమంలో కీలక శాఖలకు బాధ్యులుగా ఉన్న అధికారుల పని తీరుపై నెలన్నర క్రితం ఇంటెలిజెన్స్ అధికారులు సమాచారాన్ని సేకరించారు. ఈ క్రమంలో సిఎంఓలో పనిచేసే అధికారుల పనితీరుపై ఇంటెలిజెన్స్ వర్గాలు సమాచారాన్ని సేకరించాయి. పలువురు అధికారుల వ్యవహార శైలిపై నిఘా వర్గాలు సమాచారాన్ని సేకరించినా కొందరు అధికారులు ప్రత్యేకంగా ఆర్పీ సిసోడియా పనితీరును ప్రభుత్వ పెద్దలకు చేరవేసినట్టు తెలుస్తోంది. దీని వెనుక జరిగిన పరిణామాలపై అధికార వర్గాల్లో చర్చ జరుగుతోంది. రెవిన్యూ శాఖ బాధ్యుడిగా జిల్లా కలెక్టర్ల పనితీరుకు స్పెషల్ సీఎస్‌ను బాధ్యుడిని చేసినట్టు ఐఏఎస్‌లలో ప్రచారం జరుగుతోంది. జిల్లాల్లో పెండింగ్ ఫైల్స్ క్లియర్ కాకపోవడానికి సిసోడియాను బాధ్యుడిని చేసి కొద్ది రోజులుగా పక్కన పెట్టినట్టు తెలుస్తోంది. మరోవైపు కీలకమైన రెవిన్యూ శాఖను తమకు నచ్చిన వారికి అప్పగించే క్రమంలోనే సిసోడియాను పదవి నుంచి తప్పించారనే ప్రచారం ఉంది. ఈ క్రమంలో సిసోడియాపై ఇచ్చిన నివేదికలో పలు ఆరోపణలు చేసినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల ప్రమేయం పెరగడం, భూ కేటాయింపులు, అనుమతులను మంజూరు చేయడంలో నిబంధనల ఉల్లంఘనలు తెరపైకి వచ్చాయి. రెవిన్యూశాఖలో పనిచేస్తోన్నఓ రిటైర్డ్ ఉద్యోగిపై పలు ఆరోపణలు రావడంతో కొద్ది రోజుల క్రితం అతడిని పదవి నుంచి తప్పించారు. 73ఏళ్ల సదరు ఉద్యోగి.. రిటైర్మెంట్ తర్వాత కూడా రెవిన్యూ శాఖలో పని చేస్తున్నారు. అనుభవం పేరుతో రెవిన్యూ శాఖలో చక్రం తిప్పుతున్నారు. ఈ క్రమంలో విశాఖపట్నంలో చేసిన భూ కేటాయింపులు వివాదాస్పంగా మారాయి. జిల్లాల్లో భూముల వ్యవహారాల్లో వివాదాస్పద నిర్ణయాలు తీసుకోవడంతో పాటు, రెవిన్యూ శాఖ ఉన్నతాధికారి పేరుతో పైరవీలు చేస్తున్నట్టు తెలియడంతో అతడిని తొలగించినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో ఐఏఎస్ అధికారికి మాజీ ఉద్యోగికి మధ్య తీవ్ర స్థాయిలో ఘర్షణ జరిగినట్టు సచివాలయ వర్గాలు చెబుతున్నాయి. తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యోగిని తొలగించడంతో కొన్ని కుల సంఘాలు రెవిన్యూ శాఖ కార్యదర్శిపై సీఎంఓలో ముఖ్యమైన అధికారులకు

ఫిర్యాదులు చేశాయి. ఈ క్రమంలోనే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోస్టుకు ఆర్పీ సిసోడియా ప్రయత్నాలు చేస్తున్నారని తెలియడంతో ఆయన్ని కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు ప్రయత్నాలు జరిగినట్టు తెలుస్తోంది. ఇందులో భాగంగా వ్యక్తిగత ఆరోపణలతో నివేదికలు ఇచ్చినట్టు తెలుస్తోంది. గుంటూరు జిల్లాకు చెందిన బీజేపీ నాయకుడితో ఐఏఎస్ అధికారి సన్నిహితంగా ఉంటున్నాడని నిఘా వర్గాల ద్వారా గుర్తించాయి. సీఎస్ రేసులో ఉన్న ఇతర ఐఏఎస్‌లు అప్రమత్తం కావడం, సిసోడియాను కీలక బాధ్యతల నుంచి తప్పించేందుకు స్కెచ్ వేసినట్టు తెలుస్తోంది. ఆర్పీ సిసోడియా రెవిన్యూ శాఖ బాధ్యతలు నిర్వహించిన సమయంలో “కవి” పేరుతో ఓ ప్రైవేట్ వ్యక్తి పెత్తనం చెలాయించినట్టు తెలుస్తోంది. రెవిన్యూ శాఖ మంత్రి తాలుకా అంటూ గత పది నెలలుగా రెవిన్యూ శాఖలో చక్రం తిప్పాడని ప్రభుత్వ పెద్దలకు సన్నిహితుడు కావడంతో ఆ శాఖ కార్యదర్శి చూసి చూడనట్టు వదిలేశారు. ప్రైవేట్ సంభాషణల్లో ఐఏఎస్ అధికారి చేసిన వ్యాఖ్యలను రికార్డు చేసి సిఎంఓకు చేరవేయడంతో తాజా బదిలీ జరిగినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో రెవిన్యూ శాఖలో ప్రైవేట్ వ్యక్తుల నిర్వాకంపై కొందరు రెవిన్యూ శాఖ కార్యదర్శిని అప్రమత్తం చేసినా మంత్రి తాలుకాగా ప్రచారం కావడంతో సిసోడియా తేలిగ్గా తీసుకోవడం ఆయన కొంప ముంచినట్టు తెలుస్తోంది. ఈ మొత్తం వ్యవహారంలో ఆ శాఖ బాధ్యులు సురక్షితంగా ఉంటే ఐఏఎస్ అధికారి మాత్రం బలయ్యారు. మొత్తంగా ఏపీ క్యాడర్ ఐఏఎస్‌లలో నెలకొన్న విభేదాలు తాజా బదిలీలు అద్దం పడుతున్నాయి

# ఏపీకి గేమ్ ఛేంజర్ గా టీసీఎస్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. విశాఖపట్నం త్వరలో ఐటీ హబ్‌గా మారబోతుంది. దేశంలోనే అతిపెద్ద ఐటీ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్)కు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం ప్రస్తుతం సంచలనం రేపుతోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్‌గా మారుతుందా అనే చర్చలు మొదలయ్యాయి. ఇది నిజంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ రంగానికి శుభవార్తే! విశాఖపట్నంని టెక్ హబ్‌గా మార్చాలనే లక్ష్యంతో ఏపీ ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) కి కేవలం 99 పైసలకే 21.16 ఎకరాల భూమిని కేటాయించడం, ఏప్రిల్ 15న కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనను ఆమోదించడం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది. ఈ చర్యతో ఏపీ ఐటీ రంగంలో గేమ్ చేంజర్ అవుతుందా అనే చర్చలు మొదలయ్యాయివిశాఖపట్నంని ప్రధాన సాంకేతిక కేంద్రంగా మార్చేందుకు ఏపీ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఇందులో భాగంగానే టీసీఎస్ కు భూమిని కేటాయించింది. ఐటీ మంత్రి నారా లోకేష్ 2024 అక్టోబర్‌లో ముంబైలోని టాటా ప్రధాన కార్యాలయానికి వెళ్లినప్పుడు టీసీఎస్‌కి ఈ ప్రతిపాదనను మొదటగా వినిపించారు. తమ తదుపరి భారీ అభివృద్ధి కేంద్రం కోసం ఆంధ్రప్రదేశ్‌ను పరిగణించాలని టెక్ దిగ్గజాన్ని కోరారు. ఆ తర్వాత నెలల్లో, ఏపీ ప్రభుత్వం టీసీఎస్‌తో నిరంతరం చర్చలు జరిపింది. చివరికి సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో ఈ ప్రతిపాదనకు ఆమోదం లభించింది. ఈ చర్య ద్వారా పరిశ్రమకు స్ట్రాంగ్ మెసేజ్ పంపాలని ప్రభుత్వం భావిస్తోంది. ఉన్నత స్థాయి సాంకేతిక పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ సిద్ధంగా ఉందని, పోటీతత్వంతో ఉందని చాటి చెప్పాలని చూస్తోంది. ఈ నిర్ణయం గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ టాటా మోటార్స్‌కు సనంద్‌లో




99 పైసలకు భూమిని కేటాయించిన పారిశ్రామిక వ్యూహంతో పోల్చి చూస్తున్నారు. ఈ చర్య రాష్ట్ర ఆటోమోటివ్ రంగాన్ని ప్రోత్సహించిందని అందరూ అంటారు. ఇప్పుడు ఏపీ కూడా అదే బాటలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించాలని చూస్తోంది“ఐటీ రంగానికి ఇది మా సనంద్ క్షణం” అని ప్రభుత్వ అధికారి అన్నారు. “ప్రతి టెక్ కంపెనీ మ్యాప్‌లో విశాఖపట్నం ఉండాలని మేము కోరుకుంటున్నాము” అని ఆయన చెప్పారు. విశాఖపట్నంలో కార్యకలాపాల స్థాయికి సంబంధించి టీసీఎస్ ఇంకా అధికారికంగా ప్రకటించలేదు. కానీ, ఈ చర్యతో విశాఖ ఐటీ రంగంలో భారీ మార్పులు వస్తాయని అందరూ భావిస్తున్నారు. అప్పట్లో గుజరాత్‌లో నరేంద్ర మోదీ తీసుకున్న నిర్ణయం ఆటోమొబైల్ పరిశ్రమ వృద్ధికి దోహదపడింది. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం అదే తరహాలో ఐటీ రంగాన్ని ప్రోత్సహించడం విశాఖపట్నానికి ఎంతవరకు లాభిస్తుందో చూడాలి. టీసీఎస్ దాదాపు రూ. 1,370 కోట్లు పెట్టుబడి పెట్టనుంది, 10,000 మందికి ఉద్యోగాలు కల్పించనుంది. ఇది విశాఖపట్నం ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రోత్సాహాన్ని అందిస్తుంది. విశాఖపట్నాన్ని ప్రధాన ఐటీ కేంద్రంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఈ నిర్ణయంలో స్పష్టంగా కనిపిస్తోంది. ఇతర టెక్ కంపెనీలను ఆకర్షించడానికి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలు ఫలిస్తాయా అనేది చూడాలి. రాబోయే ఐదేళ్లలో రాష్ట్రంలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలు సృష్టించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇది యువతకు ఉపాధి అవకాశాలను పెంచుతుంది. 99 పైసలకే భూమి కేటాయించడం ద్వారా పెట్టుబడులను ఆకర్షించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని సంకేతాలు పంపుతోంది. పరిశ్రమలకు అనుకూల విధానాలతో ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతుందా అనేది చూడాలి. తెలంగాణ ప్రభుత్వం సైబర్ టవర్స్ వంటి భారీ ప్రాజెక్టులతో ఐటీ రంగాన్ని ప్రోత్సహిస్తోంది. ఏపీ ప్రభుత్వం టీసీఎస్ కు భూమి కేటాయించడం ద్వారా తెలంగాణకు గట్టి పోటీ ఇవ్వడానికి ప్రయత్నిస్తుంది. ఈ నిర్ణయం విశాఖపట్నం ఐటీ రంగానికి గేమ్ ఛేంజర్ అవుతుందా అనేది కాలమే నిర్ణయిస్తుంది. అయితే, ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యలు విశాఖపట్నం ఐటీ రంగానికి ఒక కొత్త దిశను చూపుతున్నాయి.

# నెలకు మద్యం దందా 60 కోట్లపైనే

**నెల్లూరు, ఏప్రిల్ 16, పెన్ పవర్:** మద్యం కుంభకోణంలో ప్రధానంగా వినిపిస్తున్న పేరు రాజ్ కసిరెడ్డి. ఈ మొత్తం ఎపిసోడ్లో ఆయనే కర్త,కర్మ,క్రియ. ఈ కుంభకోణంలో తీవ్ర ఆరోపణలు ఎదుర్కొంటున్న రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం ముమ్మరంగా వేటాడుతోంది. విచారణ కోసం పిలిచినా ఆయన లెక్క చేయలేదు. నోటీసులు ఇచ్చిన స్పందించలేదు. దీంతో ప్రత్యేక దర్యాప్తు బృందం అధికారులు ఆయన ఇల్లు, కార్యాలయాలు, సన్నిహితులు, స్నేహితుల ఇళ్లల్లో సోదాలు చేస్తున్నారు. సోమవారం హైదరాబాద్ చేరుకున్న 50 మంది ఏపీ పోలీసులు తెలంగాణ పోలీసులతో కలిసి తనిఖీలు చేపట్టారు. లిక్కర్ కింగ్ పిన్ గా ఉన్న రాజ్ కసిరెడ్డి అరెస్టు లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. అయితే ఈ దర్యాప్తు బృందానికి నేతృత్వం వహిస్తున్నారు ఏఎస్పీ భూషణం . అయితే ఈ దర్యాప్తులో నమ్మలేని నిజాలు బయటకు వస్తున్నాయి. రాజ్ కసిరెడ్డి సినిమా వ్యాపారంలో పెట్టుబడులు పెట్టేందుకు బినామీ పేర్లతో ఈడి క్రియేషన్స్ అనే సంస్థను ఏర్పాటు చేసినట్లు గుర్తించారు. ఇప్పటికే పలు సినిమాల నిర్మాణంలో భాగస్వామిగా కూడా ఉన్నారని గుర్తించారు దర్యాప్తు బృందం అధికారులు. మరిన్ని కొత్త ప్రాజెక్టులు చేపట్టేందుకు ఒప్పందాలు చేసుకుంటున్న తరుణంలోనే మద్యం



స్కాం బయటపడినట్లు తెలుస్తోంది. అదేవిధంగా రియల్ ఎస్టేట్, పవర్ ప్లాంట్స్ లోను వాటాలు పెట్టారని చెబుతున్నారు. కసిరెడ్డి కూతురు ఇషాని పేరుతో ఓ ఇన్ఫ్రా సమస్తను సైతం నెలకొల్పారని పోలీసులు చెబుతున్నారు. హైదరాబాదులోని పలు కార్పొరేట్ ఆసుపత్రుల్లో కూడా వాటాలు పెట్టారని%ా% బ్లాక్ మనీని వైట్ గా మార్చేశారని పోలీసులు గుర్తించినట్లు తెలుస్తోంది. వాస్తవానికి రాజ్ కసిరెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఐటీ సలహాదారుడు. ఆయనకు మద్యం కుంభకోణంతో సంబంధం ఎలా అన్నది ఇప్పుడు ప్రశ్న. పేరుకే ఐటి సలహాదారుడు కానీ.. ఆయన ఎక్కువగా మద్యం వ్యాపారాన్ని పర్యవేక్షించాలని ఫిర్యాదులు ఉన్నాయి. హైదరాబాద్ కేంద్రంగా మరోవైసీపీ నేతతో కలిసి ఆయన ఈ దందా నడిపినట్లు సమాచారం. ప్రభుత్వ మద్యం దుకాణాల్లో ఏ రోజు ఏ బ్రాండ్ అమ్మాలనేది రాజ్ కసిరెడ్డి డిసైడ్ చేసేవారని.. తమకు ముడుపులు ఇచ్చిన కంపెనీలకి ఆర్డర్లు ఇచ్చేవారని.. ఇందుకోసం కేసుకు 150. ఇలా ప్రతినెల కమీషన్ల రూపంలో 60 కోట్ల రూపాయలు వసూలు చేసేవారని పోలీస్ దర్యాప్తులో తేలినట్లు సమాచారం. వైసిపి పాలనలో నాలుగేళ్ల ఎనిమిది నెలల పాటు ఈ దందా కొనసాగిందని.. వేల కోట్ల రూపాయలు అక్రమంగా కూడేసారని రాజ్ కసిరెడ్డి పై ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రాజ్ కసిరెడ్డి కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం హైదరాబాదులో జల్లెడ పడుతోంది. ఆయన అవినీతిపరుడు అంటూ పత్రికల్లో కథనాలు వచ్చిన రాజ్ కసిరెడ్డి ఎంతవరకు స్పందించలేదు. ప్రస్తుతం ఆయన హైదరాబాదులోనే ఉన్నట్లు ప్రచారం సాగుతోంది. కొద్దిరోజుల కిందట వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ నేత విజయసాయిరెడ్డి మద్యం స్కాం విషయంలో సంచలన ఆరోపణలు చేశారు. రాజ్ కసిరెడ్డి సూత్రధారి అని తేల్చేశారు.

# 1500 ఎకరాల్లో అమరావతి మెగా రైల్వే స్టేషన్

**విజయవాడ, ఏప్రిల్ 16, పెన్ పవర్:** దేశంలోనే అతి పెద్ద రైల్వే స్టేషన్ కి అమరావతి కేరాఫ్ అడ్రస్ గా మారబోతోంది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిని దక్షిణ భారత దేశంలోనే అత్యంత ముఖ్యమైన స్టేషన్లలో ఒకటిగా మార్చబోతోంది రైల్వే శాఖ. దాదాపు 1500 ఎకరాల సువిశాల ప్రాంగణంలో మెగా రైల్వే స్టేషన్ ఏర్పాటు కానుంది. నెక్కల్లు-పెదపరిమి సమీపంలో ఈ స్టేషన్ ఉంటుంది. మెగా రైల్వే స్టేష్ తో పాటు.. దానికి అనుసంధానంగా రైల్వే లైన్లను నిర్మించేందుకు రైల్వే శాఖ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. తొలి విడతలో ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి అమరావతికి రైల్వే లైన్ నిర్మిస్తోంది. మొత్తం 56.53 కి.మీ. రైల్వే లైన్‌లో తొలి దశలో 27 కి.మీ. ఏర్పాటు చేయబోతున్నారు. దాములూరు-వైకుంఠపురం మధ్య కృష్ణానదిపై 3.2 కి.మీ. పొడవున రైల్వేబ్రిడ్జి నిర్మాణాన్ని కూడా చేపట్టబోతున్నారు. దీనికోసం తొలి దశలో 800 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నట్టు తెలుస్తోంది. మొత్తంగా అమరావతి సెంట్రిక్ గా జరిగే రైల్వే పనులకోసం 2245 కోట్ల రూపాయలు ఖర్చు చేయబోతున్నారు. రాబోయే నాలుగేళ్లలో ఈ పనులన్నీ పూర్తి చేయాలని టార్గెట్ పెట్టుకున్నారు. ఉత్తరాదికి, మధ్య భారత దేశానికి, దక్షిణాదికి ఒక వారధిగా అమరావతి రైల్వే స్టేషన్ ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. అమరావతి నుంచి దేశంలోని అన్ని ప్రముఖ నగరాలకు రైల్వే లైన్లు ఉంటాయి. బెంగళూరు, కోల్ కత, నాగపూర్, చెన్నై, హైదరాబాద్, ఢిల్లీ, దేశంలోని ఇతర నగరాలకు సైతం కనెక్టివిటీ పెంచుతారు. ఇక కార్గో టెర్మినల్ మరో ప్రత్యేకత. సరకు రవాణాకోసం రాష్ట్రంలోని ప్రధాన ఓడరేవులైన మచిలీపట్నం పోర్ట్, కాకినాడ, గంగవరం, కృష్ణపట్నం పోర్ట్ లతో అమరావతికి లింక్ ఏర్పాటు చేస్తారు. మల్టీ మోడల్ కమర్షియల్ కార్గో టెర్మినల్ ని ఎన్టీఆర్ జిల్లాలోని పరిటాల వద్ద ఏర్పాటు చేయబోతున్నారు. అమరావతి ప్రాంతంలో ఉన్న అమరలింగేశ్వర స్వామి ఆలయం, ఉండవల్లి కేవ్స్, అమరావతి స్థూపం, ధ్యాన బుద్ధ విగ్రహం.. ఇలా పర్యాటకంగా కూడా అమరావతి అభివృద్ధికి ఈ రైల్వే లైన్లు దోహదపడతాయని అంటున్నారు. అమరావతితోపాటు ఆంధ్రప్రదేశ్ లో 73 రైల్వే స్టేషన్లను అభివృద్ధి చేస్తామని రైల్వే శాఖ ప్రకటించింది. అమరావతి నగరానికి రైల్వేలైన్ ను 2017-18లోనే కేంద్రం మంజూరు చేసింది. కానీ వివిధ కారణాల వల్ల అప్పట్లో అది సాధ్యం కాలేదు. పనులు కూడా ముందుకు కదల్లేదు. వైసీపీ ప్రభుత్వంలో అమరావతి అభివృద్ధి పూర్తిగా మూలన పడింది. తిరిగి ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో అమరావతి పనులు చకచకా ముందుకు కదులుతున్నాయి. ఈసారయినా అమరావతిలో శాశ్వత నిర్మాణాలు చేపట్టి, అభివృద్ధి అంటే ఏంటో చూపించి ఎన్నికలకు వెళ్లాలని సీఎం చంద్రబాబు ఆలోచిస్తున్నారు. అందుకే ఎన్నికలకు ముందుగానే అమరావతి రైల్వే ప్రాజెక్ట్ ని పూర్తి చేయాలని కేంద్రంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ పూర్తి స్థాయిలో అందుబాటులోకి వస్తే ఆంధ్రప్రదేశ్ రాజధానికి రైల్వే టెర్మినల్ ప్రధాన ఆకర్షణగా మారుతుంది. అమరావతి రైల్వే లైన్ నిర్మాణంపై కేంద్రం కూడా ఉత్సాహంగా ఉంది. ఇప్పటికే పలుమార్లు రైల్వే మంత్రి కూడా అమరావతి రైల్వే పురోగతిపై స్పందించారు.

## విశాఖ అభివృద్ధిపై స్పెషల్ ఫోకస్

**విశాఖపట్టణం, ఏప్రిల్ 16, పెన్ పవర్:** రాష్ట్రంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం వైజాగ్. రాష్ట్రం విడిపోయిన తర్వాత.. విశాఖ అభివృద్ధిపై ప్రభుత్వాలు స్పెషల్ ఫోకస్ పెట్టాయి. మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాయి. పరిశ్రమలను ఆకర్షిస్తున్నాయి. ఐటీ కంపెనీలకు ఆహ్వానం పలుకుతున్నాయి. దీంతో విశాఖ చుట్టుపక్కల భూముల రేట్లు క్రమంగా పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొన్ని ప్రాంతాల్లో భూములపై పెట్టుబడి పెడితే.. భవిష్యత్తు బంగారం అవుతుందని నిపుణులు చెబుతున్నారు.. భోగాపురంలో అంతర్జాతీయ విమానాశ్రయం రాబోతుంది. దీంతో ఈ ప్రాంతం రియల్ ఎస్టేట్ పరంగా చాలా ముఖ్యమైనదిగా మారుతోంది. విమానాశ్రయానికి దగ్గరగా ఉన్నందున నివాస, వాణిజ్య స్థలాలకు డిమాండ్ పెరుగుతోంది. అనందపురం, తగరపువలస వంటి ప్రాంతాలు కూడా భోగాపురానికి సమీపంలో ఉండటంతో అభివృద్ధి చెందుతున్నాయి. మధురవాడ.. ఇది విశాఖపట్నంలోని ప్రధాన ఐటీ హబ్. ఇక్కడ అనేక ఐటీ కంపెనీలు, విద్యా సంస్థలు ఉన్నాయి. ఉద్యోగులు, విద్యార్థుల కోసం నివాస స్థలాలకు డిమాండ్ ఎక్కువగా ఉంటుంది. గత కొన్నేళ్లుగా ఇక్కడ భూముల రేట్లు స్థిరంగా పెరుగుతున్నాయి. భవిష్యత్తులో కూడా ఇదే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉంది. యెండాడ కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ అనేక రెసిడెన్షియల్ ప్రాజెక్టులు వస్తున్నాయి. ఇది ఐటీ హబ్‌కు దగ్గరగా ఉండటంతో ఉద్యోగులకు అనుకూలమైన ప్రాంతంగా మారింది. ప్రశాంతమైన వాతావరణం, మంచి కనెక్టివిటీ ఈ ప్రాంతాన్ని ఆకర్షణీయంగా మారుస్తున్నాయి. ఈ ప్రాంతంలో భవిష్యత్తులో భూముల రేట్లు భారీగా పెరిగే అవకాశం ఉంది. గాజువాక, కూర్మన్నపాలెం.. గాజువాక ఒక పారిశ్రామిక ప్రాంతం. ఇక్కడ అనేక పెద్ద పరిశ్రమలు ఉన్నాయి. కూర్మన్నపాలెం కూడా గాజువాకకు దగ్గరగా అభివృద్ధి చెందుతోంది. ఈ ప్రాంతాలలో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉండటంతో నివాస స్థలాలకు డిమాండ్ ఉంటుంది. పెందుర్తి, సబ్బవరం.. ఈ ప్రాంతాలు నగరానికి కొంచెం దూరంగా ఉన్నప్పటికీ.. ఇక్కడ తక్కువ ధరలకు భూములు అందుబాటులో ఉన్నాయి. భవిష్యత్తులో నగర విస్తరణ జరిగే అవకాశం ఉండటంతో ఇక్కడ కూడా భూముల రేట్లు పెరిగే అవకాశం ఉందిఆనందపురం.. ఇది ఐటీ హబ్‌కు, భోగాపురం విమానాశ్రయానికి మధ్యలో ఉంటుంది. ఇక్కడ రెసిడెన్షియల్ ప్రాజెక్టులు పెరుగుతున్నాయి. ఫలితంగా భూములకు డిమాండ్ ఏర్పడింది. కొత్తవలస.. ఇది కూడా అభివృద్ధి చెందుతున్న ప్రాంతం. ఇక్కడ డీటీసీపీ, వుడా ఆమోదిత లేఅవుట్లు అందుబాటులో ఉన్నాయి. ఇక్కడి భూములు భవిష్యత్తులో మంచి రాబడినిచ్చే అవకాశం ఉంది. విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ పెట్టుబడులు పెట్టే ముందు.. ఆ ప్రాంతంలోని మౌలిక సదుపాయాలు (రోడ్లు, నీరు, విద్యుత్, రవాణా సౌకర్యాలు మొదలైనవి) పరిశీలించడం ముఖ్యంప్రభుత్వ విధానాలు, నగర విస్తరణ ప్రణాళికలు కూడా భూముల రేట్లపై ప్రభావం చూపుతాయి. నిపుణుల సలహా తీసుకోవడం, ప్రాపర్టీ చట్టపరమైన అంశాలను క్షుణ్ణంగా పరిశీలించడం చాలా అవసరం.

## ప్రశ్నించడం మానేశారా...

**ఏలూరు, ఏప్రిల్ 16, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒకలా, అధికారంలో ఉన్నప్పుడు మరోలా వ్యవహరిస్తున్నారన్న కామెంట్స్ వినపడుతున్నాయి. 2014లో నాడు బీజేపీ, టీడీపీ కూటమికి పరోక్షంగా మద్దతిచ్చిన పవన్ కల్యాణ్ 2019 ఎన్నికలకు వచ్చేసరికి విభేదించారు. సొంతంగా పోటీ చేసిచేతులు కాల్చుకున్నారు. నాడు అమరావతి రాజధాని రైతుల నుంచి 32 వేల ఎకరాల మూడు పంటల భూమిని సేకరించడాన్ని పవన్ కల్యాణ్ తప్పుపట్టారు. రాజధానికి అంత భూములు అవసరమా? అని ప్రశ్నించారు. అంతేకాదు నాడు ఒకడుగు ముందుకేసి రాజధాని ప్రాంతంలో పర్యటించి భూములు తీసుకున్న రైతులకు అండగా నిలబడతానని భరోసా కూడా ఇచ్చి వచ్చారు. అయితే 2024 ఎన్నికల నాటికి ఆయన వాయిస్ మారింది. రాజధాని రైతుల విషయంలో ఆయన తన స్టాండ్ ను మార్చుకున్నారు. అసలు నాడు ప్రశ్నించిన దానిని మర్చిపోయారనిపిస్తుంది. రహదారుల కోసం ఇళ్లను కూల్చివేస్తే ఇప్పటంలో హడావిడి చేసిన పవన్ కల్యాణ్ ఇప్పుడు మౌనంగా ఉండటమేంటని పలువురు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు. తాజాగా ప్రభుత్వం రాజధాని అమరావతి కోసం మరో నలభై వేల ఎకరాలను సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ మేరకు అధికారులు ప్రతిపాదనలు కూడా సిద్ధం చేశారు. రాజధాని కోర్ కాపిటల్ బయట నలభై ఎకరాలు సేకరించి భవిష్యత్ అవసరాల కోసం ఉంచాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది కానీ పవన్ కల్యాణ్ దీనిపై ఎలాంటి కామెంట్స్ చేయకపోవడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. అధికారంలో లేనప్పుడు ఒకలా, ఉన్నప్పుడు మరొకలా వ్యవహరించడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయితే రాజధాని రైతులు తమ సమ్మతితోనే భూములు ఇస్తుండటంతో పవన్ కల్యాణ్ మౌనంగా ఉంటున్నారని జనసేననేతలు చెబుతున్నారు. గతంలో రాజధాని భూముల విషయంపై చంద్రబాబు నాయుడు ప్రభుత్వాన్ని ప్రశ్నించిన పవన్ కల్యాణ్ నేడు మౌనంగా ఉండటాన్ని ఆయన సర్దుకుపోయే మనస్తత్వానికి నిదర్శనమని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. రైతులు అంగీకరించినా అంత పెద్ద స్థాయిలో అంటే ఒక్క రాజధాని నిర్మాణం కోసం 77 వేల ఎకరాలను సేకరించడాన్ని ప్రశ్నించకపోతే ప్రజల తరుపున ఏమి చేస్తారంటూ నిలదీస్తున్నారు. కనీసం అభ్యంతరం కూడా చేయకపోవడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. ఉప ముఖ్యమంత్రి అయిన తర్వాత పవన్ కల్యాణ్ పూర్తిగా ఛేంజ్ అయినట్లు కనపడుతుంది. మిత్ర ధర్మంతో చంద్రబాబు నాయుడు కు మద్దతు ఇవ్వడంలో తప్పులేదు. అదే సమయంలో ఆయన పదిహేనేళ్ల పాటు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకోవడాన్ని కూడా ఎవరూ ఆక్షేపించరు. కానీ ప్రజాసమస్యలపై పోరాడతానని పార్టీ పెట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు మూగనోము పట్టడం పైనే సర్వత్రా ఆయన వైఖరిపై వ్యతిరేకత వ్యక్తమవుతుంది. అందరి రాజకీయ నేతల్లాగే పవన్ కల్యాణ్ కూడా అధికారానికి దాసోహం అని అంటున్నారని, ప్రశ్నించడమే మానేశారన్న కామెంట్స్ నెట్టింట బలంగా వినిపిస్తున్నాయి. ఇలాగే వ్యవహరిస్తూ ఈ నాలుగేళ్లలో ఉన్న ఇమేజ్ కోల్పోయే అవకాశముందన్న హెచ్చరికలు వినపడుతున్నాయి.

# ఐపీఎల్‌కు మించిన టోర్నీ లేదు.. పాకిస్థాన్ జర్నలిస్ట్‌కు ఇంగ్లాండ్ క్రికెటర్ దిమ్మ తిరిగే కౌంటర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ప్రపంచ క్రికెట్ లో ఐపీఎల్ కు మించిన టీ20 టోర్నీ లేదనేది వాస్తవం. సగటు క్రికెట్ అభిమానిని ఎవరిని అడిగినా ఈ విషయం చెబుతారు. ప్రపంచ క్రికెటర్లందరూ ఈ టోర్నీ ఆడడానికి ఆసక్తి చూపిస్తారు. ఈ మెగా టోర్నీలో సత్తా చాటి అంతర్జాతీయ క్రికెట్ కు ఎంపికైన చాలా మందే ఉన్నారు. రెండు నెలల పాటు అభిమానులకి ఫుల్ కిక్ ఇచ్చే ఐపీఎల్ ప్రపంచంలోనే నెంబర్ వన్ టీ20 టోర్నీ అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఒకరకంగా చెప్పాలంటే ఐసీసీ నిర్వహించే టీ20 వరల్డ్ కప్ కంటే ఐపీఎల్ కే ఎక్కువ ఆదరణ ఉంటుంది. అయితే పాకిస్థాన్ క్రికెట్ తో పాటు అక్కడ ఫ్యాన్స్ తమ దేశంలో జరిగే పాకిస్థాన్ సూపర్ లీగ్ ఐపీఎల్ కు ఏ మాత్రం తీసిపోదని వితండ వాదన చేస్తారు. ప్రస్తుతం ఐపీఎల్ తో సమాంతరంగా పాకిస్థాన్ సూపర్ లీగ్ జరుగుతుంది. శుక్రవారం (ఏప్రిల్ 11) ప్రారంభయిన ఈ లీగ్ విజయవంతంగా ముందుకు వెళ్తుంది. ఇదిలా ఉంటే.. ప్రెస్ కాన్ఫరెన్స్ లో భాగంగా.. లాహోర్ ఖలందర్స్ ప్లేయర్ సామ్ బిల్లింగ్స్ ను ఇండియన్ ప్రీమియర్ లీగ్‌ని పోల్చమని ఒక పాకిస్తానీ జర్నలిస్ట్ అడిగాడు. దీనికి స్పందించిన బిల్లింగ్స్.. ఐపీఎల్ ను హైలెట్ చేసి మాట్లాడి అతనికి దిమ్మ తిరిగే షాక్ ఇచ్చాడు.

బిల్లింగ్స్ మాట్లాడుతూ.. " ప్రపంచవ్యాప్తంగా అత్యంత హైప్ ఉన్న టీ20 లీగ్‌లో పాకిస్థాన్ సూపర్ లీగ్ ఒకటి. కానీ ఐపీఎల్ ఆదరణ, గ్లామర్ తో పోలిస్తే ఏ టీ20 టోర్నీ కూడా సరిపోదు. కేవలం పిఎస్ఎల్ మాత్రమే కాదు ప్రపంచంలో ఏ టీ20 టోర్నమెంట్ కూడా ఐపీఎల్ దరిదాపుల్లోకి కూడా చేరలేదు. మీరు నా నుంచి ఏదో వివాదాస్పద సమాధానం చెప్పించాలనుకుంటున్నారు. ప్రపంచంలో ఐపీఎల్ ను మిగతా లీగ్ అను చూడడం చాలా కష్టం. పూర్తిగా క్లారిటీతో చెబుతున్నాను. పాకిస్థాన్ సూపర్ లీగ్ లాగా.. ఇంగ్లాండ్ లో మేము.. అదేవిధంగా ఆస్ట్రేలియాలో బిగ్ బాష్ లీగ్ ఐపీఎల్ తర్వాత రెండో బెస్ట్ లీగ్ అనిపించుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి". అని ఈ ఇంగ్లాండ్ క్రికెటర్ తెలిపాడు.

# ఆడలేకపోయానని ఒప్పుకుంటున్నా.. అతడికి ఛాన్స్ ఇవ్వాలనే తప్పుకున్నా





**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియాపై జరిగిన 2024-25 బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మకు పీడకలనే మిగిల్చింది. కెప్టెన్ గా, బ్యాటర్ గా హిట్ మ్యాన్ ఘోరంగా విఫలమయ్యాడు. తన స్థానం మార్చుకొని ఆరో స్థానంలో బ్యాటింగ్ చేసిన హిట్ మ్యాన్ తీవ్రంగా నిరాశపరిచాడు. మొదటి టెస్టుకు దూరమైన రోహిత్.. ఆ తర్వాత జరిగిన మూడు టెస్టుల్లో 5 ఇన్నింగ్స్ ల్లో కేవలం 31 పరుగులు మాత్రమే చేయగలిగాడు. ఒక కెప్టెన్ గా రోహిత్ శర్మకు ఇదే అత్యంత చెత్త సిరీస్. రెండు, మూడు, నాలుగు టెస్టులాడిన రోహిత్ చివరి టెస్టుకు సంచలన నిర్ణయం తీసుకున్నాడు. బోర్డర్ గవాస్కర్ లో భాగంగా సిడ్నీ వేదికగా జరిగిన ఐదవ టెస్ట్ మ్యాచ్ నుండి తప్పుకోవడం ద్వారా వార్తల్లో నిలిచాడు. వ్యక్తిగత కారణాల వల్ల మొదటి టెస్ట్ మ్యాచ్‌కు దూరమైన రోహిత్, ఐదు ఇన్నింగ్స్‌లలో కేవలం 31 పరుగులు మాత్రమే చేయగలిగిన తర్వాత ఐదవ టెస్ట్ నుండి తప్పుకున్నాడు. ఫేలవ ఫామ్‌తో ఇబ్బంది పడిన టీమిండియా కెప్టెన్ తనకు తానుగా జట్టు నుంచి వైదొలగాలని నిర్ణయించుకున్నట్టు బుధవారం (ఏప్రిల్ 16) తెలిపాడు. ఆస్ట్రేలియాతో జరిగిన టెస్ట్ సిరీస్‌లో తాను పరుగులు చేయలేకపోయానని రోహిత్ అంగీకరించాడు రోహిత్ శర్మ మాట్లాడుతూ.. " బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో నేను బంతిని సరిగా కొట్టలేకపోయాను. ఈ విషయాన్ని నేను నిజాయితీగా ఒప్పుకోవాలి. నేను ఫామ్ లో లేనని తెలిసి తుది జట్టు నుంచి తప్పుకోవాలని భావించా. మేము గిల్ ఆడాలని భావించాం. అంతకముందు జరిగిన మెల్బోర్న్ టెస్ట్ లో గిల్ ఆడలేకపోయాడు. కోచ్, సెలెక్టర్‌తో మాట్లాడి ఈ విషయం చెబితే చాలా వాదన జరిగింది. జట్టు కోసం నేను తీసుకున్న ఈ నిర్ణయం సరైనదే అని నేను భావిస్తున్నాను". అని రోహిత్ బియాండ్23 క్రికెట్ పాడ్‌కాస్ట్‌లో అన్నారు. జనవరి 3 నుంచి ప్రారంభమైన ఈ టెస్టులో రోహిత్ శర్మ స్థానంలో యువ బ్యాటర్ శుభమాన్ గిల్ ప్లేయింగ్ 11 లో చోటు దక్కించుకున్నాడు. హిట్ మ్యాన్ స్థానంలో వచ్చిన గిల్ కూడా విఫలమయ్యాడు. రెండు ఇన్నింగ్స్‌లలో గిల్ 33 పరుగులు మాత్రమే చేశాడు. ఈ సిరీస్ మొత్తం గిల్ ఐదు ఇన్నింగ్స్‌లలో 93 పరుగులు చేసి ఘోరంగా విఫలమయ్యాడు. ఈ టెస్ట్ మ్యాచ్ లో ఆస్ట్రేలియా 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ప్రస్తుతం రోహిత్ శర్మ ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్ తరపున ఆడుతూ బిజీగా ఉన్నాడు. ముంబై తమ తదుపరి మ్యాచ్ గురువారం (ఏప్రిల్ 17) సన్ రైజర్స్ తో మ్యాచ్ ఆడబోతుంది.

# ఐపీఎల్ నుంచి సన్ రైజర్స్ స్టార్ స్పిన్నర్ ఔట్.. SRH జట్టులో కర్ణాటక పవర్ హిట్టర్





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025 లో సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు బిగ్ షాక్ తగిలింది. ఆస్ట్రేలియా స్టార్ స్పిన్నర్ ఆడమ్ జంపా భుజం గాయం కారణంగా ఐపీఎల్ 2025 సీజన్ మొత్తానికి దూరమయ్యాడు. జట్టులో అసలే స్పిన్నర్లతో ఇబ్బందిపడుతున్న హైదరాబాద్ జట్టుకు ఇది బిగ్ షాకింగ్ అనే చెప్పాలి. ఐపీఎల్ ప్రారంభంలో జంపా రెండు మ్యాచ్ ల మాత్రమే ఆడాడు. రెండు వికెట్లు పడగొట్టి 11.50 ఎకానమీతో బౌలింగ్ చేశాడు. జంపా స్థానంలో సన్ రైజర్స్ రీప్లేస్ మెంట్ ప్రకటించింది. ఈ ఆసీస్ స్పిన్నర్ స్థానంలో కర్ణాటక బ్యాటర్ స్మరన్ రవిచంద్రన్‌ను తీసుకున్నారు. 21 స్మరన్ రవిచంద్రన్ ను రూ. 30 లక్షల కనీస ధరకు జట్టులో తీసుకున్నారు. దేశవాళీ క్రికెట్ లో కర్ణాటక తరపున నిలకడగా రాణించే వారిలో స్మరన్ ఒకడు. ఇటీవలి రంజీ ట్రోఫీ సీజన్‌లో అతను 64.50 సగటుతో 516 పరుగులు సాధించాడు. లిస్ట్ ఎ క్రికెట్‌లో 10 మ్యాచ్‌ల్లో 72.16 సగటుతో 433 పరుగులు చేయడం విశేషం. ఆరు టీ20 మ్యాచ్‌ల్లో 34.00 సగటుతో 170 పరుగులు చేశాడు. అతని స్ట్రైక్ రేట్ 170.00 ఉండడం విశేషం. సన్ రైజర్స్ మిడిల్ ఆర్డర్ లో ఈ కర్ణాటక బ్యాటర్ ఆడే అవకాశముంది. ప్రస్తుతం సన్ రైజర్స్ ఐపీఎల్ లో ఆశించిన ప్రదర్శన చేయలేకపోతుంది. ఇప్పటివరకు ఆడిన ఆరు మ్యాచ్ ల్లో రెండు మ్యాచ్ ల్లో గెలిచి నాలుగు ఓడిపోయింది. తొలి మ్యాచ్ లో రాజస్థాన్ పై గెల్చి శుభారంభం చేసిన హైదరాబాద్ ఆ తర్వాత వరుసగా నాలుగు మ్యాచ్ ల్లో ఓడిపోయింది. అయితే పంజాబ్ తో కీలకమైన మ్యాచ్ లో 246 పరుగుల లక్ష్యాన్ని ఛేజ్ చేసి పరాజయాలకు బ్రేక్ వేసింది. సన్ రైజర్స్ తమ తదుపరి మ్యాచ్ గురువారం (ఏప్రిల్ 17) ముంబై ఇండియన్స్ తో తలపడుతుంది. ముంబైలో వాంఖడే వేదికగా ఈ మ్యాచ్ జరుగుతుంది.

# పిక్‌టాక్ : స్టైలిష్ లుక్‌లో అందాల శృతి

కమల్ హాసన్ నట వారసురాలు శృతి హాసన్ ఇండస్ట్రీలో ఇప్పటికే తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును సొంతం చేసుకుంది. కమల్ కూతురు అనే బ్రాండ్ ఇమేజ్ ఆమెకు మొదటి నుంచి లేదు. సొంత ఇమేజ్‌తోనే, సొంత ప్రతిభతోనే నటిగా రాణిస్తూ, ఆఫర్లు దక్కించుకుంటూ వచ్చింది. మొదటి సినిమా హిందీలో చేయడంతో పాటు, మొదటి సినిమాలోనే బికినీ ధరించడం ద్వారా పాపులారిటీని సొంతం చేసుకుంది. స్టార్ కిడ్స్ అంటే ఎంట్రీ మరోలా ఉంటుంది. కానీ శృతి హాసన్ అందరిలా కాదు. ఆమె ప్రత్యేకంగా సినిమాలు చేసింది, ప్రత్యేక పాత్రలు, ప్రత్యేక పాటల్లోనూ నటించడం ద్వారా పాన్ ఇండియా స్టార్ హీరోయిన్స్ జాబితాలో చోటు దక్కించుకుంది. హిందీ సినిమా ఇండస్ట్రీలో నటిగా ఎంట్రీ ఇచ్చి ఆ తర్వాత తెలుగు, తమిళ్ భాషల్లో నటించింది. తెలుగులో ఈమె నటించిన గబ్బర్ సింగ్ సూపర్ హిట్ అయింది. పవన్ తో చేసిన ఆ సినిమా శృతి హాసన్‌కు మొదటి సూపర్ హిట్ అనే విషయం తెల్సిందే. ఆ సినిమా తర్వాత బలుపు, ఎవడు, రేసు గుర్రం, శ్రీమంతుడు, క్రాక్ ఇలా చాలా సినిమాల్లో నటించింది. హీరోయిన్‌గా ఈమె నటించిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద కొన్ని సూపర్ హిట్‌గా నిలవగా, కొన్ని నిరాశ పరిచాయి. అయినా ఈమె కెరీర్‌లో వరుస ఆఫర్లు దక్కించుకుంది. ఐటెం సాంగ్స్‌కి సైతం భారీ పారితోషికం దక్కించుకున్న అరుదైన ఘనత ఈమెకు దక్కింది అనడంలో సందేహం లేదు. సోషల్ మీడియాలో ఈమె రెగ్యులర్‌గా అందమైన ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. ఇన్‌స్టాగ్రామ్ లో ఏకంగా 24 మిలియన్‌ల ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న శృతి హాసన్ తాజాగా మరోసారి స్టైలిష్ అవతార్ లో ఫోటోలను షేర్ చేసింది. ఇతర హీరోయిన్స్‌కి చాలా భిన్నంగా ఈమె ఫోటోలు, వీడియోలు షేర్ చేస్తూ ఉంటుంది. అందమైన ఫోటోలు, వీడియోలను ఈమె షేర్ చేయడం కాకుండా విభిన్నంగా ఉన్న ఔట్ ఫిట్‌లను ఈమె ధరించి వైరల్ అవుతూ ఉంటుంది. ఇలాంటి ఔట్ ఫిట్స్ కేవలం శృతి హాసన్‌కే సాధ్యం అంటూ చాలా మంది సెలబ్రెటీలు ముఖ్యంగా హీరోయిన్స్ అనుకుంటారు అంటే శృతి ఏ రేంజ్ స్టైలిష్ ఔట్ ఫిట్‌ను ధరిస్తుందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా విభిన్నమైన యాష్ కలర్ ఔట్ ఫిట్‌ను ధరించి, లూజ్ హెయిర్‌తో మెడలో యాష్ కలర్ పులి గోరును ధరించి ఉన్న శృతి హాసన్ స్టైల్ ఐకాన్‌గా కనిపిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ ఇలాంటి ఔట్ ఫిట్స్‌కి ప్రిపర్ చేయరు. కానీ ఈమె మాత్రం చాలా ధైర్యంగా ఇలాంటి ఫోటోలను సోషల్ మీడియా ద్వారా షేర్ చేస్తూ ఉంటుంది అంటూ నెటిజన్స్ కామెంట్ చేస్తున్నారు. సోషల్ మీడియాలో ఈమెకు ఉన్న ఫాలోయింగ్ ఇలాంటి ఫోటోలతో మరింతగా పెరగడం ఖాయం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. ఈమధ్య కాలంలో తెలుగుతో పాటు, హిందీ, ఇతర భాషల్లోనూ కొత్త ప్రాజెక్ట్‌లకు కమిట్ అయింది.

**సమంత ఇన్‌స్పైరింగ్ ఇన్‌స్టాగ్రామ్ కోట్‌లు మరియు పూజ్యమైన స్నాప్‌లు**





**సాంప్రదాయ ఎరుపు మరియు క్రీమ్ దుస్తులలో అషు రెడ్డి మెరుస్తున్నాడు**



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com